



అలనాడు వృత్తాసుర సంహారానికి తన వెన్నెముకనే అవలీలగా ఇచ్చివేసిన దధీచిగా - హిందూ ముస్లీములనేకం చేసేందుకై తుదివరకు ఆందోళన చెందిన కబీర్‌దాస్‌గా - ఛత్రపతిశివాజీని తయారుచేసి లోకకళ్యాణానికి అప్పగించిన సమర్థ రామదాసుగా - శ్వాసను అస్త్రముగా ప్రయోగించడం నేర్పిన లాహిరీ మహాశయునిగా - వివేకానందునివంటి మాణిక్యాన్ని మనకందించిన శ్రీరామకృష్ణపరమహంసగా అవతారములు దాల్చిన ఆ మహనీయుడే శ్రీపండిత శ్రీశ్రీరామశర్మఆచార్యగా దేవాత్మ హిమాలయాలకు చేరువగా జన్మించి హరిద్వార్‌నందు వారి జీవితకాలంలో ఎన్నో మహత్వపూర్ణమైన కార్యక్రమాల్ని అమోఘంగా నిర్వహించి - శ్రీ దయానంద సరస్వతి మొదలయిన వారి దివ్య సంకల్పాలను నిర్విఘ్నంగా పూర్తిచేసి - 3,652 పై చిలుకు గ్రంథాలను రచించి, ప్రచురించి మనకొసగిన ఆ మహనీయుడే మనకో అపూర్వమైన ఆణిముత్యాన్ని కూడా అందించారు. వారే శ్రీ మారెళ్ళ శ్రీరామకృష్ణగురుదేవులు. కాశీక్షేత్రములో 38మంది గురువులదగ్గర ఎన్నో ఆధ్యాత్మిక సాధనలు దిగ్విజయంగా పూర్తిచేసుకొని తిరిగి వచ్చిన డా॥ శ్రీమారెళ్ళ శ్రీరామకృష్ణగారు M.Sc., Ph.D., అనే పట్టాను వారు భౌతికంగా పుచ్చుకున్నప్పటికీ, ఆధ్యాత్మిక జగత్తుకే మకుటాయమానమైన మరో డిగ్రీని శ్రీశ్రీరామశర్మ ఆచార్య దగ్గర్నుంచి అందుకున్నారు. "రామకృష్ణా! నేకట్టిందే కట్టు. నేతిన్నదేతిను. నాతరువాత అంతా నీదేనయ్యా!!" అని అనిపించుకున్న దివ్యాత్మ స్వరూపుడు గత 22, 24 ఏళ్లబట్టి ఈమానవాళిని దృష్టిలోపెట్టుకొని కొన్ని కొన్ని సందర్భాలలో ఎంతో ఆవేదనాపూర్వకంగా వారిచ్చిన ప్రసంగాలలోని కొన్నింటిని ఏరి కూర్చి, వాటిని అక్షరరూపంలోకి మార్చి వారి ఆదేశంతో సమర్థ సద్గురు వేదపీఠము - తెనాలి ద్వారా ఇలా ప్రకటింప బడుతున్నాయి.

- **అక్కిరాజు సురేఖ**
సమర్థ సద్గురు వేదపీఠము
తెనాలి



K. TEJA SRI
92463 53479

# రహస్య కిరణాలు



mission RK
SSS-Hyderabad.
Phone: [illegible]3834474

ద్వితీయ ముద్రణ :
దసరా నవరాత్రుల సందర్భముగా .......
సెప్టెంబరు - 2003

సర్వస్వామ్యములు ప్రకాశకులవి

వెల : రూ. 33/-

ముద్రణ : కమల ఆర్ట్ ప్రింటర్స్





"ఒకని శిరస్సుకు గురిచూసి వదలిన బాణం తలపాగాకు తగిలి నిర్వీర్యమైనట్లు భక్తుని యొక్క దుష్టకర్మ, ప్రారబ్ధము జ్ఞాని అనుగ్రహంతో తప్పక పూర్తిగా తగ్గించ బడుతుంది. అందులో ఏ మాత్రం సందేహం లేదు. అయితే జ్ఞానికి సంకల్పాలుండవు. కానీ జ్ఞాని యొక్క ఉనికి లేక సన్నిధి మహా శక్తివంతమైనది. జ్ఞాని ప్రత్యేకించి సంకల్పించకుండానే, ఆ మహాశక్తి పరమాద్భుతాలను చేస్తుంది. ప్రారబ్ధాలను పోగొట్టడం, వరాలనివ్వడం, భక్తుల్ని రక్షించడం, మనసుకు శాంతి నివ్వడం, తుదకు ముక్తిని అనుగ్రహించడం కూడా సులభసాధ్యము. మీ ప్రార్థనలకు ఈ శక్తే బదులు పలుకుతుంది. మీ కర్మలను తొలగించి వరాలను యిస్తుంది. ఇదంతా అత్యంత సహజంగా జరుగుతుంది. జ్ఞాని సంకల్పించకుండానే ఈ మహాలీల సాగిపోతుంది. కనుక భయపడవలసిన పనిలేదు."

– శ్రీశ్రీశ్రీ భగవాన్ రమణ మహర్షి



ఋషి ప్రణాళికానుసారం వేదవిజ్ఞానాన్ని గురుపరంపర నుండి 'దర్శించి' - 'లక్ష్యములేని జీవితం వ్యర్థం' అంటూ యావత్ మానవ జాతినీ మేలుకొలపడానికి పరమ గురు మండలి కోరికపై 'సిరిస్' నక్షత్రం నుంచి పృథ్వి గ్రహానికి దిగి వచ్చి - సూర్యకిరణ విజ్ఞానమే ఏకైక యోగ విజ్ఞానమని చాటి చెప్పిన ధరణీదీక్షాద్రష్ట శ్రీ మారెళ్ళ శ్రీరామకృష్ణ *M.Sc., Ph.D* గారి పాదపద్మములకు శతసహస్ర పాదాభి వందనములతో ......

— అక్కరాజు వెంకటేశ్వర ప్రసాద్

# ముందుమాట

సూర్యుడు మనకు ప్రత్యక్ష దైవం. ఆయనే సమస్త జీవరాశికి ప్రాణప్రదాత. సకల ప్రాణులూ సూర్యునిపైననే ఆధారపడి ఉన్నాయంటోంది ఋగ్వేదం (1 - 164).

"యేన సూర్య జ్యోతిషా బాధసే తమో జగచ్చ విశ్వముదియర్షి భానునా ।
తేనాస్మద్విశ్వామనిరామనాహుతి మపామీవామప దుష్ష్వప్న్యం సువ ॥"

(ఋగ్వేదం - 10.37.4)

'ఓ సూర్య భగవానుడా ! నీవు నీ తేజస్సుతో ఏ విధంగా అంధకారాన్ని బాధిస్తున్నావో, ఏ విధంగా జగత్తుకు నీ దీప్తితో తేజస్సు నిస్తున్నావో అదే విధంగా మా రోగాలను సర్వనాశనంచేసి, చెడు స్వప్నాలను మాకు దూరం చేయి' అంటోన్న ఋగ్వేదమంత్రం సూర్యకాంతి సర్వరోగాలను హరిస్తుందని తెలియజేస్తుంది.

సూర్యుడు ఉదయిస్తూనే చిమ్మ చీకట్లను మటుమాయం చేస్తాడనేది అను నిత్యం మనం గమనిస్తున్న సత్యం.

సూర్యోదయానికి కొంచెం ముందు జరిగేది ఉషోదయం. ఉషస్సును సూర్యునిభార్యగా వేదాలు తెలియజెప్పాయి. ఈ ఉషఃకాంతి కిరణాలు సంపదనూ, సంతానాన్ని, దీర్ఘాయువును, రక్షణను కలుగజేస్తాయని (1-30, 1-48), ఈ ఉషస్సు సూర్యకాంతితోనే ప్రకాశిస్తుందని (1-92) ఋగ్వేదం చెబుతోంది.

ఉషోదయం తరువాత తూర్పుదిక్కున పైపైకి వచ్చే సూర్యుడు 'సవిత' గా వేదాలలో వర్ణించబడ్డాడు. పసుపురంగు కురులు కలిగి సూర్యకాంతితో ప్రకాశించే యీ సవిత -

"తత్ సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ।
ధియో యోనః ప్రచోదయాత్ ॥"

(ఋగ్వేదం - 3.62.10)

'మా ధీశక్తుల కన్నింటికీ ప్రేరణ కలిగించే పెద్ద ఎవరో, అట్టి శ్రేష్ఠమైన తేజస్సు గల సవితృదేవుని తత్పరతతో తలంచుచున్నాను.'- అంటూ వేదంలో స్తుతించబడ్డాడు.

ప్రతిజ్ఞా భంగం చేసిన చంద్రుడికి క్షయవ్యాధి వస్తే, తారకలంతా కలిసి 'ఆదిత్యేష్టి' చేసి ఆ వ్యాధిని పోగొట్టినట్టు కృష్ణయజుర్వేదం (2.3.5) తెలియజేస్తోంది.

వర్చస్సుకోసం, దృష్టికోసం, మంచి జ్ఞానం కోసం సూర్యుడు ఉపాసింపబడుతున్నట్లు శుక్లయజుర్వేదంలోని వివిధ మంత్రాలు (2.26, 22.9, 37.12) తెలియజేస్తున్నాయి.

సూర్యుడు ఆరోగ్యాన్ని, తేజస్సునూ, బలాన్ని ప్రసాదిస్తున్నాడని సామవేదం గానం చేస్తుంటే -

ఈయన పూష్ణరూపంలో సుఖప్రసవాన్ని కలుగజేస్తాడని, (1.2.5), ఆదిత్యరూపంలో వాత, పిత్త సంబంధ రోగాలను (1.3.1), సూర్యరూపంలో కామెర్ల రోగాన్ని (1.5.1), సవితృరూపంలో సర్వశత్రు బాధలనూ (1.5.5) నివారిస్తాడనీ, ఉదయిస్తున్న ఆదిత్యుడు గోవులకు రోగాలను కలిగించే క్రిములను చంపుతాడని (2.6.1) అథర్వవేదం చెబుతోంది.

'వేదాః ప్రమాణమ్' అనే వాఙ్మయవచనాన్ని బట్టి పరమ ప్రామాణికాలైన వైదిక మంత్రాలను విశ్లేషించి సప్తవర్ణ మిశ్రితమైన సూర్య కిరణాలలోని విజ్ఞానంతో పాటు శబ్దవిజ్ఞానాన్ని కూడా పాఠకులకు సంపూర్ణంగా అందించాలన్న తపన, తాపత్రయాలను అక్షర రూపమే యీ **"రహస్య కిరణాలు"**.

**"ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్"** అన్న వచనాన్ని పరిశోధనాత్మక పరిశీలన చేసి, సూర్యకిరణాలతో ఆరోగ్యం పొందటంతో పాటు సమస్త సమస్యలను ఎలా అధిగమించాలో తెలియజెపుతూ యీ గ్రంథాన్ని మానవాళికందించిన గురుదేవులు మాననీయులు.

గ్రంథానికి అక్షరరమ్యతను చేకూర్చి జిజ్ఞాసువులకు అందుబాటులో ఉంచిన సమర్థ సద్గురు వేదపీఠం - తెనాలి వారు అభినందనీయులు.

**- ఎ.బి. కృష్ణారెడ్డి,** బి.యస్.సి.బి.యల్.
అదనపు కమీషనర్, దేవాదాయ శాఖ,
హైదరాబాద్.

ప్రతులకు

**సమర్థ సద్గురు వేదపీఠము**

చిన్న మసీదు వెనుక, ప్లాట్ నెం. బి 135
**అమరావతి ప్లాట్స్, తెనాలి - 522 202**
ఫోన్స్ : 08644-25947, 55287

# విషయసూచిక


1. జగద్గురువుకు కూడా బాధకలిగిస్తోన్న మన 'యోగ'ము ....
2. మనకు తెలుసుననుకొంటూ ఏమాత్రం తెలీనట్టి పదము 'గురువు'. ఎవర్నిబడితే వాళ్ళని 'గురువు' అనకూడదు ....
3. మనకెన్నో అద్భుత రహస్యాల్ని చెప్పేందుకు మనమధ్యనే ఎంతో ఆతృతతో మసలుతోన్న ఎందరో ఋషులు-గురువులు. వారిని గుర్తిద్దాం ....
4. దివ్యాత్మలు, ఋషులు అశృనయనాలతో వెల్లడిస్తోన్న రహస్యాంశాల్ని మనం తెలుసుకొని అందరికీ తెలియ చేయడం మన బాధ్యత ....
5. సూర్యకిరణాలతో చేసిన అద్భుత చమత్కారాలకు ఆశ్చర్యపోయిన పాల్‌బ్రంటన్ ....
6. ఇది మరీ అద్భుతం. తనచేతి రుమాలుపై నలభైఏళ్ళ పాటు చెదరకుండా వుండిపోయిన ఆ సుగంధం ! ఎంతో విచిత్రం.
7. సూర్యకిరణాల ద్వారా ఏదైనా సాధించవచ్చు ....
8. వేదమంటే సూర్యకిరణ విజ్ఞానమే ....
9. ఆదిత్యుని అనంతకిరణాల్లో భూమిని చేరేది ఒక్క వెయ్యి మాత్రమే ....
10. గురువులంతా ఈ సూర్యుణ్ణే వుపయోగించుకొంటుంటారు ....
11. మన శరీరాలన్నీ ఆ సూర్యకిరణ నిర్మితాలే ....
12. అక్షరాలకు రంగులుంటాయి. ఆ అక్షరాలు మనశరీరంలో యిలా ఉన్నాయి ....
13. రంగుల్లో రహస్యాలు - యిటీవల వార్తాపత్రికల్లో పడ్డ విచిత్ర సంఘటనలు ....
14. రంగుల నుపయోగించుకొని రోగాల్ని నివారించుకోవచ్చును ....
15. రంగులు ఉండటానికి సవాలక్ష ఉన్నా ప్రధానమైనవి మూడేమూడు యీ మూడింటి కలయికే సకల రంగుల పుట్టుక. అవే ఎరుపు, పసుపు, నీలము ....
16. యీ రంగులు మన శరీరంలో కూడా ఉండాలి. లేకపోతే రోగమే ....
17. ఎరుపురంగు లోపిస్తే యిన్ని రోగాలా ? ....
18. ఋషుల రహస్య సూచన ....
19. దీంతో అల్లరిపిల్లలు మంత్రంవేసినట్టు మారిపోతారు ....
20. దిగులు, నీరసం, స్తబ్దత చిటికలో మటుమాయం ఆశ్చర్యం ....
21. పసుపు రంగు లోపిస్తే యిన్ని రోగాలా ? ....
22. పసుపు నుపయోగించి ఎన్ని చమత్కారాలో చెయ్యొచ్చు ....
23. వైద్యులైనవారు యీ రహస్య సూచనను పాటించి ఆశ్చర్యకర సత్ఫలితాల్ని చవిచూడండి - సమర్థ గురువుల ఆవేదన ....
24. చదువుకొనే పిల్లలకు, పెద్దలకు పనికొచ్చే మహాద్భుత రహస్యమిది ....
25. మన శరీరంలో నీలం రంగులోపిస్తే యిన్ని అనర్థాలా ? ....
26. అసలు ముందు ఉన్నది నీలిరంగే. ఆ రంగునుంచి పసుపు, ఎరుపు, రంగులు పుట్టాయి ....
27. పిల్లలు అల్లరిచేస్తూ మరీ విసిగిస్తూంటే యీ నీలము తక్కున ఆపించేస్తుంది ....
28. మన వంట్లో ఆకుపచ్చ రంగు లోపిస్తే యింత అనారోగ్యమా ? ....

29. దోమలు రాకుండ ఉండాలంటే ....
30. నెమలిపింఛం రంగు-రంగుల్లో చక్రవర్తి రంగు ఇది. అందుకే జగద్గురువు నెత్తిన పెట్టుకోని మరీ తిరిగాడు ....
31. యీ కాషాయరంగు చేసే మేలు యింతని చెప్పలేం ....
32. 'సంధ్యావందనం' యీ కాషాయరంగును మనలో ధారణ చేసేందుకే - సమస్త ఐశ్వర్యాల్ని పొందేందుకే ....
33. పిల్లలకిలా చక్కగా ఊహించడం నేర్పాలి ....
34. వేదాల్లో 'గో' అన్న శబ్దము ఎక్కడ ఏ సందర్భంలో వచ్చినా అది సూర్యకిరణాల్నే తెలియజేస్తుందని గ్రహించాలి ....
35. యీస్తోత్రాలు - యీ పారాయణలు యీ జన్మలోనే కాదు గతంలో ఎన్నోజన్మలబట్టి చేస్తోందే - నోటికి రావడం పెద్ద గొప్పేంకాదు ....
36. నీవు క్రమశిక్షణతో ఉండటం సమాజం కోసంకాదు. నీకోసమే సుమా ! గల్లంతైపోగలవ్ జాగ్రత్త ....
37. దేశ సౌభాగ్యానికి ఆధారాలు, ఆశ్రమాలు - పీఠాలు మొదలైన ధార్మిక క్షేత్రాలు - వాటికి కొంత ద్రవ్యాన్ని యివ్వవల్సి ఉంటుంది ....
38. యీ విశేష కాలప్రభావం గుర్తించకపోతే-పట్టించుకోకపోతే మనంత దురదృష్టవంతులింక ఉండబోరు ....
39. ఋషి ప్రణాళికలో భాగం పంచుకోలేని నీ జీవితం వ్యర్థము ....
40. "మహాకాలుడికే కొంత సమయాన్ని దానమియ్యండి" ! ....
41. సమయదానం చేయగల ధీరులు సంప్రదించండి ! ....
42. జనాభా నశించాలనీ, పెద్దఎత్తున ప్రమాదాలు జరగాలనీ తలచరాదు - అది నీకే ప్రమాదము ....
43. భరతజాతి తను బాధ్యత స్వీకరించాల్సిన సమయ మాసన్నమయింది త్వరపడండి ....
44. భారతదేశాన్ని విదేశీయులు కొల్లగొట్టడంలో విదేశీయులతో పాటు గురువుల పాత్ర కూడా ఉన్నది ....
45. పృథ్వీ గ్రహాన్ని స్వర్గతుల్యంగా తీర్చిదిద్దుతోన్న దివ్యాత్ముల కార్యకలాపాలకు మనం మన అజ్ఞానంతో అడ్డుతగుల్తూ వార్ని ఎంతో కలవరపాటుకు గురిచేస్తున్నాము ....
46. కల్కి భగవానునితో పాటు నీవు కూడా యీ సమయంలో యీ భూమిమీద ఉన్నావు - మరి అతనికి సహకరించి తరించు ....
47. నేడు సకల సమర్థ సద్గురువులూ ఎంతో ఉత్సాహంతో, వేగంతో అనేక పనులు చేసుకొంటూ సాగిపోతున్నారు ....
48. యీ విశేషకాలంలో మనం పుట్టడం నిజంగా మనకు ఓ అద్భుతవరం ....
49. నెల్లూరు-కాకివాయిలో జరుగుతోన్న ముగ్గురు గురువుల చమత్కారాలు-వినియోగించుకోనివారు దురదృష్టవంతులే మరి ....
50. 'నీ సమస్య మేం తీరుస్తాం - మరి మాకేమి చేస్తావు' అంటోన్న గురువులు ....
51. మనకొచ్చిన ఆలోచన అది మంచిగానీ, చెడుగానీ అది ఆ సూర్యుడిచ్చిందే ....
52. సూర్యుని నుంచి వస్తోన్న విశ్వకర్మ కిరణాల్ని మర్చిపోయాం - తిరిగి గుర్తు చేసుకొని వుపయోగించుకొని మహత్యాలు చూద్దాం ! చమత్కారాలు చేద్దాం ....

53. గురుగ్రహం మీద రాత్రి కేవలం 4 గం॥ల 55 ని॥లే. అంత చిన్న రాత్రిలో 12 మంది చంద్రులు ఒక్క సారిగా వెన్నెల కాస్తారు ....

54. శని గ్రహం పట్ల మనకున్న చెడ్డ అభిప్రాయం పోవాలి-అది పోతేగాని జీవితాలు బాగు పడవు అన్న యధార్థాన్ని గ్రహించాలి ....

55. అయ్యప్ప దీక్షలోని రహస్యం ....

56. యిది 24 కోట్ల సం॥రాల తర్వాత ఏర్పడ్డ విశేషకాల ప్రభావము. ఎలా ? ....

57. ఏడవతలం నుంచి అవతరించిన శ్రీకృష్ణ పరమాత్మ తిరిగి వెనక్కి వెళ్ళిపోలేదు. యీ రహస్యం మనలో చాలామందికి తెలియదు ....

58. సాధకులుగా ఏమాత్రం కనీసార్హత వున్నా వార్ని యీసారి వదలరు ....

59. గురువులకు లొంగిపోవడం - వారి సారధ్యాన్ని అంగీకరించడం ఉత్తమోత్తమం ....

60. మన వృత్తి, ఉద్యోగాలూ, చదువులూ గురువులను ఆకర్షించవు - ఆధ్యాత్మికతకవి ఏమాత్రమూ పనికిరావు ....

61. యీలాంటి చిట్టచివరి శంఖారావమే మహాభారత యుద్ధం జరుగుతోన్నప్పుడు కూడా శ్రీకృష్ణునిచే యివ్వబడ్డది ....

62. విషాద భరిత సంఘటనలో, కష్ట కాలమో యిలాంటివి రాకపోతే మనుష్యులు అస్సలు ఆధ్యాత్మికత వైపుకు మళ్ళరు. ఇది ప్రకృతి నైజమా ? ....

63. అడుక్కోడానికి వేరే స్థలాలుంటే దేవాలయాలు ఎప్పుడో శిథిలమయి పోయుండేవి - గురువుల ఆవేదన ....

64. వేదాల్ని పుస్తకాల్లో చదవడంకాదు చేయాల్సింది. శరీరంలో చదవాలి. శరీరమే వేదమని అర్థమవ్వాలి ....

65. ప్రపంచంలో ఉన్న 300 మతాలలోనూ ఆయా గురువులు చెప్పేది యిదే ....

66. వేదాలంటే చాలు భయభ్రాంతులయ్యేలా చేసిన లార్డ్‌మెకాలే ....

67. మన శక్తి మనకే తెలీదు. పది మందపాటి రగ్గుల్ని తడిపి కప్పుకొని పది, పదిహేను నిముషాల్లో ఆరబెట్టేంత వేడి మనలో ఉందంటే ఆశ్చర్యం కల్గించక మానదు ....

68. ఆధ్యాత్మిక జగత్తులో మనం మన పైవాళ్ళను అనుకరించటం కాదు చేయవల్సింది. అనుసరించడం అభ్యాసం చేయాలి ....

69. బాధ్యతలు ఎగ్గొట్టి కళ్ళుమూసుక్కూచ్చోవడం ఏ గురువూ హర్షించడు, అలా ఏ గురువు చెప్పియుండలేదు. అలాంటి బాధ్యతా రాహిత్యాన్ని ప్రకృతి క్షమించదు ....

70. ఆధ్యాత్మిక సంబంధమైన మన సందేహాలన్నీ ఏనాడో అర్జునుడు గీతాచార్యుణ్ణి అడిగి చక్కని సమాధానమూ, పరిష్కారమూ పొందాడు ....

71. మంత్రజపంవల్ల ఉత్పన్నమయ్యే కర్ణాతీత ధ్వనులు ఎన్నో అద్భుతాలు, చమత్కారాలు చేస్తాయి ....

72. రాబోవు రోజుల్లో శ్రీకృష్ణుని కంఠస్వరం యధాతథంగా వినబోతున్నాము ....

73. మౌనాన్ని శక్తి వంతమైన మౌనంగా మార్చుకో గలిగితే చాలు ప్రకృతి మన ఆధీనంలో ఉంటుంది - సద్గురు ఉవాచ ....

74. ఏ శక్తికూడ ఆలోచనాశక్తి కంటె గొప్పదికాదు దాన్ని మించిన శక్తి లేదు - శాస్త్రజ్ఞుల స్టేట్‌మెంట్ ....

75. యజ్ఞము జరిగిన ప్రాంతంలో ఒక్క మానవులకేకాదు ఆ ప్రదేశంలోని సమస్త జీవరాశులకు కళ్యాణ దాయకమౌతుంది ప్రేతాది దుష్ట గ్రహాలుసైతం యీ యజ్ఞ ప్రభావంతో తరించి ముక్తిని పొందుతాయి ....

76. 200 మందికిపైగా బలిగొన్న ఆ సంగీతం క్యాసెట్ శబ్దకాలుష్యం కిందకే వస్తుంది. ప్రభుత్వాలు ఆ పాటను నిషేధించింది. యదార్థ సంఘటన ....

77. కొన్ని క్లిష్టమైన చికిత్సల్లో మేటి వైద్యులు సైతం రోగులకు ఆపరేషన్‌కు ముందుగా మంచి సంగీతం వినిపించి ఆ తర్వాత వైద్యం మొదలెడుతున్నారు - వార్తాపత్రికల్లో ఆ మధ్య పుష్కలంగా యీ వార్తలే ....

78. విలక్షణమైన, వికృతమైన ఆలోచన వాడి చుట్టుపక్కల వారిపై కూడ అత్యంత ఆశ్చర్యకర రీతిలో ప్రభావితం చూపిస్తుంది - శాస్త్రజ్ఞుల నిరూపణ ....

79. అసత్యమాడడం చేతగాని దివ్యాత్ముల అమృత వాక్కులివి ....

80. నేటి వరకు ప్రపంచానికి యిలా తెలీని రహస్యాంశాలెన్నో యిందులో పొందుపరచబడి ఉన్నాయి ....

81. మన పక్క రాష్ట్రంలో పల్లెటూళ్ళ సౌరశక్తితో 7,8 ఏళ్లక్రితమే వీధిదీపాలతో సహా వెలిగించుకొని ప్రతి వాక్కరూ వాడుకొంటూంటే మరి మనకేల యీ చీకటి ఆలోచనలు ? చీకటంటే ప్రీతియా ? వెలుతురంటే భయమా ? ....

82. హిట్లర్ మూలికా శాస్త్రంలో ప్రవీణులైన అతికొద్ది మందిలో ఎంతో ప్రముఖుడు ....

83. సూర్యుని యొక్క అన్ని కిరణాల్ని వశపరచుకోవాలంటే ఈ స్తోత్రం బ్రహ్మాండంగా వుపయోగిస్తుంది. తక్షణ ఫలితాలను అందిస్తుంది ....

84. ప్రేమతత్వాన్ని పెంచే సూర్యుని రెండోకిరణము - దాన్ని యీ రహస్య సూచన ద్వారా పుష్కలంగా పొందగలం ....

85. 'హనుమాన్ చాలీసా' పారాయణ ఎంత గొప్పదోకదా ! ....

86. మణిపూరకచక్ర సమస్త మాలిన్యాల్నీ పోగొట్టే 'గాయత్రీ సహస్రనామ' పారాయణ ....

87. ఆదిత్య హృదయ స్తోత్ర ప్రభావం అత్యంతాశ్చర్య కరమైనది ....

88. అటు ఏడుతరాల వారిని, యిటు ఏడుతరాల వారినీ కూడా తరింపచేయగలిగే యీ మహత్తర విద్యపట్ల శ్రద్ధ చూపక పోవడం నిజంగా దురదృష్టకరం కదా ! ....

## రహస్య కిరణ - అనుగమనము

జగత్తుకు ఆత్మ సూర్యుడు. సూర్యోపాసన భారతదేశంలో అనాది కాలంనుండి జన జీవనంలో ఓ ప్రధానమైన అంశం. సూర్య కిరణాలలో గల శక్తి అనంతం, అనూహ్యం. ఋషులు అందించిన విజ్ఞానం ప్రకారం సూర్యోదయం వ్యక్తి చేతనత్వాన్ని మేల్కొల్పటమే గాక జ్ఞానాన్ని కూడ ప్రసాదిస్తుంది. వస్తుతః మన సృష్టి మొత్తం సూర్యకిరణాల ప్రభావమే. సూర్యకిరణాలనధ్యయనం చేయటం వల్ల 'జగత్తు' గురించి, సృష్టిని గురించిన జ్ఞాన విజ్ఞానాలు ఎన్నో లభిస్తాయి.

ప్రతీ కిరణమూ ఓ రంగును, ఓ వర్ణాన్ని (అక్షరాన్ని) కల్గి ఉంటుంది. (అక్షరాన్నీ, దానికి గల రంగునూ అర్థంచేసుకొని ఉపయోగించుకోవటం శబ్ద విజ్ఞానం). ఈ శబ్దం విజ్ఞానాన్ని శరీరంలో గల షట్చక్రాలలో దర్శించటంతోబాటు దానికి గల శక్తిని వశంలోనికి తెచ్చుకొని, లోక కళ్యాణానికి ఉపయోగపడేటట్లు కృషిచేయడం మనిషి కర్తవ్యం. శబ్దాలకు చాలా శక్తి ఉన్నదన్నది అందరికీ తెల్సినదే. మానసికంగా మంత్ర జపం చేస్తూ, ఆ మంత్రం యొక్క భావనతో తాదాత్మ్యం చెందటము శబ్ద విజ్ఞాన రహస్యము మనం మాట్లాడే మాటలు కూడా తరంగాలనేర్పరుస్తాయి. కానీ 'ఆలోచనలు' తుపాకీ గుండులా సుళ్ళు తిరుగుతూ (Screw) వెళ్తాయి. వీటి శక్తిసామర్థ్యాలు మాటలు కంటే చాలా ఎక్కువ. ఈ విజ్ఞానాన్ని గాయత్రీమంత్రము, యజ్ఞంలో ఎలా ఉపయోగించుకోవచ్చునో బాగా వివరించారు. 7 రంగుల్లో అతిప్రధానమైనవి మూడు. నీలం, ఎరుపు, పసుపు. ఈ మూడింటిని ఆరోగ్యంకోసం, విద్యకోసం ఎలా ఉపయోగించు కోవచ్చునో చక్కగా వివరించారు. పిల్లలపెంపకంలో, సమస్యల పరిష్కారంలో రంగులనెలా ఉపయోగించుకోవాలో అన్న రహస్యాన్ని బాగా విపులీకరించారు.

పంట పొలాల్లో చీడపీడలు పోగొట్టడం నుండి ఇంట్లో దోమల్ని పారద్రోలేందుకు సైతం రంగుల ఉపయోగం ఎంత అవసరమో చక్కగా తెలియచేశారు.

పిల్లలు చదువుకోవాలని తెల్సినా చదవలేకపోవటం.

పెద్దలు మంచి పని అని తెల్సినా దాన్ని ఆచరించలేకపోవటం.

అనే అవలక్షణాన్ని కాషాయ రంగును సూర్యోదయ సమయంలో ధారణ చేయటంవల్ల సరిదిద్దవచ్చు. (పే.17)

వేదము అనగా సూర్యకిరణ విజ్ఞానమే. అలాంటి అమృత విద్య మనకు సూర్యకిరణాలలోనే లభ్యమౌతుంది. ఈ కిరణాలను ధారణ చేసుకోవటము ఎలాగో ఈ గ్రంథంలో సుందరంగా వివరించారు.

సూర్యుడు సౌరకుటుంబంలోని గ్రహాలు ఎటువంటి క్రమశిక్షణ కల్గి ఉన్నాయో గమనించి మానవుడు కూడ క్రమశిక్షణాయుతమైన జీవితం గడపాలి.

సూర్యకిరణాలలోగల చేతనత్వం, జ్ఞానం రూపుదాల్చినవారే 'గురువు'లు. గురువు సర్వజ్ఞుడు, సర్వవ్యాపి, సర్వసమర్థుడు. గురువు ఏ భాషలో చెప్పినా, ఏ ప్రదేశానికి, కాలానికి చెందినవాడైనా అది మొత్తం సూర్యకిరణ విజ్ఞానమే.

సంగీతశాస్త్రమంతా 7 అక్షరాలపైనే ఆధారపడివుంది. అవే స, రి, గ, మ, ప, ద, ని. ఇవి 6 చక్రాలను ప్రభావితం చేస్తాయి.

'గ్లామిసండే' సంఘటన సందర్భంగా ఓ జ్యోతిశ్శాస్త్ర రహస్యం తెల్సుకుందాం. కాలపురుషుడి రెండవస్థానం 'వాక్' స్థానం. దీనిలో 'కుజుడు' ఉండి, 'శని' వేధలు పొందిన జాతకుడు పాడిన సంగీతం ఎంతటి దారుణ ఫలితానిస్తుందో 'రెజ్నోసెరీస్' అన్న విద్వాంసుడి ద్వారా తెలుస్తుంది. జ్యోతిశ్శాస్త్రం మొత్తం సూర్యకిరణ విజ్ఞానమే.

శబ్దకాలుష్యం నివారించడానికీ, నేటి యీ విపత్కర పరిస్థితుల్ని సవరించడానికీ ప్రతి ఒక్కరు నడుంబిగించాల్సిన సమయం ఆసన్నమైనదనే సత్యాన్ని చక్కగా నిరూపించారు. ఈ సమస్య పరిష్కారానికి సూర్యకిరణాల నెలా వ్యక్తి తనలో ధారణ చేసుకుంటాడో ప్రతి ఒక్కరు తెల్సుకోవలసినదే.

| | | |
|---|---|---|
| సంకల్పానికి | - శ్రీరామ రక్షస్తోత్రం | - ఒకటవ కిరణము |
| ప్రేమ-ప్రజ్ఞకు | - లలిత సహస్రనామం | - రెండవ కిరణము |
| సక్రియత | - హనుమాన్ చాలీసా | - మూడవ కిరణము |
| సంతులనం | - గాయత్రీ సహస్రనామం | - నాల్గవ కిరణము |
| విజ్ఞానము | - విష్ణు సహస్రనామం | - ఐదవ కిరణము |
| భక్తి | - గణపతి సహస్రనామం | - ఆరవ కిరణము |
| వ్యవస్థ | - ఆదిత్య హృదయము | - ఏడవ కిరణము |

అద్భుత విషయాలను, అనల్పమైన వాటినీ చిన్న చిన్న పదాలలో బంధించి అందించిన గురుదేవులకు మానవ జాతి తరఫున సహస్రాభివందనములు.

గ్రంథ రూపాన్నిచ్చిన సమర్థసద్గురు వేదపీఠం - తెనాలి వారికి శుభాభినందనలు.

సీతారాం

# రహస్య కిరణాలు

*శ్లో॥ ఇమం వివస్వతే యోగం ప్రోక్తవానహ మవ్యయమ్ ।*
*వివస్వాన్ మనవే ప్రాహః మను రిక్ష్వాకవే బ్రవీత్ ॥* గీత: 4వ అ॥1శ్లో॥

భగవద్గీత నాల్గో అధ్యాయంలో జ్ఞానం గురించి చెపుతూ "నిజమైనటువంటి యోగవిద్య ప్రపంచములో ఒక్క సూర్యుడి దగ్గరే దొరుకుతుంది. ఇంక మీరు అనవసరముగా ప్రతీచోటావెతక్కండి! సమయాన్ని వృథా చేసుకోకండి ! నేను గతంలో యీ విద్యను సూర్యునికి నేర్పాను" అన్నాడు గీతాచార్యుడు అంటూ యిలా తన ఆవేదన వెలిబుచ్చారు.

*శ్లో॥ ఏవం పరంపరా ప్రాప్తమిమం రాజర్ష యో విదుః*
*సకాలేనేహ మహతా యోగో నష్టః పరంతపా ॥* గీత: 4వ అ॥2శ్లో॥

"రాబోవు రోజులలో మానవులు యోగమను పదమునే అపహాస్యము చేయుదురు. తుచ్ఛమైన శారీరక ఆరోగ్యముల కొరకు వీని నుపయోగించుకొని అసలైన దానిని ఎరుగలేరని" సర్వజ్ఞులైన ఆ జగద్గురువుకు బాధ కలిగించింది. యోగమంటే సంగమము. పరమాత్మునిలో లీనమవటం. ఆ ప్రయత్నము చేయవలెగాని యోగ మనగా శారీరక వ్యాయామం వరకు పరిమితం కాదని గ్రహించాలి.

"భారతదేశంలో పుట్టిన మనమంతా ఎంతో అదృష్టవంతులము. ఒక విధంగా దురదృష్టవంతులముకూడా" అంటుంటారు గురుదేవులు. భారతీయులమైన మనకు ఎన్నో జీవిత సత్యాలు-మహత్తర విషయాలు - రహస్యాతి రహస్యమయమైనవి ఎన్నో పుట్టుకతోనే తెలుస్తాయి. మిగతావారికి తెలియవు. అది మన అదృష్టం. మరి దురదృష్ట మేమిటంటే అసలా సత్యాలనూ, రహస్యాలనూ పట్టించుకోము-ఆలోచించము. అనలుపయోగించుకోము కూడా. అనలైన

త్యాగధనులమంటే మనమేనేమో అనిపిస్తుంటుంది. అలాగే మనకు తెలుసు అనుకుంటూ ఏ మాత్రం తెలియనటువంటి ఓ పదము 'గురువు'. ఆ పదాన్ని చాలా అసభ్యంగా ఎక్కడంటే అక్కడ వాడేస్తుంటాం. కానీ అలా వాడేటటువంటి పదము కాదది. ఎవర్నిబడితే వాళ్ళని గురువు అనకూడదు మనం. గురువుకు సర్వజ్ఞత్వం ఉండాలి. సర్వవ్యాపకత్వం ఉండాలి. సర్వసమర్థత ఉండాలి. అంతేగాని ఎవర్నిబడితే వార్ని అలా పిలవకూడదు.

'సిద్ధ సమాధి యోగ' ను యావత్ మానవజాతికీ అందించిన (ఋషి) ప్రభాకర్‌జీ ఇటీవల ఓ సందర్భంలో తన ఆవేదనను యిలా వ్యక్తం చేశారు. "నాయనలారా ! సిద్ధసమాధియోగ (S.S.Y.) 'గురూజీ' అని పిలువబడేవారు యికనుంచైనా అలాకాక మామూలు పేర్లతోనే పిలుచుకోండి. ఆ 'గురు' శబ్దాన్ని వాడకండ"ని చెబుతూ 'గురువు' అనే వాడికి పై మూడు లక్షణాలుండాలనే తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అట్టి గురువుల, ఋషుల దర్శనం కావాలన్నా, అనుగ్రహం కావాలన్నా మనం అవస్యం ప్రయత్నించాలి. వివిధ వ్యక్తుల్లో అలాంటి వారిని మనం గుర్తించాలి అంటే వారికి తగ్గట్టుగా మన పరిస్థితిని మార్చుకోవాలి. మనకు తగ్గట్టు గురువులు మారరు. ఈ విశేషమైన కాలప్రభావం వల్ల గురువులు, ఋషులు, మహాత్ములంతా మానవశరీరధారులై మన మధ్యనే సామాన్య మానవులవలే మసలుతున్నారు. అట్టి ఋషులు, గురువులు అంతా వారి జ్ఞాన సంపదను మనకందిచటానికి మిక్కిలి ఆత్రుత పడుతున్నారు. ఉదాహరణకు సప్త ఋషులలో మొట్ట మొదటివాడిగా పేర్కొనబడిన కశ్యప మహర్షి ఏ విషసర్పాలవల్లా మానవులకు హాని కలుగ కూడదని తన తపస్సంతా ధారపోశాడు. అటువంటి ఆయన యొక్క అనుగ్రహం మనమధ్య ఉంటే చుట్టూ ఉన్న పరిస్థితులు ఎలా ఉన్నప్పటికీ, సమాజం మొత్తం వ్యతిరేక పరిస్థితుల్లో విషం కక్కినాననే మనకేమవదు. మరి ఆయన అనుగ్రహం పొందాలంటే మనమేం చేయాలి ? మనలో ప్రేమను పెంచుకోవాలి. అసలా మాటకొస్తే సకల సమర్థ సద్గురువుల, మహాత్ముల, ఋషుల అనుగ్రహాన్ని ప్రేమతోనే సాధించగలం. దేవతల్ని కూడా శాసించగలిగే టటువంటి ఋషి సాంప్రదాయం మనది. గురు సాంప్రదాయం మనది. ఎందుకు వాళ్ళ గురించి మనం యీనాటి వరకూ చెప్పుకుంటున్నామూ అంటే వారి యొక్క రెండు లక్షణాలు గుర్తుకొస్తాయి. సత్యవాక్ పరిపాలకులు వాళ్ళు అబద్ధమాడరు. రెండవది అసంభవాల్ని సంభవాలుగా మార్చగలిగేటటువంటి సమర్థులు వాళ్ళు. అంచేత మనం వారి గురించి ఋషి సంతతి యైన మనమంతా అశాంతిగా కష్టాలతో, బాధలతో, రకరకాల రోగాలతో మరి మనమెందుకిలా ఉన్నాం ? సమాధానం ఒక్కటే. వారి సూచనల మేరకు మనం జీవించడం లేదు కాబట్టి. వారి సాంప్రదాయాన్ని మనం పాటించడంలేదు కనుక. ఈ సందర్భంగా వారంతా అశ్రునయనాలతో తెలియచేస్తోన్న అమృతాంశాల్ని కనీనం మనము తెలుసుకొని సాటివారికి తెలియజేయడం మనకు గల కనీస బాధ్యత.



ఇంగ్లాండ్ నుంచి అక్కడి దినపత్రికలు నడుపుతోన్న వారంతా కలిసి 'పాల్‌బ్రంటన్' అనే ఒకతన్ని భారతీయ ఋషుల గురించీ, గురువుల గురించీ క్షుణ్ణంగా కనుక్కురమ్మని పంపారు. 1890 లో జరిగింది ఈ సంఘటన. భారతదేశంలోని కాశీ క్షేత్రంలో మొట్టమొదట పరిశోధన ప్రారంభించాడాయన. 'దశాశ్వమేథఘాట్' అనే ప్రాంతంలో ఉంటున్న విశుద్ధానంద సరస్వతి అనే యోగిని కలిశాడు పాల్‌బ్రంటన్. కలిసి ఏయువైనా చమత్కారాలు చూపమని అడిగాడట. అందుకాయన ఆ గదిలోనే మూలనున్న కొన్ని యిసుక రేణువులను

పాల్‌బ్రంటన్ చేత తెప్పించి ఎడమ చేతిలో ఉంచుకొని కుడి చేతిలో స్ఫటికయంత్రము (Magnifing Glass మామూలు భూతద్దము) పుచ్చుకొని దాని ద్వారా సూర్యరశ్మిని యిసుక రేణువులపై ప్రసరింపచేశాడాయన. కొంతసేపటిదాకా కాంతి కిరణములు మాత్రమే కనిపించి ఆ తరువాత ఆ యిసుక రేణువులు నీలపు మణులుగా మారాయి. ఆశ్చర్య పోయాడు పాల్‌బ్రంటన్. "యిదేనా ? యింకా మరేమైనా చేయగలరా ?" అని అడుగగా అతన్నే కోరుకోమన్నారు ఏంకావాలో. అతను 'ఏమడగాలా' అని తటపటాయిస్తుండగా అక్కడికి దగ్గరలో అప్పుడే చనిపోయిన ఓ పావురాన్ని తెప్పించి కేవలం ఇందాకటి ఆ సామాన్య భూతద్దం సహాయంతోనే సూర్యకిరణాలు ప్రసరింపజేసి తృటిలో ఆ పావురాన్ని బ్రతికించగలిగాడాయన. "ఎలా చేస్తున్నారివన్నీ ?" అనుమానంతో కలిసిన ఆశ్చర్యాన్ని పసిగట్టి - "నీవు నీలపు మణులను పరీక్షించుటలో సుశిక్షుతుడవు గదా ? అత్యంత విలువైన నీలపుమణులలో నీవు అసలు నకిలీలను సులభంగానే గుర్తించగలవుగదా ? వీటిని పరీక్షించమని యిసుకరేణువులనే నీలపు మణులుగా మార్చిన వాటిని పాల్‌బ్రంటన్ కందించారాయన. మరింత ఆశ్చర్యపోయిన పాల్‌బ్రంటన్ ఆ నీలపుమణులు అత్యంత శుద్ధమైనవే కాక ప్రథమశ్రేణికి చెందినవి కూడా అని తెలుసుకొని మరింత ఆశ్చర్యపోయాడు. 'తను నవరత్నాల పరీక్షలో నిపుణుడననీ, ప్రత్యేకించి నీలపు మణులలో అసలైన వాటిని గుర్తించే నైపుణ్యము కలిగిన వాడిననీ వీరికెలా తెలిసిందనీ'-రెండవది 'కేవలము బజారులో 8-10 రూపాయలకు దొరికే మామూలు భూతద్దంతో, సూర్య కిరణాలతో యిదెలా సంభవమని' అనిపించింది - అదే అడిగాడు. "ప్రకృతి యొక్క ఆపూరణ వలన ఒకజాతి వస్తువు మరొక జాతి వస్తువుగా సూర్యరశ్మితో పరిణతి చేయవచ్చు". అంటూ "ఈ విషయంలో నీ కనుమానముంటే ఈ గులాబి పువ్వును వేరొక జాతి పుష్పంగా సూర్యవిజ్ఞానంతో మార్చవచ్చు"నని ఓ గులాబి పువ్వును చేతిలోకి తీసుకుంటూ దీన్ని "ఏ పువ్వుగా మార్చమంటావు ?" అనడిగారాయన 'జపాకుసుమంగా మార్చండ'న్నాడు పాల్‌బ్రంటన్. మళ్ళీ మామూలే-స్ఫటిక యంత్రం సూర్యకిరణాలు కొంతసేపటి వరకూ ఎడమ చేతిలోని గులాబి పువ్వుపై కాంతికిరణాలు కనపడ్డాయి. ఆ తరువాత జపాకుసుమం దర్శనమిచ్చింది. అంతటితో ఆగకుండా విశుద్ధానంద సరస్వతి 'నీ దగ్గర రుమాలుందా ?' అని అడిగారు పాల్‌బ్రంటన్‌ని. 'చివరిదశలో నీకున్న ఆ కాస్త అనుమానం కూడా పోగొడతాను. నీ రుమాలుపై ఓ మంచి సుగంధాన్ని రప్పిస్తాను కోరుకో' అన్నారు. అప్పుడు పాల్‌బ్రంటన్ కాస్త ఆలోచించి ఇంగ్లాండ్‌లో మాత్రమే చాలా అరుదుగా లభ్యమయ్యే ఓ అపురూప పుష్పానికి సంబంధించిన ఓ సువాసనను రుమాలుపై వచ్చేట్లు చేయమని అడిగాడు. అలాగే అంటూ చిరునవ్వుతో విశుద్ధానందులవారు పాల్‌బ్రంటన్ చేతిరుమాలపై అతను కోరుకున్నట్లు ఇంగ్లాండులో మాత్రమే అదీ చాలా అరుదుగా ఓ విశేషమైన వాతావరణంలోనే పెరిగే మొక్క తాలూకు ఓ పుష్పము యొక్క అమోఘమైన సువాసనను సృష్టించారు. అత్యద్భుతమైన ఈ సంఘటనలను వర్ణిస్తూ 'ఏ సెర్చ్ ఇన్ సీక్రెట్ యిండియా' అనే పుస్తకంలో వివరిస్తూ 1920లోనే రాశాడు. ఆ గ్రంథము సుమారు 28-30 సార్లు తిరిగి తిరిగి ప్రచురింపబడుతూ (Reprint) వచ్చింది. 1960లో 30 వ సారి మలి ముద్రణ సందర్భంగా పరిచయ వాక్యం వ్రాస్తూ భారతీయ యోగుల గురించి ఋషుల గొప్పతనాన్ని గురించి, పేర్కొంటూ ఆనాడు తన చేతిరుమాలుపై విశుద్ధానందుల అద్వితీయ ప్రయోగముతో

సృష్టింపబడిన ఓ పుష్పము యొక్క సువాసన నేటికీ అలాగే నిలిచి ఉన్నదని వ్రాశారు. ఆ సందర్భంగా అలా వ్రాస్తూ 'ఏదైనా సరే మానవుడు సూర్యకిరణాల ద్వారా పొందవచ్చున'న్నారు. మొత్తము భారతీయ సంస్కృతి ఈ 'సూర్యకిరణ విజ్ఞానం' మీదనే ఆధారపడి ఉన్నది.' అని తన పరిశోధనల్లో గ్రహించినట్లు పేర్కొన్నారు. భారతీయ సంస్కృతి మర్మజ్ఞులైన క్రాంతిదర్శ ఋషి గణాలు, యోగులు మున్నగువారు యీ విద్యలో నిష్ణాతులవడంవల్ల ఏ యంత్రము, ఏ పట్టకము, పరికరము సహాయమూ లేకుండా విభిన్న ప్రయోగములు సునంపన్నం చేయగలిగారు. నేటికీ చేస్తూనే ఉన్నారు. అట్టి సమర్థవంతులైన వారంతా యీ విశేషకాల ప్రభావంచే మనమధ్యలో ఏమీ తెలీని వారిలా మసలుతున్నారు. వారిని గుర్తించిన వారు నిజంగా ధన్యులే. తరువాత రోజులలో పాల్‌బ్రంటన్ పండిత గోపీనాథ్ కవిరాజ్ అనే మరొక యోగిని సందర్శించుట జరిగినదనీ, వారు విశుద్ధానంద సరస్వతి యొక్క శిష్యులనీ, వారు 'పూర్ణయోగమ'నే అత్యద్భుత యోగమార్గమును లోకానికందించిన మహనీయులనీ, సూర్యకిరణ విజ్ఞానములో చాలా నిష్ణాతులనీ, వీరు 'ఆనందమాయి అమ్మ'కు శిష్యులని కూడా తెలిపారు. పూజ్య గురుదేవులు శ్రీ మారెళ్ళ శ్రీరామకృష్ణులు కాశీలో ఉండగా తరచుగా వీరి వద్దకు వెళ్తుండేవారు. పెద్ద తల, పొడుగైన భారీ శరీరము, పెదవులపై చెదరని చిరునవ్వు అందరినీ ఆకట్టుకునేవి. భారతదేశ పరంపరలో సూర్యరశ్మి విజ్ఞాన తాంత్రిక పద్ధతుల్లో ఆయనను మించిన వారెవరూలేరని ప్రతీతి. అంతటి మహనీయులు 1972-73లలో ఆనందమాయి అమ్మ సన్నిధిలో శరీర త్యాగం చేయుచుండగా శ్రీరామకృష్ణ మాష్టారు ఆ మూడు రోజులు ఆయన పక్కనే ఉండి అత్యద్భుత సంఘటనలు కళ్ళారా చూశారు. సూర్యకిరణ విజ్ఞాన వైభవాన్ని ప్రత్యక్ష దర్శనం



చేసిన మహనీయుల అమృతవాక్కులు యిలా అక్షరరూపం దాల్చడం మనందరి మహద్భాగ్యంగా భావిస్తూ కృతజ్ఞతా పూర్వకంగా వారికి శతసహస్ర పాదాభివందనాలర్పించు కుంటున్నాము. వారెరింగించిన మహావాక్యాలను యథాతథంగా ఇక్కడ అందించడానికి ప్రయత్నిస్తున్నాము.

వేదమనగా సూర్యకిరణ విజ్ఞానమే. వేదాలలో దేవతల గురించి లేదు. పూజలెలా చేయాలో, నోములెలా పట్టాలో ఉండదు. కేవలం సూర్యశక్తి నెలా ఉపయోగించు కోవాలో మాత్రమే ఉంటుంది. 'సూర్య ఆత్మా జగతస్థుషశ్చ.' కేంద్రబిందువు - అది లేకపోతే జగత్తే లేదు. జ్వాలాకూల్ మహర్షి ఓ సందర్భంలో చెప్తూ 'ఇక్ష్వాకు వంశంలో మరణించిన వారెవరూ లేరు. అందరూ కావాలనుకొని శరీరాన్ని వదిలేసినవారే. ఇచ్ఛామరణం పొందినవారే. సూర్యారాధన - సూర్యోపాసన వారి వైభవానికి తార్కాణం. అతిబలశాలి ఐన రావణున్ని యుద్ధరంగంలో ఎదురొడ్డి యుద్ధం చేస్తూ శ్రీరామచంద్రుడు తీవ్ర ఆందోళనకు గురయ్యాడు. రావణాసురుడ్ని ఎంతకీ ఓడించలేక పోవడం ఆ శూరాతి శూరుడూ, శతృభయంకరుడైన శ్రీరాముడికే సంకట స్థితి కలిగించింది. ఓడిపోవటం ఖాయమనిపించింది. యిక నావల్ల కాదనుకుంటున్న సమయంలో అగస్త్యులవారిచే 'ఆదిత్య హృదయం' అందించబడింది. దాంతో విజయం రాముణ్ణి వరించింది. అట్టి ఆదిత్యుని అనంత కిరణాలలో వెయ్యి మాత్రమే భూమి మీదకు చేరుతాయి. ధౌమ్య ఋషి ద్వారా ద్రౌపదీ దేవికి అక్షయపాత్ర లభించి యింకాస్త ముందుకు వెళ్ళి శమంతకమణి సత్రాజిత్తుకు లభించినా - హనుమంతుడు 'జ్ఞానినామగ్రగణ్యమ్' అనిపించుకున్నా, ఈ ఆదిత్యుడే కారణము. జ్యోతిర్విద్య ఆత్మకారకుడు 'సూర్యుడి' గానే చెప్తుంది. అట్టి ఆత్మపరమాత్మలో లీనమవడం యోగము. అట్టి యోగ విద్యకు 'సూర్యుడే' ఆధారము అన్నారు.

కొన్ని రంగులను కూడా పృథ్వి మీదకు పంపుతున్నాడు. ఈ రంగుల ప్రభావం మనపై ఎంతోఉంది.

ఆ మధ్య వార్తా పత్రికలలో ఓ సంఘటనను ప్రచురించారు. ఓ బ్రిటిష్ కంపెనీలో రకరకాల ప్యాకెట్లని ఓడలో కెక్కించే కూలీలు కంపెనీమీద ఎదురు తిరిగారట. వారు ఓడలోకెక్కించే ప్యాకెట్లు చాలా బరువుగా ఉన్నాయనీ, తాము మోయలేకపోతున్నామనీ, ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడంలేదనీ యాజమాన్యంపై వారంతా విరుచుకుపడ్డారట. దాంతో సమస్యను అక్కడి సైకాలజిస్టుల కప్పగించారు. వారా పరిస్థితిని గమనించి చాలా సులువుగా సమస్య పరిష్కరించారు. ప్యాకెట్లకున్న నలుపు రంగును మార్చి ఎరుపు రంగుగా చేశారు. దాంతో కూలీలు శాంతించి అంతకు మునుపు బరువుగా ఉన్నాయి అనుకొన్న వాటిని యిప్పుడు తేలికైన వాటిని ఎత్తినట్లుగా సులువుగా ఎత్తగల్గుతున్నారట. సైకాలజిస్టులు చేసిందల్లా ప్యాకెట్లకున్న నలుపు రంగు తీసివేసి ఎరుపురంగుకు మార్చారేగాని ప్యాకెట్లలోని బరువును ఏ మాత్రము తగ్గించలేదు.

దీనిని బట్టి నలుపురంగులో నున్న వస్తువు బరువుగా తోస్తుందనీ, ఎరుపురంగులో నున్నది బరువైన దైనప్పటికీ ఈ వస్తువు అంత బరువుగా అనిపించదని యిదంతా కేవలం రంగుల ప్రభావమే అని విశదీకరించారు.

అలాగే రంగుల యొక్క ప్రభావం మన జీవితం మీద పుష్కలంగా ఉంటుందంటే ఆశ్చర్యమేస్తుంది. అనేక రోగాల్ని సైతం ఈ రంగుల నుపయోగించుకొని తగ్గించుకోవచ్చునంటున్నారు శాస్త్రజ్ఞులు. 1675 లో న్యూటన్ అనే శాస్త్రవేత్త సూర్యుని కిరణాలను ఓ పట్టిక ద్వారా ప్రవహింపజేస్తే ఏడు రంగులేర్పడతాయని కనిపెట్టాడు.



కానీ మన ఋషులు యీ విషయాన్ని ఏనాడో చెపుతూ కృష్ణ యజుర్వేదంలో ఉన్న ఓ శ్లోకాన్ని గుర్తుచేశారు. 95 వేల సంవత్సరాల పురాతనమైనది ఆ శ్లోకం - ఆ వేదం. వర్షం కురుస్తున్నపుడు ఎండగా ఉంటే ఆ నీటి చుక్కలోంచి ఏడురంగులు పుడతాయనీ, ఆ ఏడురంగులు ఏడు మహావ్యాధుల్ని పోగొడతాయనీ వ్రాయబడింది. కలర్ హీలింగ్, క్రోమోథెరఫీ యిప్పుడిప్పుడే వెలుగులోకి వస్తున్నా, ఇవి సనాతన వేదంలోనివే అవడం ఓ విశేషం.

సూర్యుని నుంచి నిరంతరం అనంతకిరణాలు ప్రసార మవుతున్నా వాటిలో ఒక్క వెయ్యి కిరణాలు మాత్రమే పృథ్విని చేరుతాయి. ఏడు రంగుల నుత్పత్తి చేసే ఈ కిరణాలలోని రహస్యములనెరిగి వాటిని చక్కగా ధారణ చేసుకొని వినియోగించు కొనుట ద్వారా ఎంతో లబ్ధి పొందవచ్చును. ఈ ఏడింటిలో మిక్కిలి ప్రధానమైనవి 4 వర్ణములుగా పేర్కొన్నారు. ఎరుపు, పసుపు, నీలము, ఆకుపచ్చ. మరలా ఈ నాల్గింటిలో ఎరుపు, పసుపు, నీలములే అత్యంత ప్రధానమైనవి. తక్కిన రంగులన్నీ ఈ మూడింటి కలయిక వల్లనే ఏర్పడుతున్నాయి. ఈ రంగుల్ని మనము నిత్యము సూర్యుడి నుంచి గ్రహించుకొని ధారణ చేయాలి. అట్లుకానిచో మన శరీరము, మనస్సు క్రమ క్రమంగా రోగగ్రస్తమవుతుంది. ఉదాహరణకు మన శరీరమునందు ఎరుపు రంగు సూర్యకిరణాలు లోపిస్తే మోకాలి నొప్పులు, మణికట్టు నొప్పులు వస్తాయి. అంతేగాకుండా వంటికి నీరు పట్టడం, లో బి.పి. వంటివి కూడా క్రమక్రమంగా ఏర్పడుతాయి. యివే కాకుండా ఈ ఎరుపురంగు కిరణధారలు లోపిస్తే పిల్లలకు కడుపులో నులిపురుగులు ఏర్పడడం, గాయాలు తొందరగా మానకపోవడం కనిపిస్తాయి. ఇవే కాకుండా ఈ ఎరుపురంగు సూర్యకిరణాలు మనలో

తగ్గితే ఎన్నో దురలవాట్లు అంటే యితరులకుగానీ, మనకుగాని యిబ్బంది కల్గించేవి మనలో తేలికగా జొరబడతాయి. అవి మనకు శారీరక, మానసిక, బలహీనతలు, నీరసం, నిస్సత్తువ కల్గిస్తాయి. కాబట్టి మనలో ఆ ఎరువురంగు శక్తిధారలు పుష్కలంగా ఉండేలా చూసుకోవాలి. అందుకు ఋషులందించిన చక్కటి సూచనను గ్రహించాలి. అత్యంత సరళమైన ఈ ధారణా పద్ధతిని ఊహ తెలియని పసివారు సైతం అవలంభించగలరు. ఈ దృశ్యమాన జగత్తంతా సూర్యకిరణాలే. చెట్లు, చేమలు, పుట్టలు, గుట్టలు, మనుష్యులు, పశువులు-యిసుక రేణువునించి మనక్కనిపిస్తోన్న నక్షత్రాలు, గ్రహాలు మొత్తము సూర్యకిరణాలే. సూర్యకిరణ నిర్మితాలే. దీన్ని నిరంతరం దృష్టియందుంచుకోవాలి. మనం కంటితో ఎరుపు రంగును చూచినపుడు **ఆ ఎరుపురంగు శక్తిధారలు - ఎరుపు రంగు కిరణాలు తక్షణం మనలో ప్రవేశిస్తాయి.** యిది ఋషితుల్యులందించిన అద్భుత రహస్యము. మనము ఏ రంగు కిరణాన్ని ధారణ చేయాలనుకొన్నా ఆ రంగును స్పష్టముగా చూడటమే మనము చేయవలసినది.

తీవ్రముగా ఒళ్ళునొప్పులున్నప్పుడు మన ఫోటోగ్రాఫ్‌ను ఎరుపురంగు సిలోఫిన్ పేపరులో చుట్టి పక్కన పెట్టుకొని పడుకుంటే ఒళ్ళు నొప్పులు తగ్గుతాయి. ఈ ప్రక్రియను రష్యా దేశంలో విరివిగా వాడుకుంటున్నారు. యీ ఎరుపు రంగునే హోమియోలో 'సోరా'గా పేర్కొన్నారు.

మన ఇళ్ళల్లో కొందరు పిల్లలు వారి వయసుకు తగ్గట్టు అల్లరి చేయకుండా స్తబ్దతగా, నీరసంగా, దిగులుగా ఉన్నట్టు కనిపిస్తుంటారు. అటువంటప్పుడు వారి దుస్తులు. వారి దుప్పట్లు నీలం రంగు వాటిని కొన్నాళ్ళు మాని వేయడం మంచిది. వాటి బదులుగా ఎరుపు రంగును



ఉపయోగించటం వల్ల ఆ పిల్లలలో చురుకుదనము, ఉత్సాహము, సత్తువ కలిగి ఆశ్చర్యపరచగలరు.

అలాగే పసుపు రంగు కిరణాలు మన శరీరంలో లోపిస్తే దుర్మాంసము, అరుగుదల సరిగ్గా లేకపోవడం, కంటి శుక్లాలు ఏర్పడటం, కీళ్ళు, కండరాలు నొప్పులు, మనో నిగ్రహం లోపించి దురలవాట్ల వైపు మొగ్గుచూపడం, వ్యాపారము మొదలైన వ్యవహారముల యందు శ్రద్ధ లోపించడం, కంటి జబ్బులు మొదలైనవి బాధిస్తాయి. సమృద్ధినొసగే ఈ పసుపురంగు ఐశ్వర్యప్రదమైనది. శుభప్రదమైనది. 'ఏదైనా సరే నీవు యివ్వగలిగినపుడే పొందగలవు' అన్న ఆర్యోక్తిని ఋజువు చేయగలిగే పరిస్థితిని కనబరుస్తుంది. ప్రకృతిలో ఉన్న చక్కటి భావన మనకు అర్థమవుతుంది. మనకున్న ధాన్యంలో కొన్ని నాటితేనే కదా తిరిగి పొందగలం ! అలాగే ప్రతి శుభకార్యానికి పసుపు రంగును మనం విరివిగా వాడుతాం. హాజరైన బంధు మిత్రులకు పసుపురంగు పుష్కలంగా అందచేస్తాం. పండ్లు, ఫలాల రూపంలోనో, జాకెట్ ముక్కల వంటి వస్త్రాల రూపంలోనో, రకరకాల తినుబండారాల రూపంలోనో. అంతేగాకుండా మన యిష్టాయిష్టాల ప్రమేయం లేకుండా మన యింటికొచ్చే వారందరికీ సంతృప్తి కలిగించేలా శక్తి వంచన లేకుండా వారిష్ట ప్రకారము భోజనాది సమస్త సదుపాయాలు వారికి తృప్తి కలిగించేలా ఏర్పాటుచేస్తాం. ఐనా ప్రతిఫలంగా వీరి నుంచి ఆ సమయంలో మనం ఏమీ ఆశించము. అంత అద్భుతమైన సామర్థ్యాన్ని, సద్భావనలు యివ్వగలిగే శక్తి ఆ పసుపురంగులో ఉన్నది. అంతేగాక మన పూర్వజన్మ వాసనా సంచిత సంస్కారాల ఫలితంగా ఏర్పడబోయే అశుభాల్ని సైతం ఈ పసుపురంగు శక్తిధారలు అడ్డుపడి అశుభాల్ని తొలగించి, అమంగళాన్నరికట్టి సకల శుభములను

ప్రసాదించగలదు. అందుకే మన యిళ్ళలో ప్రతి శుభకార్యానికీ పసుపు రంగును విరివిగా వినియోగిస్తాము. మామూలు దినచర్యలకు కూడా స్త్రీలు పసుపు రంగును వాడతారు ప్రత్యేకించి శుక్రవారాల్లో, శ్రావణమాసంలో ఈ పసుపురంగు వినియోగంలో ఉన్న అంతర్యాన్ని గ్రహించాలి. ఎన్నో అద్భుత లాభాలనొసగే ఈ పసుపురంగు ప్రధానంగా జ్ఞానాన్నిస్తుంది. జ్ఞాపశక్తిని, తెలివితేటలను పెంపొందిస్తుంది. మన శరీరమందలి ప్రతీకణముపై ఎంతో ప్రభావాన్ని చూపి సత్ఫలితాలనిస్తుంది. కణకణమునందు పెరగవలసినదాన్ని పెరగనిచ్చి. పెరగకూడని దాన్ని నిరోధిస్తుంది. శరీరంలో అలా పెరగకూడని కణములు పెరుగుటయే క్యాన్సర్ వ్యాధికి మూలము. అటువంటి మహమ్మారి క్యాన్సర్‌ను ఆదిలోనే నిర్మూలించగలిగిన ఈ పసుపురంగు క్యాన్సర్ వ్యాధిగ్రస్తులేకాక అందరూ విరివిగా వాడాలి. సత్వగుణాన్ని పెంపొందించే ఈ పసుపురంగు లోపిస్తే మొటిమలు, పులిపిరికాయల వంటివి వస్తాయి.

విందులు, వినోదాల్లో, పెళ్ళిళ్ళు పేరంటాల్లో గుమిగూడిన జనానికి, బంధుమిత్రులికి యిబ్బందికరం కాకుండా, అవాంఛనీయ పరిస్థితు తేర్పడకుండా వాతావరణాన్ని అదుపులో ఉంచి అమోఘంగా పనిచేస్తుంది. ఎక్కువమంది ఒకచోట చేరడం వల్ల అక్కడి వాతావరణంలో సహజంగా ఏర్పడే ఉద్రిక్తత తగ్గడమే కాకుండా ఈ పసుపురంగు ప్రభావంవల్ల అక్కడ ఉన్న వారిలో సాత్వికతను కూడా ఉంచుతూ పరిస్థితిని సమతుల్యతలో ఉంచుతుంది. హోమియో వైద్యవిధానంలో 'సిఫిలిస్' దీనినాధారంగానే రూపొందించబడింది. అనేకమంది మహాత్ములు ఎన్నో సందర్భాలలో తెలిపినట్టి సూచనే మళ్ళీ ఒకసారి ఇక్కడ పేర్కొనబడింది. "**వైద్యులు తమ కన్సల్టింగ్ రూములలో చుట్టూ లోవలి గోడలకు పసుపురంగును విరివిగా**



**వాడడంవల్ల ఆశ్చర్యకరమైన సత్ఫలితాల నివ్వగలదు.**" అన్న సూచనను వైద్యబృందము ఇకనైనా దృష్టి యందుంచుకొని దీని నమలు చేయగలరని ఆశిద్దాం.

మాస్టర్ E.K. గారి ప్రకారము పూర్వజన్మ సంచిత కర్మలు మనమీద ప్రభావాన్ని చూపించకుండా ఉండాలంటే పసుపురంగును ఎక్కువగా వాడుకోవాలి. ముఖ్యంగా పిల్లలకు చదువుపై శ్రద్ధలోపించడం - శ్రద్ధ తగ్గడం - పాఠశాలల్లో తదితర బోధనాలయాల్లో చదువు సాగకపోవడానికి కారణం, పిల్లలు ఏకాగ్రత చూపకపోవడానికి కారణం ఆ పరిసరాల్లో పసుపురంగు తగినంత లేకపోవడమేనని గుర్తించాలి. ముఖ్యంగా పరీక్షల సమయంలో ఈ పసుపురంగును ఎక్కువగా వాడుకొని ఎన్నో లాభాలు పొందవచ్చు.

పసుపురంగును చూచుట వలననే మన శరీరంలోని సహజ ధారణాశక్తి కల్గుతుంది. సూర్యుడి నుంచి వచ్చే పసుపురంగు శక్తి ధారలను తగినంతగా శరీరంలో చూడ్డంతోనే నింపబడుతుంది. దీని నాధారంగానే మన పూర్వీకులు మన యిళ్ళ గడపలకు పసుపురంగును తప్పనిసరి చేశారు. ఆధునికులు అజ్ఞానముతో నేడు అట్టి శుభప్రదమైన గడపలనే యిళ్ళకు పెట్టుకోవటంలేదు. ఇది సరియైనదికాదని గ్రహించాలి.

ఓ ఎరుపురంగు సిలోఫిన్ పేపర్ తీసుకొని మంచి నీటి గ్లాసుపై ఉంచి ఓ అరగంట సూర్యకిరణాలు పడేలా చేయ్యాలి. కాసేపు అలా ఉంచి ఆ నీటిని ప్రక్కన పెట్టుకొని తర్వాత పసుపు రంగు సిలోఫిన్ పేపరు తీసుకొని వేరొక మంచినీటి గ్లాసుపై ఉంచాలి ఆ గ్లాసుపై సూర్యకిరణాలు పడేలా చేసి కాసేపు ఉంచి ఆ నీటిని. ఇంతకు ముందు ఎరుపురంగు సిలోఫిన్ కాయితంలో ఉంచిన నీటిని రెంటినీ

కల్పి త్రాగినచో జలుబు-దగ్గు-గ్యాస్ వంటి రోగములు నివారణ అవగలవు.

అలాగే మనలో 'నీలం' రంగు కిరణాలు లోపించినచో నోటిపూత ఏర్పడుతుంది. ఎముకలకు సంబంధించిన టి.బి. - టి.బి. టాన్సిల్స్, ఫ్లూ, టైఫాయిడ్ వంటివి కలుగుతాయి. అంతేగాక ఈ నీలిరంగు కిరణాలు పశువులలో లోపిస్తే వాటికనేక రోగాలు సంభవిస్తాయి. అంతేగాకుండా పంట పొలాల్లో చీడపీడలు ఈ నీలి రంగు కిరణాల లోపమేనని తెలుసుకోవాలి. గర్భవతులు ఈ నీలిరంగు కిరణాలను ఎక్కువగా ఉపయోగించుకోవాలి. విషకీటకాల కాటుకు ఈ కిరణాలు బాగా పనిచేస్తాయి. యాంటీ సెప్టిక్‌గా కూడా పనిచేస్తుంది. తలకు, గొంతుకు, నోటికి సంబంధించిన అనేక సమస్యలు నివారణ చేస్తుంది. తరచు యిళ్లలో కలహాలు సంభవిస్తుంటే ఈ నీలిరంగు తెరలను (డోర్ కర్టెన్లుగా) వాడడం మంచిది. నీలము లక్ష్యాన్ని తెలియచేస్తుంది. అతి ఉచ్ఛమైన స్థితినిస్తుంది. అనంతానికి నిర్వచనం ఈ నీలం. వివరించలేనిదాన్ని సూచించడానికి ఈ రంగు వాడతారు. రాముడు, కృష్ణుడు వంటి భగవచ్చిత్రాలను నీలిరంగులోనే చిత్రీకరిస్తారు. మహాత్ముల ప్రవచనాలలో మనకు తెలుపుతున్న విషయాలు వింటూ మనం అవగాహన చేసుకోలేక పోతున్నపుడు, మనకు అయోమయ పరిస్థితులు ఏర్పడ్డపుడు, మన మనస్సు అగమ్యగోచరమైనపుడు మన చుట్టూరా నీలిరంగు ఆరా ఏర్పడుతుంది. ఈ నీలి రంగు నించే ఎరుపు, పసుపు రంగులుద్భవించాయి. అనంతాకాశము నీలం రంగులో ఉండటం మనం గమనిస్తాము. అనంతసాగరం కూడా నీలమే. అట్టి నీలమేఘశ్యాముడు అనంతుడు. శాంతమునకు ప్రతీక ఈ నీలివర్ణము. మనసు వికలంగా ఉన్నపుడు దిగులుగా, బెంగగా, బాధగా ఉన్నపుడు ఈ నీలిరంగును ఓ సారి



చూస్తే చాలు మంచి ఫలితం కనిపిస్తుంది. యిళ్ళలో చిన్నపిల్లలు బాగా అల్లరి చేస్తున్నపుడు చేతికందిన వస్తువుల్ని విరగ్గొట్టడం, పగలగొట్టడం వంటి తుంటరి పనుల్ని అరికట్టాలంటే ఆ పిల్లల యొక్క వరినరాల్లో ఎరువురంగు తొలగించి నీలి రంగు ఎక్కువగా ప్రతిబింబించేలా చేస్తేచాలు. ఆశ్చర్యపరచేటంత మార్పు కనిపిస్తుంది. సదాలోచనలు కలుగజేసే ఈ నీలిరంగు కిరణాలను మనిళ్ళలో విరివిగా వాడుకోవడం మంచిది.

ఈ ఎరుపు, పసుపు, నీలము మూడు రంగులను ఉపయోగించుకునే నేడు రంగుల సినిమాల్లో తెరపై కోట్ల కొలది రంగులను సృష్టిస్తున్నారు. ఈ విషయం మనలో చాలామందికి తెలియదు. సమస్త రంగులకు మూలమివే.

ఓ నీలంరంగు సిలోఫిన్ కాగితాన్ని తీసుకొని మామూలు మంచి నీటిపై ఉంచి సూర్యకిరణాలు పడేలా కొంచెంసేపు ఉంచి తర్వాత తీసివేసి ఆ నీటిని ప్రక్కన ఉంచుకోవాలి ! తర్వాత ఎరుపురంగు సిలోఫిన్ పేపరును వేరొక మంచినీటి గ్లాసుపై ఉంచి సూర్యకిరణాలు పడేలా చేసి కాసేపు ఆగి ఆ నీటిని తీసుకొని రెండు గ్లాసుల నీటిని (అనగా నీలం రంగు సిలోఫిన్ కాయితాన్ని ఉంచిన నీటిని - ఎరుపురంగు సిలోఫిన్ కాయితాన్ని ఉంచిన నీటిని, రెంటిని కల్పి తాగుతూ ఉండాలి అలా చేస్తే క్రమంగా టి.బి., బోన్ టి.బి., ఫ్లూ వంటి వ్యాధులు నివారణమవుతాయి. అంతేగాక అతి చెమట నివారించబడుతుంది కూడా.

అట్లే మన శరీరంలో ఆకుపచ్చరంగు లోపించడం వల్ల వాంతులు, రక్తవిరేచనాలు, మడిమల నొప్పులు మొదలైనవి కలుగుతాయి. ఆకుపచ్చరంగు జీవనీయ శక్తిని పెంపొందిస్తుంది.

పనియందు ఆసక్తి లేకపోయినా, నీరసం, నిస్సత్తువగా ఉన్నా చక్కటి ఆకుపచ్చ రంగును కాసేపు చూస్తే చాలు. మంచి ప్రయోజనము కలుగుతుంది. పెరుగుదలలేని పిల్లలో ఈ రంగు లోపించినదని తెలుసుకోవాలి. వ్యాపారాభివృద్ధి కాక్షించేవారు ఈ రంగును తగిన విధంగా వాడితే వ్యాపారాభివృద్ధి దినదినము ఆశ్చర్యపరచే విధంగా తృప్తికరంగా ఉంటుంది.

ఒక ఆకుపచ్చ రంగు సిలోఫిన్ కాగితాన్ని తీసుకొని గాజు గ్లాసుతో మంచినీటిని తీసుకొని దానిపై ఉంచి సూర్యకిరణాలు పడేలా చేయాలి కొద్ది సేపయ్యాక తీసివేసి పక్కన ఉంచుకోవాలి.

అదేవిధంగా పసుపురంగు సిలోఫిన్ కాయితాన్ని మామూలు మంచి నీటిగ్లాసుపై కాసేపు ఉంచి సూర్యకిరణాలు పడేలాచేసి తీసేసి యీ రెండు గ్లాసులలోని నీటిని కలిపి తాగాలి. యీ పసుపు, ఆకు పచ్చరంగులు కల్పిన నీటిని తాగినచో మొటిమలు, విరేచనాలు తగ్గుతాయి. అదేవిధంగా ఆకుపచ్చ నీలము రంగులు కల్పిన నీటితో మలేరియా సైతము అరికట్టబడుతుంది. ఆకుపచ్చతో కాషాయరంగు కల్పిన నీటితో మంగు (Stain on face), పొడిదగ్గు తగ్గుతాయి. ఎరుపుతో కల్పిన ఆకుపచ్చ నీటిని త్రాగితే ఎంతో కాలంగా ఉన్న తలనొప్పి తగ్గుతుంది. మంచి బలము, ధైర్యసాహసాలు, అవసరానికి తగిన ఆవేశము ఇచ్చి పిల్లల అల్లరిని తగ్గిస్తుంది.

అదేవిధంగా కాషాయరంగు మంచి జ్ఞాపకశక్తినిస్తుంది. నలుపు రంగుకు దోమలు విపరీతంగా ఆకర్షించబడతాయి. కాషాయ రంగుతో దోమలు చికాకుపడి ఆ రంగున్నచోట లేకుండా దూరంగా వెళ్ళిపోతాయి. కాషాయరంగు బల్బ్ వెలిగించుకొంటే దోమల బెడదుండదు. అలాగే రంగుల్లో కెల్లా చక్రవర్తిలాంటి వర్ణము



mission RR

నెమలిపింఛం రంగు. యీ రంగు మనకొసగే శక్తి ఫలితాలు ఎన్నియున్ని అని చెప్పలేక గీతాచార్యుడైన జగద్గురువే నెత్తిమీద పెట్టుకు తిరిగాడు. ఆ రంగును (ఆకుపచ్చ - నీలములతో) తయారు చేసుకొని ఇళ్ళలో నిత్యమూ చూస్తుంటేచాలు. కాషాయరంగు అతి తెలివితేటలు, అతి నిష్క్రియతను నివారిస్తుంది. జ్ఞానముండి ఆచరణలేని స్థితిని సరిజేస్తుంది. పిల్లలకు చదువుకోవాలని తెలుసు కానీ చదువుకోలేక పోతున్నారు. అటువంటప్పుడు ఈ రంగు బ్రహ్మాండంగా పనిచేస్తుంది. విద్యార్థులకీరంగు తరచు కనపడేలా ఉంచినచో మంచి ఉన్నత స్థితికి తీసుకు వెళ్ళగలదు. ముఖ్యంగా సూర్యోదయ సమయమందు ఈ రంగు గలిగిన శక్తిధారలు భూమి మీదకు విరివిగా ప్రవహిస్తుంటాయి. అందుకే ఆ సమయానికి (బ్రహ్మీముహూర్తంలో) నిద్రలేచి కాషాయ రంగు కిరణాల్ని చక్కగా ఆస్వాదించాలి. ఇక్కడ ఓ విషయాన్ని అర్థం చేసుకోవలసి ఉంటుంది. సూర్యోదయ సమయంలో వాతావరణంలో యీ కాషాయరంగు కిరణాలు పుష్కలంగా ఉంటాయి. ఆ సమయంలో మనమున్న గది పడమరవైపు తిరిగి ఉన్నా, మరెలా ఉన్నా ఫరవాలేదు. సూర్యకిరణాలు సర్వత్రా వ్యాపిస్తాయి. ఆఖరికి సెల్లార్‌లో అండర్‌గ్రౌండ్‌లో ఉన్నా సూర్యకిరణాలు ఖచ్చితంగా మన చుట్టూ ప్రవహిస్తూనే ఉంటాయి. ఎటొచ్చీ ఆ అద్భుత మైనటువంటి కిరణాల్ని మనం ధారణ చేస్తున్నామనే భావన అత్యంత ప్రధానమైనది. "నా చుట్టూ విపరీతంగా ప్రవహిస్తోన్న కాషాయరంగు శక్తిధారలను నేను నా శరీరములో ధారణ చేయుచున్నాను" అనే భావన అత్యద్భుత ఫలితాన్నిస్తుంది. ఈ కాషాయ వర్ణాన్ని పుష్కలంగా మనం ధారణ చేయాలనే ఉద్దేశ్యంతోనే మనకు 'సంధ్యావందనం' విధించారు మన ప్రాచీన ఋషులు. అదీ మర్చిపోయాం. దాంతో ఈ విచారాలన్నీ మొదలయ్యాయి.

కాషాయరంగు సిలోఫిన్ పేపరుతో గ్లాసులోని మంచినీటిని కాషాయరంగుతో నింపి (పైన చేసినట్లుగానే) అందులో నీలము రంగు పైమాదిరిగా కిరణాల్ని నింపిన నీటిని తాగినచో మంచి జ్ఞానాన్ని ఇస్తుంది.

యజ్ఞోవతి వైద్యవిధానాన్నందించిన గురుదేవులు యజ్ఞానంతరము యజ్ఞభస్మముతో అనగా సూర్యుని ఏడు రంగుల కలయికతో ఏర్పడ్డ భస్మాన్ని ఉపయోగించమన్నారు. గచ్ఛకాయరంగులోని సమస్త మూలికలు కల్పిన పదార్థాన్ని భస్మము చేయగా వచ్చిన అమోఘమైన ఔషధాన్ని వాడి ఎన్నో దీర్ఘకాలిక వ్యాధుల్ని సైతం ఆశ్చర్యకరరీతిలో నివారించుకొనగలము. ఆయుర్వేద వైద్య విధానంలో దీనినే పేర్కొంటూ "ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్" అన్నారు.

సంకల్పము అంటే చక్కగ ఊహించడం. ఊహ. ఊహించడం మానెయ్యండని మనం పిల్లల్ని కోప్పడతుంటాం. అది సరియైనది కాదు. చక్కగా ఊహించడం నేర్పాలి. భావన వారికి బాగా నేర్పాలి. చక్కటి భావన (ఊహ) జరిగి తీరుతుంది. అందుకే ఋషులు ఈ సూత్రాన్ని అందించారు. అధ్యాత్మికతకు ప్రాణం వంటిది. 'యద్భావం తద్భవతి' యీ సూత్రము అసామాన్యమైన శక్తి గలది. దీనిని నిరంతరం వినియోగించుకొంటే మన సాధనలు-తపస్సులు విపరీత వేగాన్ని పుంజుకుంటాయి.

ఉదాహరణకు ఒక అడుగు వెడల్పున్నటువంటి ఓ చెక్కను ఇక్కడ పెట్టామనుకుందాం. అది ఓ 10, 15 అడుగుల పొడవుందనుకొందాం. ఈ అడుగు వెడల్పు చెక్కపై నడవండి అంటే పిల్లలైన చెక చెక నడిచేస్తారు కదా ! మరి యిప్పుడు ఆ అడుగు వెడల్పు - 15 అడుగుల పొడవు ఉన్న చెక్కను ఓ 20 అడుగుల



ఎత్తులో కదలకుండ ఉంచి యిప్పుడు నడవమంటే మనలో ఎంతమంది నడుస్తారు ఆ చెక్కమీద ? "అమ్మో గాలికితూలి పడిపోతామేమో" ఇలా భయం భయంగా ఊహిస్తాం ! అంతేగదా మరి సర్కస్‌వాడు నడిచేస్తాడు-పిల్లలచేత నడిపించేస్తాడు- ఇంకా మాట్లాడితే ఆ చెక్కమీద సైకిల్ తొక్కమన్నా తొక్కుతాడు. ఎందుచేత అలాగ ? అంటే అతను చక్కగా ఊహించాడు. కొంత ప్రయత్న పూర్వకంగా, సాధనాపరంగా ఊహించుకొని అలా తేలికగా ఆ పని చేయగలిగాడు అంతకన్నా వేరేది లేదు. ఇప్పుడు ఈ సూర్యకిరణాల్ని చక్కటి భావనతో మంచి ఊహతో మనలోకి ధారణ చేసుకోగలగాలి. మన శరీరంలో చర్మంమీద సుమారు 3 కోట్ల 50 లక్షల సూక్ష్మరంధ్రాలు ఉన్నాయి. మనం కేవలం నాసికా రంధ్రాల ద్వారా మాత్రమే కాక ఈ రోమ కూపముల ద్వారా కూడా శ్వాసిస్తాం. అలాగే ఈ సూర్యుణ్ణించి ప్రవహిస్తోన్న 'ఎరుపు రంగు లేదా మనక్కావలసిన రంగు శక్తిధారల్ని మనలోకి పీల్చుకొంటున్నాము' అనే భావన - ఊహ అత్యంత ప్రభావవంతంగా ఉంటుంది. దీనినే ఋషి ప్రభాకర్‌జీ S.S.Y. తరగతుల్లో "సమాజం ఎలా ఉంటే మీకు ఇష్టమో వ్రాయండి." అన్నారు. ఊహించి వ్రాయించేవారు. ఆ ఊహ ఎంతో శక్తివంతమైనదని గ్రహించాలి. మనం మామూలు దైనందిన కార్యక్రమాల్లో ప్రతి పనికీ చక్కటి వూహ చేసుకొంటూనే ఉంటాము. కానీ పెద్దగా గమనికలో ఉండం అంతే.

మనం అనేక జన్మలనించీ రకరకాల సాధనలు చేస్తున్నాం. ఈ రామాయణ, భారత, భాగవతమనే గ్రంథాల్ని ఈ జన్మలోనే కాదు అనేక జన్మల నుంచీ చదువుతున్నాం. అలాగే ఈ భగవద్గీత ఈ గాయత్రీ మంత్రజపము కూడా. ఈ జన్మలో మొదలు పెట్టినవి కావు. జగద్గురువు భగవద్గీత ద్వారా 700 శ్లోకాలలో చెప్పింది ఆ సూర్యకిరణ

విజ్ఞానమేననీ వేరేదీ కాదనీ మనలో ఎందరికి తెలుసు ? భగవద్గీత శ్లోకాలు కంఠోపాఠంగా మక్కికి మక్కి టీకా తాత్పర్యాలతో సహా అప్పజెప్పగలిగిన వాళ్ళున్నారు. ఆ రామాయణం సూర్యవంశపు రాజుల చరిత్రేననీ, అందులోగూడా సూర్యకిరణ విజ్ఞానమే పుష్కలంగా ఉందనీ అందులో మన శరీరగతమైన ఎన్నో రహస్యాలు నిక్షిప్తం చేయబడి ఉన్నాయనీ ఎంతమంది 'పండితుల'కు తెలుసు ? భారత కథ అన్నదమ్ముల మధ్య జరిగిన ఇరువర్గాలకు చెందిన కథ, అందులో మన శరీరంలోని పంచకోశముల యొక్క జాగరణా విధానం సవివరంగా వివరించబడి ఉందని ఎందరికి తెలుసు ? వేదాలలో గోవుకు సంబంధించిన శబ్దము ఏ సందర్భంలో, ఎక్కడ, ఎలా వచ్చినా అది సూర్యకిరణాలనే సూచిస్తుంది. ఆ గోపాలుడైన అనంతుడు సమస్త విజ్ఞానాన్నీ తన ఆధీనం చేసుకొని ముఖ్యంగా సూర్యకిరణ విజ్ఞానాన్ని మనకందించాలని పడ్డ తపన అర్థం చేసుకున్నవారము ఎందర మున్నాము ? భాగవత కథ ద్వారా సూర్యకిరణ ప్రభావాన్ని తెలుసుకుని ఆ రహస్య కిరణాలనుపయోగించుకొని మన జీవితాల్ని ఎలా తీర్చిదిద్దుకోవాలో అభివర్ణింపబడినదని మనలో చాలామందికి తెలియదు.

అనేక జన్మలనుంచీ చదువుతున్నవీ, వింటున్నవీ, వల్లెవేస్తున్నవీ కావటం చేత నోటికి రావడం ఏమంత చెప్పుకోదగ్గది కాదేమో ! ఓ పిల్లవాడు ఓ రాత్రి పుస్తకము ముందేసుకొని 'కాంతి' (The Light) అనే పాఠం చదువుతున్నాడు. చదువుతుండగా మధ్యలో కరెంటు పోయింది. చీకట్లో కూర్చున్న అతని ముందున్న పుస్తకంలోంచి ఏ విధమైన కాంతీ రావడం లేదు. కాంతిని గురించినటువంటి విషయాలు, విశేషాలు ఆ పుస్తకంలో ఉన్నాయే తప్ప 'కాంతి' ఉండదు కదా ! అలాగే సంస్కృత శ్లోకాలలో వివరించబడ్డ సూర్యకిరణ విజ్ఞానమే



వేదము. గ్రంథాలలో సూర్యకిరణాలను వెతుక్కోకూడదు. ఈ ప్రకృతిలో సర్వత్రా వ్యాపించి ఉన్నదే వేదము. స్వరయుక్తంగా ఏ శ్రీసూక్తమో, పురుషసూక్తమో, మంత్ర పుష్పమో మరోటో చక్కగా వల్లించి వేద విదులమను కోకూడదు. వేదములనంతములు. ఈ పుస్తకము - ఈ కలము - ఈ కాగితము - చదువుతున్న మనము, మన ఒంటి మీద దుస్తులు, సమస్త ఆభరణాలు, మన చుట్టూ ఉన్న వస్తువులు, కాలికింద యిసుక రేణువులతో సహా గ్రహ నక్షత్రాలు సమస్తమూ సూర్యకిరణాలే. సూర్యకిరణ నిర్మితాలే. ఒక్క మానవుడే కాకుండా సమస్త ప్రాణికోటి కూడా ఇది పదే పదే గుర్తుంచుకోవలసిన అంశము. యిలా కేవలం నోటితో వల్లిస్తే సరిపోదు. ప్రతి కణమునందు, ప్రతి ప్రాణియందూ సూర్యకిరణాలను దర్శించ గలగాలి. అందుకే భారతీయ ఆధ్యాత్మికతను 'దర్శనము' అన్నారు.

ఉదాహరణకు బడికెళ్ళే పిల్లలకు మనం చెవులకు, వాటికీ బంగారు నగల బదులు గిల్టు వాటినుపయోగిస్తుంటాం. ఓ పాప చెవి పోగో లేక చెవి కాడో, కమ్మీనో ఏ ఆటల్లోనో జారి పడిపోయిందను కుందాం. గిల్టుదైతే పోతేపోయిందిలెమ్మని ఆ పాపే చెప్పేస్తుంది వాళ్ళమ్మతో. అదే చెవికమ్మీ బంగారందైతే ఇంట్లో ఉన్న నలుగురం కల్సి ఆ పిల్ల ఎక్కడెక్కడ ఆడిందో అక్కడక్కడల్లా వెళ్ళి వెతికివస్తాం. ఎందుకుట ? చెవి కమ్మేగా పోయింది. పోతేపోయిందిలెమ్మని ఊరుకోగలమా ? అంటే మనం చెవికమ్మీని చూడటంలేదు. చెవికమ్మీ రూపంలో ఉన్న బంగారాన్ని చూస్తున్నాం. అలాగే అది పుస్తకమో, కుర్చీనో, కుక్కపిల్లో ఏదైనా కానివ్వండి అది సూర్యకిరణాలతోనే తయారు చేయబడిందని అనిపించాలి.

సూర్యుడు కేవలం ప్రాణదాతయేకాదు. మనం ఏ విధంగా జీవించాలో నేర్పే గురువు కూడా. సౌరమండలం మీద, దానికి సంబంధించిన గ్రహనక్షత్రాల మీద, వాటి గతి విధుల మీద మనం

ఓ సారి దృష్టి సారిస్తే విశ్వం యొక్క విశాలత్వం అర్థమవుతుంది. అంతేగాక దాన్ని నిర్మించినటువంటి ఆ మహానిర్మాత యొక్క గొప్పదనం కూడా తెలుస్తుంది. దాంతో మనం అసలు ఏ విధంగా జీవించాలో కూడా అవగతమౌతుంది.

గ్రహాలు, ఉపగ్రహాలు అంతరిక్షంలో వాటి వాటి కక్ష్యలలో రుగుతుంటాయి. మనుష్యుల్లా కాదవి. వాటి వాటి వ్యక్తిగత జీవనం యొక్క సువ్యవస్థిత, ఆలోచన, నియమపాలన, క్రమబద్ధత టన్నింటినీ పాటిస్తూ పరిభ్రమిస్తుంటాయి. కానీ మనిషి మాత్రం మరితనంతో క్రమశిక్షణ లేకుండా ప్రవర్తించడం ఆ జగన్నిర్మాతయైన పరమేశ్వరుని ఇచ్ఛను ఉల్లంఘించినట్లే అవుతుంది. అంతరిక్షంలో కూడా కొన్ని క్షుద్ర గ్రహ కీటకాలు (Asteroids) తిరుగుతుంటాయి. అవి అప్పుడప్పుడు వాటి గతి విధులను ఉల్లంఘిస్తుంటాయి. ఆయా సమయాల్లో అవి తమ అస్తిత్వాన్ని కోల్పోతుంటాయి 'నీవు క్రమశిక్షణగా ఉండడం సమాజంకోసం కాదు. నీకోసమే లేకపోతే గల్లంతైపోతావు' అన్నాడో మహాత్ముడు. మనం కూడా క్రమబద్ధత ఉల్లంఘిస్తే దండన అనుభవించాల్సి ఉంటుంది. మనం మన పరిధిలో క్రమశిక్షణతో ప్రవర్తించడమే కాకుండా సంఘము, సమాజము అనే కేంద్ర బిందువు పట్ల కూడా మన ప్రవర్తనను సవ్యంగా ఉంచుకొంటూ ఉండాలి. సూర్యుని చుట్టూ గ్రహ నక్షత్రాలు ఎలాగయితే గతి తప్పకుండా తిరుగుతుంటాయో సమాజం పట్లకూడా మనం మన కర్తవ్యాన్నీ, బాధ్యతను గుర్తుంచుకొని చురుకుగా, మెలకువగా ఉంటుండాలి. సౌరమండలంలోని గ్రహాలన్నీ సూర్యుని వద్ద నుంచి నిరంతరం ప్రయోజనాన్ని పొందుతున్నాయి. అలా పొందకపోతే అవి మృతస్థితికి చేరుకొంటాయి. అదేవిధంగా సమాజాన్నుంచి మనం పొందడం ఆగిపోతే మనిషి గతీ అంతే. మనుగడే స్థంభించిపోతుంది.



*ఈ సుఖము - సదుపాయములు - ఐశ్వర్యములు భగవంతుడు మనకిచ్చింది. మనమూ మన పిల్లలము సుఖపడేందుకు, దీన్ని అనుభవించుటకు మాత్రమే గాదు. సమాజం నుంచి మనం పొందిన దానికి బదులుగా దాని యొక్క ఋణాన్ని తీర్చడానికి కూడ ఉద్దేశింపబడినదని గుర్తుంచుకోవాలి.* ఒక సమాజము యొక్క లేక రాష్ట్రము యొక్క ఉనికి, సౌభాగ్యమునకు ఆధారభూతమైన ఆశ్రమాలు-పీఠములు మొదలైన ధార్మికక్షేత్రముల కొరకు మనం కొంత ద్రవ్యాన్ని యివ్వవలసి ఉంటుంది. ఇవిమనం పూర్తిగా మర్చిపోయిన అతి ప్రధానాంశము.

ఓసారి మనం మహాత్ముల పలుకులలోని శుభప్రదమైన విశేషాల్ని పరిశీలిద్దాం. యీ సమయము కొన్ని కోట్లకోట్ల సంవత్సరాల తర్వాత వచ్చినటువంటిది. ఆ సూర్యుని యొక్క విశేష రేఖలు-అమృత కిరణ ధారలు మన పృథ్విపై వెల్లువలా కురుస్తున్నాయి. మనం వాటిని పట్టించుకోకపోతే మనంత దురదృష్టవంతులిక ఉండబోరు. ఆ శక్తిధారలు నేలపాలైపోతాయి. ఆ సూర్యుని యొక్క విశేషదృష్టి ననుసరించి మనం మన మానసిక స్థితి మార్చుకొని మహాకాల చక్రవర్తి యొక్క పదవ అవతార ప్రకటీకరణ సందర్భంగా జరుగుతోన్న, జరగబోతున్న ఎన్నో మహాద్భుతాలలో భాగం పంచుకోవడానికి ప్రయత్నించాలి ! నేడు ఎంతో అపురూపమైన మంగళప్రద వాతావరణం మనచుట్టూరా వ్యాపించి ఉన్నది. ఆనాడు క్రీస్తు తన దగ్గరనున్న కొద్దిపాటి రొట్టెలనూ వాటిని వేలాది మందికి పంచి పెట్టినప్పటిలాంటి వాతావరణం మనందరి చుట్టూ బ్రహ్మాండంగా ఏర్పడి ఉందని తెల్సుకోవాలి ! అంతటి అత్యంత అరుదైన దైవీయ వాతావరణంలో మనమంతా విహరిస్తున్నామనీ, ఇది మామూలుగా మన తాతలు - తండ్రులు - ముత్తాతలు జీవించి ఉన్నప్పటిలాంటి సమయం కాదని మనకు స్పష్టంగా అర్థమవ్వాలి.

అయినా యీకాలము మనకోసం రాలేదు. ఈ సౌకర్యవంతమైన, విలాసవంతమైన జీవితాన్ని గడపగలిగే అనుకూల వాతావరణం మనల్ని, మన సుఖాల్ని దృష్టిలో ఉంచుకొని ప్రసాదించబడినది కాదు. మనకున్న నేటి అనేక రకాలైన ఆధునిక గృహోపకరణాలు, ప్రచారసాధనాలు, రవాణా సదుపాయాలు, సమస్త వనరులు, మనకందించబడిన యావత్ సుఖసామగ్రి ప్రకృతి మనకెందుకు అందజేసిందో అర్థం చేసుకోడానికి ప్రయత్నించాల్సిన సమయమాసన్నమైనది. మన పని వత్తిడి తగ్గించుకొని, త్వరత్వరగా పన్లు ముగించుకొని టి.వి. ల వంటి వాటి ముందు కూర్చొని సోమరుల వలె, రోగగ్రస్తుల వలె తీర్చిదిద్దుటకు ఎంత మాత్రముకాదు "నాయనలారా! మీకివ్వబడిన సమస్త వనరులు, సకల వసతులు చక్కగా తెల్సికొని వినియోగించుకొనండి ! తప్పులేదు. అట్లు వినియోగించుకొని త్వరత్వరగా మీ పనులు, మీ వ్యక్తిగత బాధ్యతలు పూర్తి చేసుకొని యీ విశేష కాలములో ఋషిప్రణాళికలో భాగం పంచుకొంటు రాబోయే రోజులలో ఓ అత్యద్భుత మూహూర్తంలో సాక్షాత్తూ మహాకాల చక్రవర్తి సింహాసనాన్ని సామ్రాజ్యాన్ని అధిష్ఠించబోతున్నాడు. అట్టి మహాకాల స్వరూపుడైన జగద్గురునకు, ఆయనకు అవసరమైన పనులు నిర్వర్తించుట కొరకు మీ సమయాన్ని వినియోగించండి నాయనలారా ! మీకు ఆ మహాకాలుడొసగిన ఇరవైనాలుగు గంటల్లో మీ మీ వ్యక్తిగత బాధ్యతలు ముగించుకొనేందుకు సమయము పోగా మిగిలిన సమయంలో కొంత ఆ మహాకాలునికే – ఆ జగద్గురునికే దానమివ్వండి ! సమయదానం చేయండి ! అదృష్ట వంతులైన బిడ్డలారా! అంటూ ఏనాడో శ్రీరామ శర్మ ఆచార్య మనల్ని ఎంతో ప్రాథేయ పూర్వకంగా అర్థించారు. నేటినుంచైనా మనం వారాశించినట్లు మన సమయాన్ని కొంత వారికివ్వడానికి ప్రయత్నిద్దాము. ఉత్సాహవంతులు



ఉత్తరం ద్వారా తెలియజేయండి. తెనాలి-సమర్థ సద్గురు వేదపీఠమునకు మీ అభిప్రాయముతో కూడిన సమ్మతిని వ్రాయండి.

అన్యోన్యాశ్రయ ప్రక్రియయే సౌరమండలం యొక్క స్థిరత్వానికి వెన్నెముక. అది విరిగిపోతే యీ సుందర సౌరపరివారం తన అస్థిత్వాన్నే కోల్పేయే ప్రమాదముంది. అందుచేత మనం అందరి యొక్క సౌభాగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని జీవించాలి.

50, 55 ఏళ్ళ వయస్సున్న రావుగారు ఏదో పనిమీద బజారు వెళ్ళి తిరిగి ఇంటికొచ్చారు. ఇంట్లోకి అడుగుపెట్టగానే మనుమలు, మనుమరాళ్ళు ఇల్లంతా ఆగంచేస్తున్నారట. సహజంగా శాంత స్వరూపుడవటం చేత పోనీలెమ్మని మౌనంగా తన గదిలోకెళ్ళాడు. అక్కడ తన పుస్తకాల ర్యాక్‌లోని పుస్తకాలన్నీ చిందర వందరగా పడేసి ఉన్నాయి. ఓ పుస్తకం క్రిందపడేసి ఉన్నది. ఆదుర్దాగా దాన్ని అందుకొని పేజీలు తిప్పిచూశాడు. అతనికి అక్కడ ఏదో కనబడలేదు. కలవరపడుతూ గదిలో నేలపై చూశాడు. క్రింద పడ్డదాన్ని ఎంతో ఆతృతతో చేతిలోకి తీసుకున్నాడు. చేతు లొణికాయి. పిల్లలనుద్దేశించి 'ఎవరిది యిలా క్రిందపారేశారు' రంకెలా అరిచాడు. పిల్లలు భయభ్రాంతులయ్యారు. కుక్కినపేనుల్లా నక్కినక్కి కూర్చున్నారు. తాతగారి కోపం మునుపెన్నడూ ఎరుగరు. బిక్కమొహాలతో బిక్కుబిక్కుమంటూ అక్కడ్నించి తప్పుకొన్నారొకరొకరు మెల్లిగా. యింతకీ రావుగారి చేతిలో ఉన్నదేమిటి ? ఎందుకంతగా కోప్పడ్డారు ? ఎప్పుడో 20, 25 సం॥ క్రితం ప్రియురాలు ఇచ్చిన కానుక అది. ఓ విదేశీ గులాబి పువ్వు. దాన్ని అతను ఓ పెద్దబైండింగు పుస్తకంలో దాచుకొని అపురూపంగా చూసుకొంటున్నాడు. అది యిన్ని సంవత్సరాలలో ఎండిపోయి, శిథిలమయ్యే స్థితికొచ్చింది. అసలా పువ్వు ఇచ్చిన అమ్మాయి జీవించివుందో లేదో మనకే కాదు ఆయనకీ తెలీదు.

పెళ్ళిచేసుకొందో లేదో ఆమె ఎలా జీవిస్తోందో తెలీదు. ఆమె కిష్టమైన పువ్వు అలా పాడయ్యేసరికి మనసు కష్టపెట్టుకొన్నాడు. బాధ పడ్డాడు అంతేగదా జరిగింది. (యీ సంఘటన ఏదో సినిమాలోది. ఉదాహరణకు తీసికోవటం జరిగింది.)

మరి భగవంతుని సృష్టి కదా యిదంతా ! ఎంతో యిష్టంగా ప్రీతితో సృష్టించుకొన్నాడు యీ ప్రాణుల్ని, జీవుల్ని. వీటికి మనం అంటే తోటి జీవులకు హానిచేస్తే ముందు బాధపడేవాడు ఆ సృష్టి కర్తయే కదా ! ఎవరికి అపకారం చేసినా, ఎవరిపట్ల మనం హాని తలపెట్టినా ఆ భగవంతుని ఆగ్రహానికి గురౌతాం. అందుకే E.K. గారు 'మెకానిక్ షెడ్డులో ఉన్న రెంచీలు, మేకులు, రేకులు, బోల్టులు వంటి వాటిలో ఏ ఒక్కటీ పనికిరాదని అవతల పారెయ్యము. ఎందుకు ? 'ఇదెందుకు చిన్న స్క్రూనే గదా !' అనుకొంటే దాని అవసరం వచ్చినపుడు అది అక్కడ కనిపించకపోతే మొత్తం వ్యవస్థ (మొత్తం పని) దెబ్బతింటుంది. ఏది ఎప్పుడు, ఎక్కడ ఉపయోగించుకోవాలో ఎలా బిగించాలో, ఎలా వాడాలో నిర్మిస్తోన్న నిర్మాతకు చక్కగా తెలుసు. విడిగా వినోదం చూద్దామని వచ్చిన మనకెలా తెలుస్తుంది. 'అది ఎందుకు ? ఇది ఎందుకుయివన్నీ అనవసరం కదా !' అనిపిస్తుంది." అన్నారు. నేడు మనలో అనేకమంది యీ పెరిగిపోతున్న జనసమర్ధాన్ని, జనాభాని రకరకాల క్రిమికీటకాల్ని గురించి అసహనం ప్రదర్శిస్తూ 'ఏదో ఒక విపరీతం జరిగి యీ జనాభా తగ్గిపోవాలండీ ! జన నష్టం జరగాలండీ !' అని చెప్పుకొంటూ ఉంటారు. అది సరియైనది కాదు. యీ సమయంలో ఎందుకిలా యీ జనాభా పెరిగిపోతోందో మనకేం తెలుసు ? దీని యొక్క విశేష ప్రయోజనమో మరోటో మన మేమి ఊహించగలం ? అలా నశింపు జరగాలని మనంగా కోరుకోడంగాని, మరే విధమైన అమంగళ వచనాలు గాని పలుకరాదు, తలచరాదు.



అది జగన్నిర్మాత యొక్క బాధ్యత. ఆ సృష్టికర్త ఏమి చేయదల్చాడో మనకేల ?

సరైన అవగాహన, జ్ఞానము లేకపోవడంచేత మనం చేసే పిచ్చి పనులకు జ్ఞానులైన, సమర్ధవంతులైన దివ్యాత్మల పనులకు ఆటంకము కల్గించే వారమౌతామని మరువరాదు. ఓ తల్లి పిల్లాడితో అంటుందట. "నాయనా ! అవతల చాలా పనులున్నాయి. నీవు యిలా వంటింట్లో నా పనులకు అడ్డంరాకు ! నీవు చేసే సహాయానికన్నా కూడా అజ్ఞానంతో ఉన్న నీవల్ల నాకు ఇబ్బందే ఎక్కువరా తండ్రీ ! నీవు ముందు నేర్చుకో-తెల్సుకో ! అప్పుడు నీవు నాకు ఉపయోగపడుదువు. అంతవరకూ ఆగరా నాయనా !" అంటుంటుంది కదా సహజంగా !

అందుచేత మనం అందరి సౌభాగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని జీవించాలి తప్ప క్షుద్ర కీటకాలలా జీవించరాదు. ఇతర గ్రహాలు గోళాలలో లేని సాధనా సంపత్తి మన గ్రహంపై ఉన్నందుకు మన అదృష్టానికి మనమే గర్వపడుతూ యీ విశేష సమయాన్ని సద్వినియోగ పరచుకోవాలి ! అందరి సౌభాగ్యానికీ సంబంధించిన బాధ్యత మనందరి మీద ఉన్నది. మనల్ని సృష్టించిన పరమాత్మయొక్క వాంఛ నెరవేరాలంటే మనం మనబాధ్యత నెరిగి నడుచుకోవాల్సిన పరిస్థితులేర్పడ్డాయి. కాలచక్ర భ్రమణంలో భరత జాతి తన బాధ్యతను స్వీకరించాల్సిన సమయమాసన్నమైనది. ఇదివరకు ఇలాంటి సమయము రాలేదు. నీ కోసం నా కోసము కూడా యీ సమయం రాలేదు. అంటూ తెలియచేశారు గురుదేవులు బాధ్యత గుర్తుచేస్తూ.

*ఓ విషయం మనల్ని కాస్త కంగారు పెట్టినా వినటానికి కొంచెం గందరగోళంగా అనిపించినా గురువులిలా తెలియచేస్తున్నారు. గతంలో*

*భారతదేశాన్ని విదేశీయులు కొల్లగొట్టడంలో గురువుల పాత్ర కూడా ఉన్నది. వారు కావాలనే 5000 సం॥రాల బట్టీ అంతే శ్రీకృష్ణ నిర్యాణం నుంచీ ఈనాటి వరకు భారతదేశాన్ని అంధకారంలో ఉంచారు. ఇది వినటానికి కొంచెం యిబ్బందిగా ఉన్నప్పటికీ అక్షరసత్యము. పరమ యదార్థము. ఈ 24 కోట్ల సంవత్సరాల తర్వాత ఏర్పడ్డటువంటి ఈ విశేష కాలములో గురువులకు సహాయపడడం, సహకరించడం నిజంగా మన అదృష్టమే. మనకు వారంతా యిచ్చిన ఓ సువర్ణావకాశమే యిది.'*

రాముడు పుట్టక ముందునుంచే హనుమంతుడున్నాడు. సుగ్రీవుడు కూడా రాముని కంటే ముందే ఉన్నాడు. అలాగే వశిష్ఠుడు, విశ్వామిత్రుడు వీరంతా కూడా రాముని కంటే ముందే ఉన్నారు కదా! శ్రీరాముని రాకకు ముందేవచ్చి ఆ భగవత్స్వరూపుడు ఏ యే ప్రాంతాలగుండా, ఏ యే దారుల గుండా ఏ యే కార్యార్థమై వస్తాడో, ఎక్కడెక్కడ తిరుగాడుతాడో ఆయా ప్రాంతాల్ని, ప్రదేశాల్నీ రామపాద స్పర్శకు తగినట్లుగా తీర్చిదిద్దుతూ అందుకు కావల్సి నటువంటి వసతులు. వనరులు సమకూర్చుతూ పృథ్విపై పలుప్రదేశాల్ని పావనం చేగోరి సమస్తము సమకూర్చారు.

అలాగే శ్రీకృష్ణుడి యొక్క కార్యకలాపాలకు ఎలా సహకరించారో, ఏ విధంగా సహాయపడ్డారో, ఆయనకు కావల్సిన వనరుల్ని ఎలా రూపకల్పన చేశారో సరిగ్గా అలాగే నేడు కూడా జరుగుతోంది. ఇందులో భాగంగానే శ్రీకృష్ణునికి గతంలో వెనుక ఉండి సహకరించిన శక్తి శ్రీజగజ్జనని మహాయోగీశ్వరీ దేవి-ఆ మహాశక్తి యొక్క సహాయంతోనే అప్పుడు ఆ జగద్గురువు ఎన్నో లీలలు చూపాడు. ఎన్నో లోక కళ్యాణ కార్యక్రమాలు నిర్వహించాడు. సరిగ్గా యిప్పుడు కూడా అలాగే జరుగుతోంది. ఇటీవల మనమధ్యన జగజ్జనని మహాయోగీశ్వరీ దేవి యొక్క అవతరణ జరిగింది. సమస్త



దివ్యశక్తుల ఆవిర్భావమూ జరిగింది. ఓ అద్భుత పర్వదినాన పృథ్వీ మాత విశేష దీక్ష కూడా తీసుకొని సిద్ధమైంది. అనేకమంది మహాత్ములు, సాధ్వీమ తల్లులు, వీరబాలకులు, సమస్త ఋషి కూటమి యీ భూమిపై అవతరించి యున్నారు. వారంతా మనుష్య శరీరాలు ధరించి సామాన్య మానవులుగానే మనతోపాటే మనమధ్యనే జీవిస్తూ ఉన్నారు. వారంతా ఓ అద్భుత శుభముహూర్తాన తాము గతంలో ఏ యే పాత్రలను పోషించారో 'ఫలానా' అని వ్యక్తపరుస్తారు. అంతవరకు వారి వారి క్రియాకలాపాలలో చాలా ఉత్సాహంగా ఋషి ప్రణాళికలో తలమునకలై ఉంటారు. అట్టి పనుల వత్తిడిలో ఉన్న యావత్ గురుపరంపరకు మానవులమైన మనం యిబ్బంది కల్గించేవిధంగా, వారి పనులకు ఆటంకం కల్గించే విధంగా ప్రవర్తించరాదు. వారి వారి పనులను వారు సమర్థవంతంగా చేయనివ్వాలి. అవన్నీ మనకొరకేననీ యీ పృథ్వీ గ్రహాన్నే స్వర్గతుల్యంగా మార్చివేయబోతున్నారనీ మరువరాదు. యీ భూగ్రహ వాసులమైన మనల్నందర్నీ దేవతలుగా, అమరులుగా మార్చి వేయబోతున్నారని తెల్సుకోవాలి. యీ సందర్భంగా అనేకమంది గురువులు రకరకాల పద్ధతుల్లో యిదివరకటి కంటె ఎంతో ఉత్సాహంగా, మునుపటి కంటే ఎంతో ఎక్కువగా తమతమ సాంప్రదాయ పద్ధతులను, ధ్యాన యోగ విధానాల్ని వారి శిష్య జనులకు విశదపరుస్తున్నారు. యిట్టి అమోఘమైన తరుణంలో వారి పనులను ఆటంకపరచటం శ్రేయస్కరంగాదు. మనకు వారి బృహత్ప్రణాళికలో భాగం పంచుకోవడం యిష్టంవున్నా లేకున్నా వారి కార్యక్రమాలకు ఏ విధమైన విఘ్నమూ కలిగించ దలచరాదు. అలాగాక వారి అద్వితీయ ప్రణాళికలో భాగం పంచుకో దలచుకున్నవారు సైతం ప్రేమ, సద్భావన, సౌమ్యత, వినయము ప్రదర్శిస్తూ సాగిపోవాలి. తల్లి తన వంట ఏర్పాట్లలో ఆవిడ ఉండగా

చేతికి అడ్డొస్తోన్న తనయుణ్ణి ఎలాగయితే హెచ్చరించిందో గమనించాము. నీ హృదయము పవిత్రమైనదే. చక్కటి ఉద్దేశ్యంతో అమ్మ యిన్ని పనులు చేయటానికి కష్టపడుతుందేమోననే నీ భావన చాలా గొప్పదే అయినా కూడా ఆవిడ ఏ యే పనులు ఎలా చేస్తోందో, అవి ఎందుకు, ఎక్కడ ఏ విధంగా చేస్తోందో తెలియకుండా నీవు ఆవిడకు సహకరించాలను కోవడం యిబ్బంది కల్గించవచ్చునేమోకదా ! నేడు సకల సమర్థ సద్గురువులంతా అత్యంత ఉత్సాహంగా యీ విశేషకాల ప్రభావంవల్ల విపరీతమైన వేగంతో తమతమ పన్లు తాము చేసుకొంటూ వెళ్తున్నారు. గత కొన్ని వేల సంవత్సరాల నుంచి యీ అపురూప సమయం. కోసం నిరీక్షించి యున్నారు. అటువంటి అమోఘమైన శుభ ఘడియలలో వారు తమ తమ ప్రణాళిక ప్రకారము తమ తమ నిర్ణీత కార్యకలాపాలలో మునిగి ఉండగా మధ్యలో 'నాకు ఉద్యోగం యిప్పించు. నాకు యిల్లు కట్టించు, మా అమ్మాయి పెళ్ళిచెయ్యి' వంటివో లేక మరోలా స్వార్థముతో రకరకాల కోరికలతో వారికి ఎన్నో వేలవేల జన్మల్లో అడిగినవే అడుగుతూ, కోరినవే కోరుతూ మునుపు చేసిన వాటినే తిరిగి తిరిగి చేస్తూ, మన అజ్ఞానవశమున వారి యొక్క ఏకాగ్రత చెదిరిపోయేట్లు చేయడం యిబ్బంది కల్గిస్తోందని వారే ఓ చక్కటి ఏర్పాటుచేశారు. ఇది నిజంగా మన కందించబడ్డ మహాద్భుత వరము.

నెల్లూరు జిల్లా కాకివాయి గ్రామములో హంసరామ ఆశ్రమము వెలసింది. అక్కడ సప్తఋషుల కుటీరములు ఏర్పరచబడ్డాయి. సప్తఋషులతో పాటు ఆ ప్రాంతంలో శ్రీ షిర్డిసాయి - శ్రీ వెంకయ్య స్వామి - శ్రీ సొరకాయలస్వామి (యీయన్ను శ్రీవేంకటేశ్వరునికే గురువని చెప్తారు. నేటికీ తిరుపతి పరిసాల్లో పాత్రత గలవారికి దర్శన మిస్తోన్న యీ సద్గురువు గురించి యింకోచోట ప్రస్తావించబడింది.)



మొదలైనవారలు ప్రత్యేక పరిస్థితుల్లో ఉంటూ కేవలం మన యొక్క కోరికలు (అవి ఎలాంటివైనా సరే అంటే మనకున్న మామూలు స్వార్థపూరితమైనవైనా సరే) తీర్చేందుకు సమర్థవంతంగా పనిచేస్తున్నారు. ఎటొచ్చీ, ఆ దయామయుల, ఆ కరుణామూర్తుల ఆవేదన నర్థంచేసుకోడానికి ప్రయత్నించాలి. అంతటి ప్రేమస్వరూపులు మన సమస్త కోరికలు తీర్చేందుకు ఎప్పటినుంచో కాచుక్కూచున్నారు. మనం చేయవలసిందల్లా వారి చిరునామాకు ఓ కార్డు మీద "నాయనలారా ! మాకు యీ సమస్య మమ్మల్ని శాంతిగా ఉండనివ్వడంలేదు." అంటూ వారికి వ్రాసి ఓ మూడు దినములు జలాహారము అనగా ద్రవాహారాన్ని మాత్రమే తీసుకొంటూ గురుచరిత్ర (మన కిష్టమైన గురువలు చరిత్రను) పారాయణ మూడు దినములు చేయాలి. ఇలా మూడు రోజుల దీక్ష అనంతరం ఆశ్చర్యకర ఫలితాలు కన్పిస్తున్నాయనీ, యిదంతా ఆ సమర్థవంతులైన గురువుల అద్భుత ఏర్పాటేనని ఎంతోమంది భక్తులు ఉత్తరాల ద్వారా తెనాలి (మాకు) తెలియజేస్తున్నారు. ఇక్కడ మనం మన మామూలు మేథస్సు నుపయోగించి అంతటి సమర్థులైన, సర్వజ్ఞులైన గురువులకు ఉత్తరం రాస్తేగాని తెలీదా ?" వంటి విపరీత ఆలోచనలతో సమయాన్ని-యీ అపూర్వ సువర్ణావకాశాన్ని జారవిడుచుకోవడం కేవలం పిచ్చితనం, దురదృష్టకరం అని గ్రహించాలి ! ఇందులో ఆ సమర్థ సద్గురువులకు ఒక ఆశ ఉన్నది. నీవు నీ సమస్య తీరాక వారికి పనికొచ్చే ఏదైనా ఒక పని చేస్తావేమోనని వారి కోరిక. దాన్ని మనం గుర్తుంచుకొని మన మానసికస్థితి అందుకు తగ్గట్టుగా రూపొందించుకోవాలి. అలా మనమంతా కూడా గోప బాలకులవలె, ఉడతలవలె, వానరులవలె ఆ ఋషి ప్రణాళికలో భాగం పంచుకొంటూ సమాజంలో చక్కటి ప్రేమమయ వాతావరణాన్ని ఏర్పరచటానికి ప్రయత్నించాలి.

సూర్యుడు మనకుపైకి కన్పిస్తున్నట్లు వెలుగును, వేడినీ, శక్తినీ మాత్రమే అందివ్వడంలేదు. అంతకన్న గొప్ప విశేషమైన కానుకగా మనకు ప్రేరణాశక్తిని అదృశ్య వరదానంగా ప్రసాదిస్తుంటాడు. అంతఃకరణ గురించి తెలిస్తే ఇది అర్థమవుతుంది. మనకు ప్రేరణ అక్కర్లేంచే రావాలి. వేరుదారి లేదు. ఏ ఆలోచన ద్వారా ప్రేరేపించబడ్డా అది మంచిగానీ, చెడుగానీ అది ఆ సూర్యుని అదృశ్య కిరణాల ద్వారానే సంభవము. (వైజ్ఞానిక శాస్త్రవేత్తలు సైతం ధృవీకరించిన మహాసత్యము.)

వైజ్ఞానికుల అధ్యయనం ప్రకారం యీ భూమికి, ఆ సూర్యుడికీ మధ్య 9 కోట్ల 25 లక్షల మైళ్ళదూరం ఉంటుంది. నిమిషానికి వంద చొప్పున అంకెలు లెక్కపెడుతూ అన్నము, నీళ్ళు, నిద్ర మానేసి అదే పనిలో ఉంటే 11 నెలలు పడుతుంది 9,25,00,000 లెక్కబెట్టడానికి, మరి అంతదూరంలో ఉన్న ఆ సూర్యభగవానుడే మన ఆలోచనలకు ఆధారము అన్నారు. 13 లక్షల భూగోళాల్ని కలిపి ఆ సూర్యగోళంలో పడేస్తే గాని ఆ గోళం నిండదు. అంతటి విశాలమైనది ఆ సూర్యగోళము. అట్టి సూర్యభగవానుని ప్రేరణతోనే మన బుద్ధి పనిచేసేది. భూగోళము, 7900 మైళ్ళ వ్యాసము గల్గి ఉండటంవల్ల ఇది సూర్యుని చుట్టూ తిరగడానికి 23 గం॥ల 56 ని॥లు పడుతోంది. అసలు ఆ ప్రదక్షిణకూడా సూర్యుని యొక్క ఆకర్షణ శక్తితోనే జరుగుతోంది. అలా ప్రదక్షిణ చేయడం వల్లనే మనకు రాత్రి పగలు ఏర్పడుతున్నాయి. మనం భూమి మీద ఉన్నాం కాబట్టి అది తిరగడం తెలీడం లేదు. ఆ సూర్యుని యొక్క గురుత్వాకర్షణ శక్తితో బంధింపబడ్డ భూమి తనచుట్టూ తాను తిరుగుతూ సూర్యుడి చుట్టూ తిరుగుతోంది. ఒక్కసారి సూర్యుడి చుట్టూ తిరిగి రావటానికి భూమికి 365 $\frac{1}{4}$ రోజులు పడుతోంది. రోజులో $\frac{1}{4}$ భాగం ఎక్కువ పట్టడంతో మనకు 4 సం॥ల కొకసారి లీపు సంవత్సరం వస్తోంది. ఆ సం॥మునకు 366 రోజులు ఉంటాయి. ఇది మనందరికీ తెల్సిందే.



సూర్యుని నుంచి 'విశ్వకర్మ' అనేటువంటి కిరణాలు ప్రసరిస్తుంటాయి. ఆ 'విశ్వకర్మ' అనే కిరణాలతోనే బుధగ్రహం ఏర్పడింది. యీ బుధగ్రహం సూర్యుడికి చాలా దగ్గరలో ఉంటుంది కేవలం 3 కోట్ల 60 లక్షల మైళ్ళు మాత్రమే. దూరంలోనే ఉంటూ సూర్యుని చుట్టూ ప్రదక్షిణ చేస్తుంటుంది. ఇది చాలా చిన్న గ్రహం. దీని వ్యాసము 3 వేల మైళ్ళు. మాత్రమే అందుకే తనచుట్టూ తాను తిరగటానికి 88 రోజులు మాత్రమే పడుతుంది. అంటే 44 రోజులు పగలు, 44 రోజులు రాత్రి అన్నమాట.

అలాగే సూర్యుణ్ణించి నుంచి వస్తొన్న 'విశ్వవ్యచ' అనే కిరణలతో శుక్రగ్రహం ఏర్పడుతుంది. ఇది భూమికీ, సూర్యుడికీ మధ్య ఉంటుంది. ఇది దాని చుట్టూ అది తిరగటానికి 30 రోజులు పడుతుంది. సూర్యుని చుట్టూ తిరగటానికి 225 రోజులు పడుతుంది. అంటే అక్కడ పగలు 112 $\frac{1}{2}$ రోజులు. రాత్రి 112 $\frac{1}{2}$ రోజులు అన్నమాట.

ఇక మనం కొంచెం దృష్టిని అవలివైపుకు సారిస్తే భూమి నుంచి 4 కోట్ల 90 లక్షల మైళ్ళ దూరంలో 'కుజ' గ్రహం ఉన్నది. ఇది సూర్యునియొక్క 'ఉదన్వసు' అనే కిరణాలతో ఏర్పడ్డది. ఇది దానిచుట్టూ అది తిరగటానికి 24 గంటల 37 నిమిషాలు పడుతోంది. అంటే అక్కడ పగలు, రాత్రి దాదాపు భూమి మీదలాగానే అన్నమాట. అదే సూర్యుడిచుట్టూ ప్రదక్షిణ చేయడానికి 687 రోజులు పడుతోంది.

సూర్యుని నుంచి వస్తూన్న 'ఉదావసు' అనే కిరణాలతో బృహస్పతి గ్రహం ఏర్పడింది. ఇది చాలా పెద్దది. భూమి కంటే దాదాపు

వెయ్యి రెట్లుంటుంది. ఇది సూర్యుని చుట్టూ ప్రదక్షిణ చేయడానికి 12 సంగులు పడుతుంది. అంతటి భారీ గ్రహమైన గురు గ్రహం తనచుట్టూ తాను తిరగటానికి 9 గంటల 50 నిమిషాలు మాత్రమే పడుతోంది. అంటే అక్కడ పగలు కేవలం 4 గం॥ 55 ని॥లు రాత్రి 4 గం॥ 55 ని॥లు అన్నమాట. ఇంకో చిత్ర మేమంటే అంత చిన్నరాత్రిలో అక్కడ 12 మంది చంద్రులు ఒక్కసారిగా వెన్నెలకాస్తారు.

తర్వాత సూర్యుని నుంచీ వస్తోన్న 'విశ్వవ్యచ' అనే కిరణాలతో శనిగ్రహం ఏర్పడ్డది. శుక్రగ్రహం జననానికి కారణమైన అవే విశ్వవ్యచ కిరణాలతో ఏర్పడ్డ శనిగ్రహం మరణాన్ని తెలియజేస్తుంది. మనలో చాలామంది ఈ గ్రహాన్ని చెడుగా భావిస్తారు. అది ఎంత మాత్రమూ సరియైనది కాదు. మన జీవితాల్ని నందనవనంగా తీర్చిదిద్దేందుకు సహకరించే ఈ గ్రహప్రభావం మనల్ని ఆధ్యాత్మిక పథం వైపు నడిపేందుకు ప్రేరేపిస్తుంది. మన జీవితాల్లో శనీశ్వరుని యొక్క అనుగ్రహం అత్యంత అవశ్యకం. మనల్ని ఉన్నత పథం చేర్చాలనే శనీశ్వరుని తపన అనన్య సామాన్యము.

ఈ కలియుగమునందు శనీశ్వరుని యొక్క ఆధిపత్యమును మనకు అవగాహన అవటంకోసమే శబరిమల యాత్ర, అయ్యప్పదీక్ష వంటివి అందించారు. మన శరీరములో మూలాధార చక్ర సంబంధిత బంధ విముక్తి కొరకు, పూర్వజన్మ సంచిత వాసనలను చక్కగా మూటగట్టి ముడివేసి "స్వామి నీవే శరణు ! అనేక జన్మలనుంచి నన్ను వెంటాడి, బంధనాల్ని కలిగిస్తోన్న వాసనల మూట అనగా నా కుసంస్కారాల మూట అందుకోవయ్యా ! నన్ను ఉద్ధరించే దైవము నీవే. శరణు ! శరణు !" అంటూ ఎలుగెత్తి పిలుస్తూ నలభైదినముల కఠోరదీక్ష చేస్తోన్న అయ్యప్పస్వాములు నిజముగా అదృష్టవంతులు. అయినా అవగాహనతో పై విషయాలనెరిగి వీటిని చెయ్యడం వల్ల ఆ దీక్ష మరింత ప్రయోజనకారి కాగలదని, మరెన్నో ఆశ్చర్యకర



ఫలితాలను అందివ్వగలదనీ గ్రహించగలరు. అటువంటి శనిగ్రహం తనచుట్టూ తాను తిరగడానికి 10 గంటల 14 నిమిషాలు పడుతుంది. అదే సూర్యుని చుట్టూ ప్రదక్షిణ చేయడానికి 29 $\frac{1}{2}$ సం॥లు పడుతుంది. అందుకే దీన్ని మందగ్రహం అన్నారు.

'యురేనస్' అనే గ్రహం తనచుట్టూ తాను తిరగటానికి శనిగ్రహానికి లానే 10 గం॥ 48 ని॥ పడుతుంది. సూర్యుని చుట్టూ తిరగడానికి 84 సం॥లు పడుతుంది.

'నెప్ట్యూన్' అనేగ్రహం తనచుట్టూ తాను తిరగటానికి 15 గం॥ 48 ని॥లు పడుతుంది. 'ప్లూటో' అనేగ్రహం తనచుట్టూ తాను తిరగటానికి 6 $\frac{1}{2}$ రోజులు పడుతుంది. సూర్యుని చుట్టూ తిరగటానికి 248 సం॥లు పడుతుంది. ఈ మూడు గ్రహాలు 'హరికేశ' అనే కిరణాలతో ఏర్పడ్డవే.

మన సౌరకుటుంబంలో ఈ మహాసదస్యులేకాక మరికొన్ని క్షుద్ర గ్రహాలుకూడా ఉన్నాయి. అట్టి ఈ బ్రహ్మాండానికి సూర్యుడు అధిపతి. అందువల్లనే గ్రహాలు, నక్షత్రాలు అన్నీ సూర్యుని చుట్టూ తిరుగుతాయి. సూర్యుణ్ణించీ వచ్చే వివిధ కిరణాలతో గ్రహాలేర్పడ్డట్లే సూర్యుణ్ణించీ వస్తోన్న 'హరికేశ' అనే కిరణాలతో నక్షత్రాలేర్పడ్డాయి. మనకి కనిపిస్తోన్న సూర్యగోళము సూర్యుని భౌతిక శరీరము. 'సవిత' సూర్యుని యొక్క మనస్సు. 'అగ్ని' సూర్యుని యొక్క ఆత్మ భూమి మీదున్న సూర్యకేంద్రాన్నే 'శంబల' అన్నారు. మనుషుల యొక్క సూర్యకేంద్రం సహస్రారముగా ఋషితుల్యులు పేర్కొన్నారు.

*అంతటి సూర్యగ్రహము తనచుట్టూ తాను తిరుగుతూ ఆధ్యాత్మిక కేంద్రమైన ధృవనక్షత్రం చుట్టూ ప్రదక్షిణ చేయడానికి 24 కోట్ల సం॥లు పడుతుంది. దీని ప్రభావం సంపూర్ణ సౌరకుటుంబం మీద ఉంటుంది.*

దీని ప్రభావము చేత ఆధ్యాత్మికతలో విప్లవాత్మకమైన మార్పులు వస్తాయి. యీ విశేషకాలము ఆధ్యాత్మిక సంబంధించిన అనేక నూతన అంశాలను ప్రకటీకరిస్తుంది. సరిగ్గా అటువంటి విశేష కాలమే నేడు నడుస్తోంది. ఆ శక్తిధారల్లో మనమంతా తేలియాడుతున్నాం.

84 లక్షల జన్మల అనంతరం మనం పొందిన యీ మానవ జీవిత పరిణామక్రమంలో సాధారణంగా మానవుడికి ఈ చక్రవ్యూహం నుంచి ఊర్ధ్వ గతి రావాలంటే 10 లక్షల సంవత్సరాలు పడుతుంది. సరైన ఆహారం, తగినంత సూర్యకాంతి, సమంజసమైన ఆలోచనలు చేస్తూ ప్రకృతికి అనుగుణంగా నడుచుకుంటూ ఈ మెదడు అనే అద్దెకొంపను పరిశుభ్రంచేయడానికి సహజంగా మానవునికి 10 లక్షల సంవత్సరాలు అంటే 1000 వేల సంవత్సరాలు అన్నమాట. అంటే ఎన్ని జన్మలో ఊహించుకోవచ్చు.

మన భాగ్యవశమున నేటి ఈ కాల ప్రభావంచేత మన జీవితాల్ని అమరత్వం వైపుకు మళ్ళించేందుకు సన్నాహాలు సాగుతున్నాయి. ఇట్టి విశేషమైన కాలంలో పరిస్థితులు మనిషిని తట్టి పిలుస్తున్నాయి. ఈ దివ్య సందేశాన్ని మనకందివ్వడం కోసం ఉన్నత స్థాయికి చెందిన దివ్యాత్మలు, పరమగురువులు 5000 సం॥లు నుంచి ఎంతో ఆతృతతో ఎదురుచూస్తున్నారు. ఋషి సంతతి అయిన మనల్ని చిరంజీవులుగా, దేవతలుగా మార్చడమే కాకుండా ఈ పృథ్వీ గ్రహాన్నే స్వర్గంగా మార్చి వేయాలని వారి దివ్య సంకల్పం. అత్యద్భుతమైన వారి సంకల్పం ఓ అద్వితీయమైన ప్రణాళికగా కూడా రూపొందింది. అంతేకాక ఆ ప్రణాళికలోని భాగంగా పలుకార్యక్రమాలు శరవేగంతో అమలు పరచబడుతున్నాయి. యుద్ధ ప్రాతిపదికన జరిగిపోతున్నాయి కూడా.

మనలో చాలామందికి తెలీని రహస్యమేమంటే ఏడవతలం నుంచి అవతరించిన శ్రీకృష్ణ పరమాత్మ ఇంకా తిరిగి వెనక్కి



వెళ్ళిపోలేదు. భగవద్గీతలో ఏకాదశ అధ్యాయంలో విశ్వరూప దర్శనం కలుగజేస్తూ తనను తాను 'కాలోస్మి' అని పరిచయం చేసుకున్నాడు. అట్టి మహాకాలుడైన జగద్గురువే ఈ విశేషకాలంలో సింహాసనాన్ని అధిష్ఠించబోతున్నాడు. అట్టి శుభ సందర్భంలో సామాన్యమైన మానవుల్ని సైతం అనగా ఏ మాత్రమూ కనీసార్హత ఉన్నవారినైనా స్వీకరించి ఉన్నత పథాన్నధిరోహింప జేయడానికి ఉవ్విళ్లూరుతూ అట్టివారి కోసం ఆహ్వానాన్నందించారు. వారంతా మననుంచి ఓ విశేషమైన సమూహం కావాలని కోరుకుంటున్నారు. తెనాలి-సమర్థ సద్గురు వేదపీఠం వారికి ఉత్సాహవంతులు ఎవరైనా సరే మీ సమ్మతి తెలియజేయండి.

Nature is always right 'ప్రకృతి ఎప్పుడూ సరిగానే చేస్తుంది.' గురువుకన్నీ తెలుసును. నా జీవితంలో నాకు జరుగుతున్నవన్నీ ఆ గురుని ప్రసాదమే తప్ప మరొకటి కాదు. ఆ గురుని ప్రసాదంగా ప్రకృతి ఏది నాకు అందించినా సంతోషంగా స్వీకరిస్తాను.' అనే సాహసం చూపగలిగే మానసిక స్థితి ఉన్నవారంతా ఓ సమూహంగా ఏర్పడండని గురువులందరి ఆశ ! వారి యొక్క అభిలాష. అలాంటి మానసిక స్థితి ఈ క్షణంవరకు లేకపోయినా మరేంపర్వాలేదు. మనలో ఆ గురువుల ఆవేదన నర్థం చేసుకొని 'అందుకై నేను ప్రయత్నిస్తాను, ఆ గురువులకు సహకరించేందుకు నా మానసికస్థితి సరిచేసుకుంటాను.' అనుకొనేవారు ముందు సిద్ధపడితే వారిని తమకెలా కావాలో అలా మలచుకొనేందుకు సమర్థవంతులైన గురువులంతా వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. తప్పకుండా మనల్ని వారికి పనికొచ్చే ఉపకరణంగా మార్చుకు తీరుతారు. ఎటొచ్చీ మనం కాస్త సాహసం చూపించాలి ! నిజానికి మనమనుకొన్నా, అనుకోకపోయినా ప్రకృతి తను అనుకొన్నట్లు మాత్రమే చేసుకొంటూ పోతుంది. మన

తెలివితేటలతో తిన్నది అరుగుతోందా.? మన తెలివితేటలతో చూడగల్గుతున్నామా ? మన తెలివితేటలతో రక్తప్రసరణ జరిగేలా చేసుకోగల్గుతున్నామా ? మన తెలివితేటలతో ఈ శరీరం పెరుగుతోందా? కాస్త జలుబు చేస్తే ముక్కు పనిచేయదు. కంటికి శుక్లాలొస్తే కళ్ళు ఉండీ ఉపయోగంలేదు. అంతెందుకు ? యీ పుస్తకం చదువుతోన్న మనకి యిప్పుడు కాస్త తలనొప్పి వస్తే యేలాంటి రహస్యాలు బుర్రకెక్కవు. మరేంటిట ? మనమెందుకిలా అసమర్థులమై ఉండికూడా విర్రవీగుతున్నాము ? ఏంచూసుకొని? హిరణ్యకశపుడు విర్రవీగాడు-రావణాసురుడు విర్రవీగాడు. తెల్సుగా వారేమయ్యారో-మరి తెల్సికూడా మనమెందుకు ప్రకృతికి-ఆ జగద్గురువుకి లొంగిపోలేక పోతున్నాం ? ఆయన యొక్క సారధ్యాన్ని ఎందుకు అంగీకరించలేక పోతున్నాము ? యతీనాం బ్రహ్మ భవతి సారథి ! మన జీవితాల్ని నందనవనంగా మార్చుతామంటోన్న వారికెందుకు ఓటెయ్యడంలేదు. వారికి లొంగిపోతే మా కోరికలు తీరుతాయా ? మా కష్టాలు పోతాయా ? శుద్ధమొద్దులుగా ఉన్న మనబోటి వారిని దేవతలుగా మార్చి వేస్తామంటోన్న గురుసత్తాకు మీ కష్టాల్ని తీర్చేపాటి శక్తి లేదనుకొంటే యింకేముంది ? అంతటి జగద్గురు సత్తాకి మన కోరికలు, మన సమస్యలు తీర్చేంత సమర్థత లేదనుకోవడం మన అల్పజ్ఞత్వం. ఖచ్చితంగా తీరుతాయి. సందేహమే అవసరంలేదు. సర్వసమర్థులైన వారు మన సమస్యల్నీ, కష్టాల్నీ తీరుస్తూకూచుంటే ఎలా ? తీరుతాయి ముందు లొంగిపోవాలి ! మరలాంటప్పుడు 'యీ ప్రకృతికి, తలవొంచితే, లొంగిపోతే, మీ జీవితాలు ధన్యమవుతాయి. నాయనలారా !' అంటూ కొంగుచాచి అర్థిస్తున్న గురువులను ఓసారి మనోఫలకంపై దర్శించండి ! మనల్ని దేవతలుగా తీర్చిదిద్దుతా మంటోన్న వారి అశ్రునయనాలను కాంచండి! నిజంగా మన భాగ్యవశమున మనకు లభించిన



దివ్యావకాశమే తప్ప మరొకటి కాదు. త్వరపడదాం ! ఆ మానసిక స్థితి ఇప్పటికే ఉంటే సరే. లేకపోయినా మరేం పర్వాలేదు. లొంగిపోదాం రండి. ఆ గురువుకి లొంగిపోదాం-ఆ ప్రకృతికి లొంగిపోదాం !

తెనాలి సమర్థ సద్గురు వేదపీఠం వారికి మీ సమ్మతి తెలుపుతూ ప్రకృతి ఎప్పుడూ సరిగానే చేస్తుంది, ఏమి మోసం చెయ్యదు, ప్రకృతి కంటే మన మేలు కోరేది వేరేది లేదు. అని నేను నమ్ముతున్నాను అంటూ ఓ ఉత్తరం వ్రాయండి ! మీ రెక్కడికి వెళ్ళనవసరం లేదు. మీ తల్లి, తండ్రి, భార్య, భర్త పిల్లలు, యజమాని, బంట్రోతు, క్రింద ఉద్యోగులు, పై అధికారులు, చుట్టాలు, పక్కాలు, ఇరుగువారు, పొరుగువారు ..... ఇదంతా ప్రకృతే. పచ్చని పొలాలు, ఉదయిస్తోన్న సూర్యుడు, నీలాకాశం, కారుమేఘాలే కాదు ప్రకృతి. మనచుట్టూ ఉన్న ప్రతి మనిషీ, ప్రతి జీవి ప్రకృతే. ఏదీ నీ దగ్గరకు అవసరం లేకుండా రాలేదు. అనవసరంగా లేదు. మనకర్థం కాకపోవచ్చు అది వేరేవిషయం. ఋషి సమూహంలో చేరుదామను కొంటున్నాను అనుకొనే వారికి ప్రత్యేకించి విద్యార్హతలేవీ అవసరం లేదు. వెంకయ్యస్వామి ఏం చదువుకున్నాడు ? షిర్డీబాబా ఏం చదివారు ? రమణమహర్షి ఏం చదివాడు ? మనమేం చదువుకోవాలిట. ఈ డిగ్రీలమ్ముకొనే సమాజంలో డిగ్రీలొచ్చాక 'మాకెవరైనా ఉద్యోగమిస్తారా ?' అడుక్కోడమేగా ఎందుకట ? 'ఏది తెల్సుకొంటే అన్నీ తెల్సిపోతాయో' ఆ విద్య పిల్చి నేర్పుతోంటే మన అజ్ఞానంతో యీ అద్భుత కలశాన్ని జార విడుచుకోరాదు. ఈ అపూర్వ అవకాశాన్ని కోల్పోరాదు. త్వరపడండి ! వెంటనే మీ సమ్మతిని తెలియచేసి అందుకు సంబంధించిన రెండు మూడు పుస్తకాల్ని కాస్త మనసుపెట్టి చదివితే

చాలు. సమర్థ సద్గురుని స్పర్శను పొందగలం. గురువుల వాక్కు అది. అక్షర సత్యమది. త్వరపడండి !

మనం చేయవలసిందల్లా గురువులకు-ఆ ప్రకృతికి లొంగిపోవడమే. షిర్డిబాబా చేసిందదే, వెంకయ్య స్వామివారు చేసిందదే, రమణ మహర్షి చేసిందదే, ప్రహ్లాదుడు చేసిందదే, ధ్రువుడు చేసిందదే, నారదుడు చేసిందదే. సాహసించి నేటి నుంచీ మనంకూడా చేద్దామను కొంటున్నదీ ఖచ్చితంగా అదే. ఈ ప్రకృతికి లొంగిపోయే మానసిక స్థితి తెచ్చుకోవడము Nature is always right జరిగేదంతా నూటికి నూరుపాళ్ళు గురుప్రసాదమే, మనమంచికే అన్న ధృడమైన భావన తెచ్చుకోవడమే మనం అలవరచుకోవల్సిందల్లా.

మనమధ్య ఎందరో దివ్యాత్మలు మసలుతున్నారు. వార్ని మనలో చాలామంది చాలా స్పష్టంగా చూడగలుగుతున్నారు. అంతేకాదు వారి దివ్య కంఠస్వరాన్నీ వినగలుగుతున్నారు. వారి సహకారంతో ఎన్నెన్నో సాధనలు చేసుకుంటున్న వారున్నారు. ఇది యదార్థము. మనకీ ఆ శక్తి ఇవ్వబడుతుంది. ఆ ఆనంద శుభఘడియలు మనకీ వస్తాయి. కాస్త మన మానసికస్థితి సరిచేసుకోగల్గితే చాలు గురుని అనుగ్రహ పరిధిలో కెళ్లిపోతాము. శాంతి, దయ, ప్రేమ మన సొంతమవుతాయి. అమరత్వము సిద్ధించి చిరంజీవులమౌతాము. ఇది మనంకందరికీ అందిస్తోన్న చిట్ట చివరి శంఖారావము. మహాభారత యుద్ధములో కూడా చివరిసారిగా శ్రీకృష్ణుడు యుద్ధరంగంలో 'అఖరిసారిగా ఎవరైనా మీ మీ మనసులో పార్టీలు మార్చుకోవాలని వున్నట్లయితే మార్చుకోవచ్చు.' అఖరి హెచ్చరిక యివ్వబడ్డది. అప్పుడు కౌరవుల పక్షంనుంచి యుయుత్సుడు అనే ఓ రాజు గబా గబా శ్రీకృష్ణుని పక్షంలో చేరిపోయిన సంఘటన మనం భారతంలో చదువుతాము. ఇదీ అలాంటిదే. యీ చిట్టచివరి శంఖారావాన్ని గ్రహించాలి.



*శ్లో॥ బహూనిమే వ్యతీతాని జన్మానితవచార్జున*
*తాన్యహం వేద సర్వాణి నత్వం వేత్థ పరంతపా ॥* గీత: 4వ॥5శ్లో॥

'నీకు, నాకు అనేక జన్మలు గడిచాయి. నీకు గుర్తులేవు. నాకు గుర్తున్నాయి.' ఈ మాటలు అర్జునుడికి మాత్రమే చెప్పినవి కావు. మనకు కూడా సరిగ్గా వర్తిస్తాయి. నిజానికసలు భగవద్గీత మొత్తము మనల్ని ఉద్దేశించి చెప్పిందే. మనకు ఆ జన్మలు గుర్తులేకపోవడానికి కారణమేమంటే ఆ యా జన్మలలో చెప్పుకోదగ్గ పనులేమీ మనం చేయలేదన్నమాట. ఉదాహరణకు 'పోయిననెల 29వ తేదీ సాయంత్రం 4 గంటలకు నీవేం చేస్తున్నావు ?' అని ఎవరైనా అడిగారనుకోండి నేనేం చెప్తానంటే 'ఆరోజు సరిగ్గా 4 గంటలకు ఫలానా వాళ్ళతో కలిసి ఫలానా పనిని చేస్తున్నాను.' అని టపీమని చెప్తాను. ఎందుకంటే ఆ రోజు మా చెల్లి పెళ్ళిరోజు కాబట్టి. అలాగే మనము క్రితం జన్మలలో "సాక్షాత్తు జగద్గురువుతో కలిసి ఉన్నప్పటికీ కూడా ఏ విధమైనటువంటి చెప్పుకోదగ్గ పనీచేయలేదు. అసలు మనకా విషయమే ఎరుకలేదు." అని చెపుతూ గురుదేవులు ఎవరైనా ఆధ్యాత్మికతలో ప్రవేశించాలంటే ఓ విషాద సంఘటన గాని ఓ విషాదభరిత సరిస్థితిగాని ఉంటేనే, అలాంటిది జరిగితేనే ఆధ్యాత్మికత వైపుకు మళ్ళుతారు. "నేనెందుకు పుట్టాను" "నాకే ఎందుకు కష్టాలు వచ్చాయి." "నా కీ దుఃఖ మెందుకు వచ్చింది" "నా కెందుకిలా అకస్మాత్తుగా యీ (వ్యాధి) సమస్య వచ్చింది." వంటి ప్రశ్నలు తటస్థపడితేనే ఆధ్యాత్మికత వైపుకు ప్రయాణం సాగుతుంది. అసలప్పుడే నిజమైన ఆధ్యాత్మికత విద్యకు అర్హుడౌతాడు. అందుకే భగవద్గీత అర్జునుని యొక్క విషాదయోగంతో ఆరంభమైంది.

మనము ప్రకృతి యొక్క లేదా జగద్గురుని యొక్క సారథ్యాన్ని

అంగీకరించాలి. అందుకెన్నడూ ఎదురు తిరగకూడదు. ఆయనకు మనం ఫలానా విషయాలు చెప్పాలను కోనక్కర్లేదు. సర్వజ్ఞుడైన ఆయనకు మనం చెప్పేదేమిటి ? ఈ పిచ్చిపనే అర్జునుడూ చేశాడు. మొదట్లో పండితునివలే జగద్గురువైన శ్రీకృష్ణుడికే అనేక విషయాలు చెప్పాడు. గీత 1వ అధ్యాయంలో మొదలెట్టి రెండో అధ్యాయం వరకు అజ్ఞానంతో ఏవేవో చెప్పాడు అర్జునుడు సర్వజ్ఞుడైన శ్రీకృష్ణుడికి. ఐనా ఆయన 'నాకు చెప్పద్దు నువ్వు చెప్పేదేంటి ?' అని అనలేదు శ్రీకృష్ణుడు. ఓ సందర్భంలో ద్రౌపది కూడా అలాగే చెప్పింది. మనము ప్రకృతికి తెలియజెప్పేదేమిటి ? గురువుకు మనం చెప్పేదేమిటనే చిన్న ఆలోచన తట్టలేదు వారికి. మరి మనమో ద్రౌపదికన్నా, అర్జునికన్నా సీనియర్లము. మనం మాత్రం ఆ పిచ్చిపని చేయం. చేయకూడదు. Nature is always right అంతాసరి. దీనినే ఋషి ప్రభాకర్‌జీ చక్కగా తెలియజేశారు. షిర్డీబాబా 'ఈ ద్వారకామాయి నిన్నెపుడూ మోసంచేయదు.' అనేవారు. దీనినే జిల్లెళ్ళమూడి అమ్మ అన్నిటికీ "సహజంనాన్నా !" అనేవారు.

భగవంతుడు సర్వాంతర్యామి. గురువు సర్వవ్యాపి. ఈ యింట్లో మాత్రం లేడా ? అనుకోకూడదు. ఈ విషయమై శ్రీ రామకృష్ణ పరమహంస మాట్లాడుతూ 'ఇంట్లోనూ ఉంటాడు. ఎందుకుండడు ? ఐనా ఆ సర్వవ్యాప్తి యొక్క విశేషమైన శక్తిధారల ప్రవాహం దేవాలయాల వంటి ప్రత్యేక స్థలాల్లో పుష్కలంగా ఉంటుంది'అనేవారు.

"దేహో దేవాలయో ప్రోక్తః జీవోదేవః సనాతన." నిజమైన దేవాలయం నీ శరీరమే. ఆ విషయం అవగాహన తెచ్చుకొని శక్తిని ప్రాప్తి చేసుకోవటానికి దేవాలయానికి వెళ్ళాల్సిందే. తప్పదుమరి. ఇప్పుడు ప్రస్తుతం దేవాలయాల కెందుకెళ్తున్నాం ? 'అడుక్కోడాని



కెళ్తున్నాం' అంటారు గురుదేవులు. 'మనకోరికలు తీర్చమని అడుక్కోవడానికే కదా వెళ్తున్నది. అసలు అడుక్కొనేందుకు వేరే క్షేత్రాలు గనుక ఉండి ఉంటే ఈ దేవాలయాలెప్పుడో శిథిలమై పోయుండేవి.' అంటూ ఆవేదనతో తెలియజేస్తూ ఏ మతం వారైనా సరే దేవాలయం కానివ్వండి గురుద్వార్ కానివ్వండి, భక్త జనులందరిలో ఎక్కువ శాతం అడుక్కోవడానికే వెళ్తున్నారు. వారి సంఖ్య తగ్గాలి. మన శరీరంలో ఉన్న దైవత్వాన్ని తెలుసుకొనే చోటది. అది గ్రహించాలి. వేదవిజ్ఞానం అంతా అక్కడ నిక్షిప్తం చేయబడి ఉంటుంది. కనుక శరీరమే ప్రధానమైనది. 'శరీరమాంధ్యం ఖలుధర్మ సాధనమ్' అన్నారు కదా ! అమ్మ అనేవారు 'ధనం మూలమిదం జగత్ - అన్నది తప్పునాన్నా.' తను మూలం మిదం జగత్-తను అంటే శరీరం అని వివరించారు.

ఈ ప్రకృతిలో ఉన్న జ్ఞానాన్ని ఆ సూర్యుని యొక్క జ్ఞానాన్నర్థం చేసుకోవాలంటే మనకీ శరీరం ఉండి తీరాల్సిందే. అది లేకపోతే ఏం ఉపయోగం లేదు. అందుకే ఈ భౌతిక శరీరధారులమైన మనం ఎంతో అదృష్టవంతులం. దేవదుర్లభమైన ఈ మానవదేహంతో మనం దేనినైనా సాధించగలం. దేవతలను సైతం శాసించ గలిగేటటువంటి శక్తివంతులుగా మారగలిగే సామర్థ్యం ఉన్న మనం దేవతలను అడుక్కోకూడదు. మన అసలు స్థితి గురించి చెప్తూ పూజ్యులు, ప్రాచీనులు 'భూసురులు' అని కొనియాడబడే వారిని తెలిపారు.

వేదాలన్నా మన శరీరమన్నా ఒకటే. పుస్తకాల్లో వేదాలను వెతుక్కోగూడదు. శరీరంలో వెతకాలి. దాని గురించి క్షుణ్ణంగా తెలుసుకోవాలి. అట్టి వేదవిదులే గురువులు. సంపూర్ణవేద విజ్ఞానాన్ని ఆకళింపు చేసుకొన్న సమర్థ సద్గురువులు వారు. సూర్యకిరణ విజ్ఞానాన్ని జీర్ణించుకున్న మహాత్ములు వరాః. వారే మనకీ విద్యను

బోధించాలి. అంతటి గురుతుల్యుల మధ్య తేడాలు చూడరాదు. వారి మధ్య భేదములు వెతకరాదు. గురువుల మధ్య తేడా కనిపించిందీ అంటే మనం యింకా అర్హత సంపాయించలేక పోయామని అర్థం. వేదమూర్తులైన వారిమధ్య రూపాలలో తేడా ఉండవచ్చు. భాషలో భేదముండవచ్చు. అయినా వారంతా ఒకే విజ్ఞానము-అదే మనశరీరగతమైన విజ్ఞానమును గురించి బోధింపజూస్తారు. మన శరీంలోని ఐదు కోశాల గురించో, ఐదు ప్రాణాల గురించో, ఐదు కర్మేంద్రియాల గురించో, బుద్ధి గురించో, చిత్తం గురించో, అహం గురించో వీటిలో ఏదో ఒకదాని గురించో చెబుతుంటారు తప్ప యింతకుమించి చెప్పేందుకు ఎవరికైనా ఏమీలేదు. ఈ మొత్తము ఇరవై నాలుగు గాయత్రీ సంఖ్య.

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 5 | + | 5 | + | 5 | + | 5 | + | 4 | = | 24 |
| జ్ఞా | | కర్మే | | ప్రాణ | | కోశ | | అంతఃకరణలు | = | మొత్తం |

మొత్తం ప్రపంచంలో 300 మతాలున్నాయి. అందులో ఏ గ్రంథమైనా, ఏ సిద్ధాంతమైనా, ఏ పురాణమైనా, ఏ సద్గురువైనా వీటిలోని విషయాల్నే బోధింపజూస్తాడు తప్ప మరొకటి చెప్పేందుకు లేదు యిది సరిగా తెలుకుంటే యిన్ని మతాలు కనిపించవు. ఇన్ని తర్జన భర్జనలూ ఉండవు.

అందుకే దత్తాత్రేయుడు నాకు 24 మంది గురువులున్నారన్నాడు. మతాధికారులు నేటి పెద్దలే దీనిని చక్కగా అవగాహన చేసుకొంటే యిన్ని కొట్లాటలుండవు. యింత గందరగోళం అనిపించదు. మసీదైతే నేమి ? దేవాలయమైతే నేమి ? మరొకటైతేనేమి ? అన్నీ ఆ చైతన్యశక్తివే కదా ! అని సమాజానికి బోధించాలి. అందుకే రాబోవు



రోజులలో మనకిన్ని దీక్షలు ఉండవు. యిన్ని పండుగలుండవు. యింతమంది దేవతాస్వరూపాలు ఉండరు. రంగుల రూపంలో ఉన్న దేవతాశక్తుల్ని రంగులతోనే ఆరాధిస్తారు. అటువంటి అద్భుతమైన రోజులు మనముందున్నవని పూజ్యగురుదేవులు తెలియజేశారు.

స్వాతంత్ర్యానికి ముందు భారతదేశానికి 'లార్డ్ మెకాలే' అనే ఓ తక్షకుడి వంటి వాడు విద్యావేత్తగా ప్రవేశించాడు. భారతీయ సంస్కృతిని - వేదసాంప్రదాయాల్ని సమూలంగా విచ్ఛిన్నం చేసి పెకలించి పారేయాలనే రాక్షస ఆలోచనలతో నల్లదొరల బుర్రలు పదునుపెట్టి ఆ లార్డ్ మెకాలే అనే వాడిచేత సంస్కృత భాషను అటకెక్కించారు. అందుబాటులో లేకుండా చేశారు. వేదమంటే భయభ్రాంతులు అయ్యేలా పథకాలు రూపొందించారు. నాటి వారి ఫలితమే నేటికీ మనం వింటున్నాం. "అమ్మో ! వేదాలా " ? "చాలా శక్తివంతమైనవి." "చాలా పవర్‌ఫుల్ ..... " "అమ్మో వేదమంత్రాలా .... ? యింకేమైనా ఉందా ...." యిలాంటి పిచ్చి పదాలు, అమాయకపు పలుకులు ఆ తక్షకుడి కాటు యొక్క ఫలితమే. లార్డ్ మెకాలే కక్కిన విష ప్రభావం యింకా అలాగే కొన్ని శరీరాల్లో పనిచేస్తూనే ఉంది. "గాయత్రి చేయవచ్చా ? వేదములు చదవవచ్చా ? ఆడవారు వినవచ్చా? పిల్లలు తాకవచ్చా ? పెద్దలు చూడవచ్చా ?" యిలా అన్నీ సందేహాలే ! అన్నీ అనుమానాలే ! భయాలే ! యిలాంటి విషప్రభావానికి లోనైన మనల్ని చూసి ప్రాచీన ఋషులు ఆవేదన చెందుతున్నారంటే చెందక ఎలా ఉండగలరు ?

మన శరీరంలో ఎంతో శక్తివంతమైన సామర్థ్యం ఉన్నది. అయినా మనం దాన్ని గ్రహించడం లేదు. వినియోగించుకోవడం కూడా లేదు. ఈ విషయం చెబుతూ గరుదేవులు హిమాలయాల్లో

1500 అడుగుల ఎత్తులో చలి చాలా చాలా ఎక్కువగా ఉంటుంది కదా ! అలాంటి చోట్ల కూడా జనం నివశిస్తుంటారు. వాళ్ళు రగ్గులూ అవీ మందపాటివి ఉపయోగిస్తుంటారు. అలాంటి మందపాటి రగ్గులను ఓ పదింటిని కలిపి అక్కడి చన్నీళ్లలో తడిపి కప్పుకుంటే ఎలా ఉంటుంది ? ఊహించగలం మనం. కానీ మన ఊహ తప్పు. దీన్నే సమర్థ సద్గురువైన 'రంపా' గురుదేవుల జీవితంలో చాలా చక్కగా స్పష్టంగా తెలుసుకోవచ్చు. ఆయన ఓ సందర్భంలో అలాంటి ఓ పది రగ్గుల్ని తడిపి కప్పుకొని కేవలం పదినిముషాలలో ఆరబెట్టేశాడట. 'అంతటి శక్తి మనకీ ఉంది. మనకి అంటే ప్రతి మనిషికీ ఉంటుంది.' అని చెబుతూ గురుదేవులు 'మనకున్న సామర్థ్యాన్ని మనం తెలుసుకోలేకపోతున్నాం. ఆ శక్తిని తెలుసుకుని ఉపయోగించుకోలేక పోతున్నాం. అలాగే మన శరీరంలోని ప్రతి అవయవమూ కూడా శక్తివంతమైనదేనని గ్రహించాలి' అని చెప్పారు.

యిలాంటి సంఘటనే మరోటి. 1945లో టిబెట్‌యోగి రంపాగారు జపాన్ పైలట్‌గా పనిచేస్తున్నారు. యుద్ధం జరుగుతున్న సమయం కావడం చేత ఆ సమయంలో ఓ నిర్ణీత ప్రాంతంలో ఎవరూ దీపాలు వెలిగించకూడదని ప్రకటించారు. దీన్నే యుద్ధ సమయంలో 'బ్లాక్ అవుట్' అంటుంటారు. శత్రువర్గం వారు దీపాల వెలుగును దూరం నించి పసిగట్టి అక్కడున్న యుద్ధ సైనికుల్ని సులభంగా మట్టుబెడతారేమో నని భయంతో ముందు జాగ్రత్త చర్యగా ఈ 'బ్లాక్ అవుట్' ప్రకటిస్తారు. అటువంటి సమయంలో ఓ గదిలోంచి అద్భుతమైన కాంతి రావడం గుర్తించిన కొందరు కంగారుగా పరుగెత్తి వచ్చి ఆ గదిలోకి జొరబడి మూలమూలలా వెతికారు. అంత వెలుగు రావడానికి కారణంకోసం నలువైపులా చూశారు. అక్కడ ఏ దీపమూ వెలగడం లేదు. ఆ గదిలో ఓ మూల మాత్రం ధ్యానముద్రలో నున్న



రంపాని చూశారు. గాభరాపడిపోయి విషయాన్ని ఆయనకు తెలియజేశారు. చిరునవ్వుతో వారు చెప్పింది విని 'సరేలే మీరెళ్ళండి' అంటూ వారిని పంపించివేసి తనలోంచి వస్తున్న కాంతిని నియంత్రించు కున్నారట.

అంతటి సౌరశక్తి మనలోనూ ఉన్నదనీ, మన ఆలోచనలు, మన చేష్టలు, మన కార్యక్రమాలకు ఆ సూర్యుడే ఆధారమనీ, అంతేగాక ఆధ్యాత్మికతకు సంబంధించిన ఉన్నతికి మొత్తమునకు కూడా ఆధారభూతమైనది ఆ సూర్యుని అనుగ్రహమేనని ఇటీవల శాస్త్రజ్ఞులు కూడా ధృవీకరించారు. వార్తాపత్రికల్లో ఎన్నో సందర్భాలలో ప్రచురించారా విషయాన్ని.

వ్యాపార ప్రకటనగా తరచు టి.వి.లో చూపిస్తుంటారు. ఓ పాప వైద్యుడైన వాళ్ళ నాన్న కోటును వేసుకొని స్టెతస్కోపును మెడకు తగిలించుకొని, ఆయన కళ్ళజోడే పెట్టుకొని, అలసి సొలసి పడుకున్న తన తండ్రికే వైద్యపరీక్షలు చేస్తున్నట్టు నటిస్తుంటుంది.

మనం కూడా అలాగే మన పైవారిని అనుకరిస్తున్నామేగాని అనుసరించడం లేదనిపిస్తోంది. సహజంగా మానవుడికి ఈ చక్రవ్యూహంలోనుంచి బయటపడాలంటే ఎన్నోవేల జన్మలు పడతాయని గదా తెలిపారు. అట్టి చక్రీయ దుర్గతిక్రమం నించి తప్పించి, బయటకు లాగేందుకు దయామయులందించిన విశేష సూచనలను పాటించడానికి, కనీసం విని అర్థం చేసుకోడానికి ప్రయత్నించాలి. గురుపరంపరలో దయామయులైన మాస్టర్ సి.వి.వి. అందించిన అతి చిన్న టెక్నిక్‌ని మనం సరిగా అర్థం చేసుకోలేదేమో అనిపిస్తుంది. ధ్యానం పేరున కళ్ళుమూసుకు కూర్చోవడం, కుటుంబపరమైన బాధ్యతలను, సామాజికపరమైన బాధ్యతలను

పట్టించుకో పోవడం తగదు. అలా బాధ్యతల్ని విస్మరించిన మనల్ని ఏ గురువూ స్వీకరించడు. అసలు ఏ గురువు అలాంటి ధ్యానాన్నందివ్వలేదు. అలా ఊరికే నిరంతరం బాధ్యతలెగొట్టి కళ్ళు మూసుక్కూచోవడం భారతీయ ఆధ్యాత్మికతను కించపరచడ మవుతుంది. కళ్ళు మూసుక్కూర్చుంటేనే అంతా అయిపోయి ఉండేదానికి యిన్ని గ్రంథాలు, యింత ప్రయాస ఎందుకుండేది ? ఈ విషయమై సమగ్ర అవగాహన లేని వారిని గురించి గురుదేవులు కలవరపడుతూ 'మాస్టర్ సి.వి.వి. సమస్కారమ్స్' అని ఓసారనేసి కళ్ళుమూసుక్కూచొని "అంతా నువ్వే చూసుకో నాయనా ! నేను తిన్నది అరగదీయి. మా పిల్లల్ని నీవే బడిదగ్గర దింపు, ముప్పై ఏళ్ళొచ్చిన మా ఆడపిల్లలకు నీవే పెళ్ళిళ్ళు చేయి "అంటూ సంపూర్ణ బాధ్యతా రహితంగా, సోమరిపోతులుగా జీవిస్తోన్న వారిని ఏ గురువూ హర్షించడు. అలాంటి వారిని ప్రకృతి సహించదు. అలాంటి వేషధారుల కారణంగా ఆధ్యాత్మికత నేడెంతో చిన్నచూపు చూడ బడుతోంది. బాధ్యతలను విస్మరించిన కొందరు బద్ధకస్తులు సామూహికంగా ఒకచోట చేరి ఎప్పటికీ తేలని ఓ అంశాన్ని మందుంచుకొని వాదోపవాదాలతో, శుష్క వచనాలతో, సమయాన్ని హరింపజేస్తూ నేటి సమాజంలో ఆధ్యాత్మికతను కలుషితం చేస్తున్నారు. ఆధ్యాత్మికత కన్నా బాధ్యతకు, సమాజానికి ప్రాముఖ్యత నివ్వడం మొదలెడదాం. అదే అసలైన ఆధ్యాత్మికత. అలాకాని పక్షంలో దయామయులైన గురువులకు, ధ్యానాన్నందించిన మహాత్ములకు ఎంతో అపవాదు తెచ్చిన వాళ్ళమవుతాము. ఎందుకూ పనికిరాని వారు, ఎక్కడా బతకలేని వారు ఈ రంగంలోకి చేరతానేటటువంటి అభిప్రాయాల్ని పోగొట్టడాన్ని మనం ప్రయత్నించాలి.

భౌతిక విద్య, అంటే మనము, మన పిల్లలు చదువుకుంటున్న చదువులకెలా అయితే సిలబస్ ఉంటుందో, ఆధ్యాత్మిక విద్యకు కూడా సిలబస్ ఉంటుందని గ్రహించాలి. అందులో నూతనంగా కొన్ని అంశాలు చేర్చబడుతుండవచ్చు. వాటిలో ఋషులాశిస్తున్న మార్పులు చేర్పులు జరుగుతుండడం కూడా కద్దు. అట్టి వానిలో కొన్నింటిని గురించి దయామయులు, సమర్థవంతులు తెలియజేస్తున్నటువంటి చిన్న చిన్న సవరణలను మనం సవరించుకొనవలసిన మానసిక స్థితిని, విజ్ఞతతో ఆలోచించవలసిన పరిస్థితిని యిలా వివరించడానికి చేస్తోన్న ప్రయత్నమే తప్ప యిక్కడ ఎవరినీ కించపరచాలని మా ఉద్దేశ్యము కాదు. *గురువులంతా ఆవేదనతో తెలిపిన ప్రధానాంశాన్ని పేర్కొనడం జరిగింది తప్ప ఏ గురు సాంప్రదాయాన్నీ తూలనాడడంగానీ, మలకన భావాన్ని ప్రదర్శించడంగానీ మా వుద్దేశ్యంకాదని ప్రేమపూర్వకంగా, సవినయంగా ప్రార్థించుచున్నాము.* నేడు మనము ఈ విశేషకాల ప్రభావాన్ని సరిగా అర్థం చేసుకోగలిగేట్లు మన మానసిక స్థితిని సరిచేసుకోవలసిన ఉంటుంది.



ఆ మానసిక స్థితిని తెచ్చుకోవాలంటే ఏంచేయాలి ? అని అర్జునుడు మన తరపున ఏనాడో గీతాచార్యుణ్ణి అడిగాడు.

*శ్లో ॥ అభ్యాస యోగ యుక్తేన చేతసా నాన్యగామినా*
*పరమం పురుషం దివ్యం యాతి పార్థానుచింతయన్ ॥* గీత: 8అ॥8శ్లో

'అభ్యాసం చేయాలి' అంటూ చెప్పి వదిలేశాడు గీతాచార్యుడు. కానీ మన ఋషులు ఇంకో అద్భుత రహస్యం తెలిపారు. శబ్దబ్రహ్మ 'శబ్దాన్ని పట్టుకోండి నాయనలారా ! మీకు అసాధ్యమనేది ఉండదు. అని చెప్పారు.'

శబ్దము ద్వారా మనము ఆ సౌరశక్తిని, ఆ సూర్యకిరణాల్ని పట్టుకోవచ్చును. ఆ సూర్యకిరణ విజ్ఞానాన్ని అర్థం చేసుకోవచ్చును.

ధృఢమైన భావంతో ఉచ్ఛరించబడే మంత్రాక్షరాలు శరీరాన్ని తీవ్రగతిలో ప్రభావితం చేస్తాయి. మంత్రము యొక్క ప్రత్యక్షరూపం శబ్దము. పరోక్ష రూపమే చమత్కారాలు, అద్భుతాలుగా మనకు అనుభవమౌతాయి. ఈ శబ్దము (ధ్వని) ఒక క్రమబద్ధంగా, లయ బద్ధంగా, తాళబద్ధంగా ఒకే క్రమంలో నిరంతరం ఉచ్ఛరించడం వల్ల వృత్తాకార తరంగాలేర్పడి అట్టి శబ్ద విన్యాసంతో గతిచక్రమేర్పడుతుంది. యీ చక్రము ఓ అసాధారణమైన శక్తి ప్రవాహాన్ని ఉత్పన్నం చేస్తుంది. పెరుగును చిలుకుతూంటే వెన్న బయటకు వచ్చినట్లు యీ కర్ణాతీత ధ్వనిని తీవ్రభావనతో జోడించి చేయాలి. ఆ మంత్రము యొక్క భావాన్ని అర్థం చేసుకొని ఆ భావనను అంటే చక్కగా ఆ మంత్రాధి దేవతను మన ఎదురుగా ఉన్నట్లు ఊహించుకొంటూ ఆ దేవతతో (ఉపాసన అంటే దగ్గరగా కూర్చోడం.) తను మాట్లాడుతోన్నట్లు, ప్రసన్నమౌతున్నట్లు, ఆ దేవత మనం చేస్తోన్న మంత్ర జపానికి ముగ్ధురాలై ఆనంద పడుతూన్నట్లు ఊహలో చక్కగా చూసుకొంటూ అంటే మంచి భావన, కల్పనతో చేసే మంత్రజపము అమోఘప్రద ఫలితాలనిస్తుంది. అలాకాక సంఖ్యను లెక్కించుకొంటూ, ఆ లెక్కల గందరగోళంలోపడి చేయబడే జపము అక్షర లక్షలైనా ఎందుకు పనికొస్తాయి ? అలా చక్కటి భావనతో చేయబడే జపమువల్ల ఉత్పన్నమయ్యే శబ్దతరంగాలు ఉత్పత్తి చేయు కర్ణాతీత ధ్వనులు మన శరీరంలో మూలాధార, స్వాధిష్ఠాన, మణిపూరక, అనాహత, విశుద్ధి, ఆజ్ఞాచక్రము, సహస్రార చక్రముల పైనను, గుచ్ఛముల పైనను, ఉపత్యకల మీదా ఒక సంవహన శక్తిగా పనిచేయడం మొదలెట్టి శరీరంలోని రోగాలను మటుమాయం చేస్తుంది. అనేక పాపాలను పోగొడుతుంది. వాతావరణాన్ని శుద్ధి చేస్తుంది. వాతావరణంలో అదృశ్య రూపంలో సంచరిస్తూండే అనేక దుష్ట గ్రహాల ప్రభావం, భూత ప్రేతముల వంటి



వాటితో కలుషితమైన వాతావరణ ప్రభావమును చక్కగా పోగొట్టి ఆయా ప్రదేశాల్ని పవిత్రము చేస్తుంది. మనస్సును అనుకులంగా, ప్రసన్నంగాచేసి ఆశ్చర్య చకితులను చేస్తోంది. దీనినే అనేక మంది భౌతిక శాస్త్రవేత్తలు ధృవీకరించడమే కాక యీ మంత్ర విద్యలో వెలవడే సంవహన శక్తిని అల్ట్రాసౌండ్ (పరాధ్వని) గా గుర్తించి దీన్ని రకరకాల చికిత్సలకు వినియోగించుకొంటున్నారు. యీ విధానము చికిత్సా జగత్తుకే అద్భుత వెలుగును తెచ్చింది.

శ్రవణాతీత ధ్వనులను అతి ప్రభావ ఉత్పాదక శక్తిగా భావించి దీనితో విజ్ఞాన శాస్త్రపరంగా అనేక మహత్తర కార్యాలు సాధిస్తున్నారు. వస్తువుల నాణ్యత తెల్సుకొనేందుకు, ధాతువుల గుణదోషాలను గ్రహించేందుకు, కార్బన్ బ్లాక్ ఉత్పాదనలలోనే కాక ప్లాస్టిక్ భాగాల నిర్మాణమునకు అనేక ధ్వనితరంగాల ప్రాముఖ్యత వినియోగించుకొంటున్నారు. వీటిని ఉపయోగించుకొనే అనేక వ్యాపారసంస్థలు ఎన్నెన్నో యంత్ర పరికరాలను తయారుచేసి అత్యద్భుత లాభాలను పొందుతున్నారు. ఆకాశంలోని శబ్దాలను పట్టుకొని వాటిని రూపంలోకి పరిణతి చెందించే మహత్తర సన్నాహాలు జరుగుతున్నాయి. దీని ఫలితమే రాబోవు రోజులలో శ్రీకృష్ణుని కంఠస్వరాన్ని యధాతథంగా వినగలుగుతాము. ఈ ధ్వనులకే వేడి వెలుగులను జోడించి అయస్కాంత, విద్యుత్ శక్తుల రూపంలోకి మార్చి ఎన్నో మహాద్భుతాలు రాబోవు కాలంలో చేయగలుగుతారు.

సెకండుకు 20 నుంచి 2000 వరకు కంపించే ధ్వనుల్ని మాత్రమే మనం తేలికగా వినగలం. అంతకు మించిన శ్రవణాతీత ధ్వనులను మనం వినలేం. మాట్లాడకుండా మౌనంగా కూర్చుంటే మంచిదేగానీ ఋషులు చెప్పిన మౌనం అదిగాదు. ఇక్కడ వారు కలవరపడుతూ తెలియజేసిన అంశాన్ని అర్థం చేసుకోవాలి.

ఆలోచనల్లో కూడా తరంగాల రూపంలో ఎన్నెన్నో శబ్దాలు పుడుతాయి. వాటిని మనం వినలేకపోవచ్చు. ఈ ఆలోచనల రొద వర్ణనాతీతము. కనుక మౌనం అంటే నిశ్శబ్దస్థితి. అందుకే మాట్లాడకుండా మౌనంగా ఉంటూ ఆ మౌనాన్ని శక్తివంతమైన మౌనంగా మార్చుకోండని గురుదేవులు పదే పదే సూచిస్తుంటారు.

ఎక్కడైతే శబ్దరహితమైన, ఆలోచనారహితమైన స్థితి ఉన్నదో అది "పరాస్థితి". ఆ పరాస్థితిలోనించి ఓ ఆలోచనా తరంగం 'యిలా చేస్తే బాగుంటుంది.' అనేటటువంటి తరంగం పుడుతుంది. ఇలా ఓ ఆలోచన వచ్చాక రకరకాల మాటలతో లేదా పదాలతో ఆ ఆలోచనకి రూపాన్ని కల్పిస్తాం. యిదంతా మనసులోనే జరుగుతుంది. ఆ మాట బాలేదు. యిలా అంటే బాగుంటుంది అని అనుకొంటాం. దాన్ని 'పశ్యంతి' అన్నారు. మాటను అనబోతూ 'పోనీలే అంతమాట ఎందుకు?' అంటూ మార్చేసుకుంటాం. దాన్ని 'మధ్యమా' అంటాం. చివరికి బయటికి శబ్దంతో కూడిన మాట వచ్చేస్తుంది. దాన్నే "వైఖరీ" అన్నారు. ఈ నాలుగు స్థితులు మానవుల వాక్కుకు ఋషులు తెలిపిన స్థితులు. మన చెవులకు వినిపించే వాక్కులు వైఖరీ మాత్రమే. శబ్దము యొక్క ఈ నాలుగు స్థితులు అనగా పరా, పశ్యంతీ, మధ్యమా, వైఖరీ స్థితులు మంత్రజపంలో జరుగుతూ ఉంటాయి దాన్ని గమనించుకుంటూ ఉండాలి. పరా, పశ్యంతీ, మధ్యమా ఈ మూడు బయటికి వినిపించవు. మానవేతర ప్రాణుల యొక్క వాక్కు అది. శబ్దము యొక్క మూల స్వరూపానికి వెళ్ళి ఆ పరాస్థితి నుంచి మనక్కావలసిన శబ్దాలు ఉత్పత్తి చేయగలిగేటటువంటి శక్తి మానవ శరీరానికి మాత్రమే ఉన్నది. మిగతా శరీరధారులు, అశరీరధారులు అస్సలు మాట్లాడలేరు. గంధర్వులుగాని, యక్షులుగాని, నాగలోకానికి సంబంధించిన వారుగాని అసలు మాట్లాడలేరు. అంటే మనిషి కంటే క్రింది స్థాయిలో ఉన్న ఖనిజ, వృక్ష,





జంతు స్థాయిలలో ఉన్న జీవులకు వాక్కు లేదు. మనిషి కంటే ఉన్నత స్థితిలో ఉన్న వారికీ వాక్కు లేదు. వారికి రంగు లెంతో ఉపయోగపడతాయి. ఆ రంగులతోనే వారి వారి భావనలు వ్యక్తము చేయగలుగుతారు. మన భావాల్ని అర్థంచేసుకోగల్గుతారు.

అట్టి శబ్దమే నిర్మాణానికి, సృష్టికి కారణము. పదముతో పదార్థాన్ని సృష్టించే విద్య మంత్రవిద్య. అస్త్ర విద్యకు ఇదే ఆధారము. మంత్రశబ్దముల ద్వారా ఉత్పన్నమయ్యే పరాధ్వని (అల్ట్రాసౌండ్) వాతావరణంలోని పరమాణువులను సైతం పులకింపజేసే శక్తి గలిగి ఉంటుంది. యిలా ఆ మంత్రశక్తి ద్వారా యింకా ఎన్నో మరెన్నో గొప్పగొప్ప లాభాలను పొందవచ్చు. అలాంటి అద్భుత మంత్రశక్తిని ఉపయోగించుకోలేకపోవడం నిజముగా దురదృష్టకరము. పైగా ఈ భగవద్దత్తమైన శబ్ద శక్తిని వినియోగించుకొనుటకు కుల, మత, జాతి, లింగ, వయోభేదములు ఎంచటం-వారు పనికొస్తారు. వీరు పనికిరారని తర్జన భర్జనలు చేయడం ఘోరమైన విషయం. అజ్ఞానానికి నిదర్శనం.

మనం మామూలుగా మాట్లాడే మాటలు తరంగాలు నేరుగా ఓ గీతలా ఏర్పడుతాయి. అదే ఆలోచనా తరంగాలైతే సుడిగుండము వలే స్క్రూటైపులో ప్రయాణిస్తాయి. పిస్టల్‌కి ఉన్న బ్యారెల్‌లో యిలాగే స్క్రూ మాదిరిగా గాడి ఉంటుంది. ట్రిగ్గర్ నొక్కినపుడు తూటా సుడిగుండంలా స్క్రూవలే తిరుగుతూ గొట్టంలోంచి వేగంగా లక్ష్యము వైపుకుదూసుకెళ్తుంది. ఇలా స్క్రూవలే తిరుగుతూ గొట్టంలోంచి తూటా తిరుగుతూ తిరుగుతూ బయటికి రావడంవల్ల దాని వేగము, శక్తి పదివేల రెట్లు పెరుగుతుంది. అదేవిధంగా ఆలోచనా తరంగాలు కూడా అత్యంత శక్తివంతమైనవి. ఏ శక్తి కూడా ఆలోచనా శక్తికంటే మించింది కాదు. అలాగే ఛందస్సుల్లో గాయత్రీ ఛందస్సు (రిథిమ్)

చాలా శక్తివంతమైనది. ఛందస్సులు చాలా ఉన్నాయి. సైన్సులో సైకిల్స్ అంటారు. నైట్రోజన్ సైకిల్, ఆక్సిజన్ సైకిల్, కార్బన్ డయాక్సైడ్ సైకిల్ ఇలా ఎన్నో ఛందస్సులున్నాయి. వీటిల్లో గాయత్రీ ఛందస్సు మిక్కిలి_శ్రేష్ఠము. అంతేకాక మనము జపిస్తున్న గాయత్రీ మంత్రమునకు కూడా ఓ ఛందస్సుంది. దానినే ఛందస్సు అంటారు. అంతటి శక్తివంతమైన గాయత్రీ ఛందస్సులో అంతకంటే శక్తివంతమైన గాయత్రీ మంత్ర అక్షరముల కూర్పు మరింత శక్తి గలది. అంతటి సర్వోత్కృష్టమైనది కనుకనే 'ఛందస్సుల్లో నేను గాయత్రీ ఛందస్సును' అన్నాడు గీతాచార్యుడు. అట్టి గాయత్రీ మంత్ర శబ్దతరంగాలకు చక్కటి భావన జోడించి సామూహికంగా యజ్ఞకుండము చుట్టూ నిర్ణీత సంఖ్య ప్రకారము ఐదుగురు, ఏడుగురు, పదకొండుమంది గుండ్రముగా ఖాళీ లేకుండా కూర్చొని చేయు ప్రక్రియ పరమాద్భుత ఫలితాల నిస్తుంది. అంతేకాక చక్కటి భావనతో వలయాకారంలో సామూహికంగా యజ్ఞకుండలముల చుట్టూ నిర్ణీత సంఖ్యలో కూచుని యజ్ఞముఖముగా గాయత్రి మంత్రాధి దేవతయైన సూర్యుని యొక్క అనంత శక్తికి 'స్వాహా' అంటూ ఆహుతులు సామూహికంగా సమర్పించుటవల్ల ఎనలేని ఫలితాల నందివ్వగలదు. అట్లు చేయబడు యజ్ఞము ఆ ప్రాంతమందలి సమస్త జీవరాశుల యందు అమోఘమైన ప్రభావాన్ని చూపిస్తుంది. త్వరితగతిన జననమరణ పరిణామ చక్రాన్ని దాటుకుంటూ ఉన్నత స్థితికి చేర్చుటయే కాక ఆ వాతావరణమందలి బంధనాల్లో అజ్ఞానవశమున యిరుక్కుపోయిన ఎన్నో ప్రేతాది దుష్టగ్రహాలు ఆ యజ్ఞప్రభావంచే తరించి ముక్తిని పొందగలవు. అట్టి సామూహిక యజ్ఞములు తరచూ పలు ప్రదేశాలలో నిర్వహింపబడేట్లు చూచుటయే అసలైన సామాజిక సేవ అని తెలియజేయబడింది.



శబ్దము యొక్క భౌతిక ప్రభావము మనపై ఎంతో ప్రభావాన్ని చూపిస్తుంది. కాలుష్యాలలో ఒకటైన శబ్ద కాలుష్యం గురించి చెప్పాల్సివస్తే ఈ శబ్దముల యొక్క స్థితి వికృత రూపం దాల్చి ప్రమాదకర స్థాయి దాటింది. అసందర్భపు మాటలు, అసత్యపు పలుకులే కాక సంగీతం పేరున వాయిద్యాల రొద వాతావరణాన్నేనాడో కలుషితం చేసేశాయి. యింకా చేస్తూనే ఉన్నాయి. నేటి ఆధునిక సినిమా కవులనడే కొందరు రకరకాల క్షుద్రపదజాలాలను ఏర్చికూర్చి పలురాగాలలో సమాజం మీదకు వదలడం వల్ల దాని ప్రభావానికి ఎక్కువశాతం యువత బలైపోయింది. యింకా బలైపోతోందికూడా. నేటి అనేకమంది శాస్త్రజ్ఞుల పరిశోధనల్లో కూడా యివే విషయాలు వెల్లడయ్యాయి.

సంగీతము పశుపక్ష్యాదులను సైతం పరవశింప జేస్తుంది. జోలపాట శిశువును నిద్రపుచ్చుతుంది. ప్రబోధగీతం జాతిని మేల్కొలుపుతుంది. విప్లవగీతాలు యువతను రెచ్చగొడతాయి. మ్యూజిక్ థెరపీ వల్ల దీర్ఘవ్యాధులకు ఉపశమనం కలుగుతుంది. విలక్షణ సంగీతం ఎంతో వినాశానికి కూడా దారి తీయగలదని ఇటీవల ఓ పాటవల్ల వెల్లడైంది.

ఓ చోట ఓ పాట వినేసి ఎందరో ఆత్మహత్యలు చేసుకున్నారు. అట్టి ఆత్మహత్యలకు ప్రేరేపించిన ఆ మృత్యుగీతం పేరు "గ్లూమీ సండే". అది ఎంత విషాద భరితమైనదంటే 200 మందిని పైగా బలితీసుకోవడమే కాక లెక్కలేనంత మందిని మతిభ్రష్టులను చేసింది. అంతటి ఘనమైన ఆ మృత్యుగీతాన్ని రచించిన హంగేరియన్ కవి నామధేయము 'లాజలో జాహోర్'. ఈ మృత్యు విషాదగీతాన్ని ఎంచి కూర్చి ప్రాణంపోసి ముస్తాబు చేసిన సంగీత విద్వాంసుని పేరు

'రెజ్జోసెరెస్', ఆ ఘనుల ప్రయత్నంగా కులుకుతూ మార్కెట్లోకి అడుగుపెట్టిన ఆ 'గ్లూమీ సండే' రికార్డు రాణి వందల మందిని బలిగొని, పొట్టన పెట్టుకొని పెద్ద సంచలనం సృష్టించింది. ఆ విషాద గీతాన్ని విన్న తరువాత, విన్న వాళ్ళందరికీ చిత్రంగా ఎలాగోలా ప్రయత్నించి ఆత్మహత్య చేసుకోవాలని అనిపించేదట. ఆఖరికి ఆ గీతానికి సంగీతం సమకూర్చిన రజ్జోసెరెస్ అనే అతనిని కూడా ఆత్మహత్యకు పురిగొల్పింది. 'బుడాపెస్ట్' అనే 8 అంతస్థుల భవనం మీదనుంచి దూకి ఆత్మహత్య చేసేసుకొనేలా చేసింది. దీంతో హంగేరీ ప్రభుత్వం ఈ పాటను నిషేధించింది. తమాషా ఏమంటే తను సృష్టించిన గీతం యింత భీభత్సం సృష్టిస్తోందని ఆ గీత రచయితకు కూడా తెలియదు. ఈ ఆత్మహత్యలను విని ఎంతో ఆశ్చర్యపోయాడు. క్రమంగా ఆ పాట అన్ని చోట్ల విషాదాన్ని సృష్టిస్తోందని గ్రహించిన అమెరికా ప్రభుత్వం హడలిపోయి ఆ పాటను నిషేధించింది.

ఇంతగొప్ప చరిత్ర సృష్టించిన ఈ సంఘటన శబ్ద కాలుష్యానికి మచ్చుతునకగా చెప్పుకోవచ్చు. దీన్ని బట్టి మనకు కొన్ని విలక్షణమైన శబ్దతరంగాలు మానసికంగా క్రుంగదీయకమానవు. అదే మంచి సలక్షణమైన సంగీతం శ్రావ్యత ననుసరించి గొప్ప గొప్ప ఫలితాల నివ్వడం గమనార్హం. మామూలు పశువుల శాలల్లో నిర్ణీత సమయానికి కమనీయ సంగీతాన్ని వినిపించి వివిధ దేశాల్లో పశువుల్లో పాలదిగుబడి శాతాన్ని గణనీయంగా పెంచుకో గలుగుతున్నారు. అంతేగాక ఆరోగ్యరీత్యాకూడా ఈ సంగీతం మంచి ఫలితాలిస్తుందని కూడా తరచు మనం పత్రికల్లో చూస్తున్నాం. అంతేకాక శస్త్రచికిత్స నిపుణులు కొన్ని ప్రత్యేక క్లిష్టమైన పరిస్థితులు, ఆపరేషను సమయాల్లో రోగికి వైద్యులు కమనీయ సంగీతాన్ని వినిపించడం వల్ల అమోఘద్ర ఫలితాల్ని గమనించారని కూడా మనం చదివాము.



రేడియో స్టేషన్ నుంచి శబ్దతరంగాలు విద్యుత్తరంగాలుగా మారి కొన్నివేల మైళ్ళ దూరం ప్రయాణంచేసి మన రేడియో వరకూ చేరి అపుడు తిరిగి ఆ విద్యుత్తరంగాలు ధ్వని తరంగాలుగా మారినపుడు మనం వినగలుగుతున్నాం. యిది స్థూలమైన ధ్వనికి సంబంధించినది. మరి మన సూక్ష్మమైన ఆలోచనా తరంగాలు మానసిక తలంనించి ఉత్పన్నమవుతాయి. మామూలు మనుషులం వాటిని గుర్తించలేము. అంతఃకరణ వికసించిన వారు వాటిని పట్టుకోగలగడమే కాదు సమాధానమూ యివ్వగలరు.

శబ్దతరంగాలు ఎలా అయితే విలక్షణంగా ఉంటే చెడు ప్రభావాన్ని చూపిస్తాయో, వాతావరణాన్ని ఎలా కలుషితం చేస్తాయో అంతకన్నా ఎన్నోరెట్లు అధికంగా యీ ఆలోచనల, భావాల కాలుష్యం వినాశకరమైనదని గ్రహించాలి. యీ భావ విద్యుత్ తరంగాలు కాంతి తరంగాల కంటే ఎన్నోరెట్లు వేగంతో ప్రయాణించగలవు. వాటిని మనం కోరుకున్న ఏ దిశలో నైనా ప్రయాణింపజేయవచ్చును అని 'ఏలీషాగ్రే' అనే రచయిత్రి 'మిరాకిల్స్ ఆఫ్ నేచర్' అనే తన గ్రంథంలో వివరంగా పేర్కొంది. విలక్షణమైన ఆలోచనలు చేస్తోన్న ఆ ఒక్క వ్యక్తిలోనే కాక ఆ పరిసరాలు సైతం అతని క్షుద్రమైన ఆలోచనలకు ఆశ్చర్యకర రీతిలో ప్రభావిత మౌతుంది. చుట్టూ వున్న వ్యక్తుల మనస్సులపై యీ ఒక్కవ్యక్తి చేస్తోన్న ఆలోచనల ప్రభావం ఉండి తీరుతుంది. ఆ వ్యక్తి సామర్థ్యాన్ననుసరించి ఆ ప్రభావం సుదూరాలకు కూడా వ్యాపిస్తుంది. యీ వివరాలు గురించి "రాబర్ట్. జె.ఫ్లెమింగ్' తన 'ఐడియా & ప్రాపర్టీ' అనే గ్రంథంలో చక్కగ వివరించాడు.

మానవుడు అమోఘమైన శక్తి తెలివితేటలు కలిగి ఉన్నాడు. అటువంటి గుణములు, శక్తి గలిగిన మానవుడు మరి భూమిపై స్వర్గాన్ని నిర్మించి ఉండవల్సింది. మరి అలాంటప్పుడు మన చుట్టూ

ఇలాంటి నరకం ఎలా వృద్ధిపొందింది ? అనే చిక్కుప్రశ్న గురించి అలోచిస్తే మనిషి తన యొక్క ఆలోచనలనూ, కోరికలనూ నమ్మకాలను, మార్గాలనూ ఆదర్శంతో సంబంధం ఏర్పరచుకోకుండా నీచపు పశుప్రవృత్తులతో జతపరచుకున్నాడనే తీర్మానానికి వస్తాం. ఈ ఒకే ఒక్క పొరబాటు మానవుని యొక్క జీవితం మొత్తాన్నీ తలక్రిందులు చేసేసింది. అల్పమైన, తుచ్ఛమైన ఆలోచనలు నీచమైన పనులు చేయునట్లుగా బలవంతపెడతాయి. అందుకు సాక్ష్యం మనచుట్టూ జరుగుతున్న హింస, సంఘర్షణ, విధ్వంసముల విలయతాండవములే, ప్రజాసమూహంలో పెరిగిపోయిన రాక్షస ప్రవృత్తులే అని తెలుస్తోంది.

"కొద్ది కాలంక్రితం చాలా వినాశకరమైన పొరపాటు జరిగిపోయింది. అదేమంటే ఆలోచనా శక్తి ప్రేరేపించేదీ, చిత్తవిభ్రమలకు, ఉద్వేగాలకు దిక్కులు చూపేటువంటి దిక్సూచి లాంటి 'కీ' అందగూడని చేతులకు అందింది. గన్ పౌడర్, చాకు, ఖడ్గము చిన్న పిల్లల చేతికిస్తే ఏమౌతుంది ? ఖడ్గాన్ని కోతికిస్తే ఏమౌతుంది ? ధనాగారం పిచ్చివాడి కప్పగిస్తే ఏమౌతుంది ? సహజంగానే వాటి ఫలితాలను బహువినాశకరంగా ఉంటాయి కదా" అంటూ శ్రీరామశర్మ ఆచార్య దిగులుపడ్డారు.

ఇది నిజంగా మనబోటి వారికి పరీక్షా సమయము. ఈ విశేషకాలంలో పాత ఛాంధస భావాల్ని, పనికిరాని శుష్క వాదాల్ని విడిచిపెట్టి ఇంగిత జ్ఞానము నుపయోగించి విజ్ఞతతో ముందుకు అడుగువేయడం చాలా అవసరమని గ్రహించాలి ! ఈ విషయమై మనచుట్టూ సాగర ప్రవాహంలా ప్రవహిస్తున్నా అనంతమైన సూర్యకిరణాల్లోని అతి ప్రభావవంతమైన రంగుల కిరణాల్ని చక్కటి



భావనతో గ్రహించాలి. భావనయే ప్రధానము. మన భావము, ఊహ, కల్పన ఎంతో శక్తివంతమైనది. మనకది ఇంతకు మునుపు అనుభవం లేకపోవచ్చును. అసత్యమాడడం చేతగాని వారి వాక్కుపై విశ్వాసముంచి జీవితాన్ని నందనవనంగా తీర్చిదిద్దు కోవాలి. అందుకే యీ మానవ దేహం మన కివ్వబడ్డదని మర్చిపోరాదు.

శ్లో॥ గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుసాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవేనమః ॥

అంటూ మనం ఉచ్చరిస్తూన్నపుడు సూర్యుడు మన మనసుల్లో మెదలాలి. ఆ సూర్యుని యొక్క 7 కిరణాలు (VIBGYOR) మన మనసుల్లో మెదలాలి. ఆ 7 రంగులు మన జీవితాల్లోని 7 మహా వ్యాధులు పోగొడతాయి. అనే విషయం మర్చిపోగూడదు. ఏడు గురు ఋషులు నిరంతరం మనలోకి ప్రవహిస్తుంటారు. ఆ ఏడుగురు ఋషులే మన భూమిని శాసించగలిగేంత శక్తివంతులైన వారని మరువరాదు. మరే శక్తి వీరితో సాటిరాదని తెల్సుకోవాలి ! అంతటి అద్భుత సూర్యకిరణ విజ్ఞానము రాబోవు రోజులలో ఇంటింటా దేదీప్యమానంగా వెలిగిపోతుంది. ఈ గ్రంథములో మనం తెల్సుకొన్న ఎన్నో విషయాలు యింకా ప్రపంచానికి తెలీదు. వాటిని అందించవల్సిన బాధ్యత మనపై ఉన్నది అని కూడా తెల్సుకోవాలి. గాయత్రీ మంత్రము యీ సూర్యకిరణాల్ని మనలో ధారణ చేయగల్గే సామర్థ్యాన్ని, పుష్కలంగా యిస్తుందని ఋషివచనము. నిరంతరం ఈ భావనతోనే గాయత్రీ మంత్ర జపం చేస్తే విశేష ఫలితాలు అనుభవమవుతాయి.

దయామయులైన ఋషితుల్యులు మనపై కరుణతో ఎన్నో సహస్రనామాల్ని అందించారు. అలాంటి కొన్ని ప్రత్యేక సహస్ర

నామాలతో సూర్యుని ఏడు రంగుల శక్తి ధారల్ని ధారణ చేయవచ్చునని తెలిపిన దివ్యాత్ములైన గురుదేవులకు శత సహస్ర పాదాభి వందనములు అర్పింతముగాక !

సైన్సులో $E = mc^2$ అనే సిద్ధాంతము చాలామందికి తెల్సును. అవి ఆటంబాంబు తయారుచేయటానికి పనికొచ్చే సూత్రమని కొన్ని కోట్ల మందికి తెలుసును. మరి తెల్సిన వారంతా బాంబులు తయారు చేయడం లేదేమి ? అలాగే యీ అద్భుత సూర్యకిరణాల్ని వినియోగించుకొనటంలో మనం విజ్ఞత చూపించాలి ! అత్యవసర రహస్యమయ విజ్ఞానము, సూర్యకిరణ విజ్ఞానము మొదలైనవి తెల్సికూడా వాటిని ఆచరణలోకి తేకపోవడం మూర్ఖత్వం అనిపించు కుంటుంది.

గుజరాత్‌లో 7, 8 సంIIరాల క్రితమే ఓ గ్రామంలో సూర్యశక్తితో విద్యుల్‌ను కనుగొని, రూపొందించుకొని యింటింట్లో వాడు కొంటున్నారు. అసలా పల్లెటూళ్ళో సౌరశక్తితో వాడని పరికరము లేదు. వాడుకోని యిల్లు లేదని మనందరం పేపర్లలో చదివాము. మరి మనమెందుకు ఆ విషయమై శ్రద్ధను చూపటంలేదు. మన దేశంలోని, మన ప్రక్కరాష్ట్రంలోని ఓ పల్లెటూరు వాసులు యీ సూర్యవిజ్ఞానాన్ని వినియోగించుకొని వీధి దీపాలు సైతం వాడుకొంటుంటే మరి మనకేల యీ దరిద్రము ? చీకటంటే ప్రీతియా? 1586/1600 ప్రాంతంలో కనిపెట్టబడ్డ విద్యుత్‌పై నేటికీ ఎందులకీ తర్జన భర్జనలు ? ఆలోచించాలిమరి !

హిట్లర్ గురించి బాగా తెల్సిన మహాపండితులకి సైతం ఓ విషయం తెలీదుట. హిట్లర్ మూలికా శాస్త్రంలో నిపుణుడు. అతని హయాంలో యుద్ధం జరుగుతోన్న సమయంలో ఒక లీటరు నీటిని



ఉపయోగించి ఓ మూలికతో ఒక లీటర్ పెట్రోలు తయారుచేశారు. *అలా గ్యాలన్ల కొద్దీ తయారు కాబడ్డ పెట్రోలు ధర లీటరుకు యీ కాలపు రూపాయ విలువలో 10 పైసలు. అక్షరాలా 10 పైసలే అయ్యేది. ఆ సంగతి తెల్సు మనకు. తెలీకకాదు !* మరి ఎందులకీ దారిద్ర్యం ? అడుక్కునే తత్వమే ? ఎందులకీ బూటకపు వాదోపవాదములు ?

ప్రియమైన ఆత్మబంధువులారా ! గతంగతః అన్నట్లు నేటి నుండైనా మన మానసికస్థితి ఋషి ప్రణాళికకు అనుగుణ్యంగా మలచుకొని వారికి మనం సర్వసమర్పణ చేసుకొని జీవితాన్ని సుసంపన్నం చేసుకొందాము. సూర్యవిజ్ఞానమే మన లక్ష్యము. కష్టపడి దేహధారులమైన మనము ఋషులకు, గురువులకు ఉపయోగపడాలి! శ్రీ రామశర్మ ఆచార్యులు ఏనాడో తెలియచేసినారు. 'నాకు ప్రకాండ పండితులవసరం లేదు. మామూలు మనుష్యులు చాలు. వారే రాబోవు రోజుల్లో అద్భుతాలు చేస్తారు. పండితులు ప్రశ్నలు వేస్తుంటారు. పనులు చేయటానికి ముందుకు రారు. మీరలాటి వార్ని తేలికగా గుర్తు పట్టవచ్చు'నన్న ఓ సూచనను గూడ తెలిపారు. కాబట్టి సామాన్య స్థితిలో ఉన్న సోదర బంధువులారా ఏకంకండి ! నేటి యీ అమృతతుల్య వచనాల్ని మహాప్రసాదంగా స్వీకరిద్దాం. ఇక యిక్కడ సూర్యకిరణాల్ని వరుసగా మనలో ధారణచేసేందుకు, ఆశ్చర్యకర అద్భుత ఫలితాల్ని పొందేందుకు గురుదేవులు తెలిపిన రహస్యమయ శబ్దవిజ్ఞాన వైభవాన్ని పరిశీలిద్దాం !

సూర్యుని యొక్క మొదటి కిరణాన్ని ధారణ చేసేందుకు శ్రీరామరక్షాస్తోత్రం పారాయణం చేయ్యాలి. మన సంకల్పాల్ని నెరవేర్చు కోవాలంటే సూర్యుడి నించి వస్తోన్న మొదటి కిరణాన్ని ధారణ చేయ్యాలి. ఈ మొదటి కిరణాన్ని మన శరీరంలో ధారణ చేసుకోవడం వల్ల మన మానసిక స్థితి అద్భుత రీతిలో మెరుగు పరచబడుతుంది.

తక్షణం ఫలితాలు కానరావాలంటే యీ మొదటి కిరణాన్ని ధారణ చేయాలి. అనగా యీ శ్రీరామరక్షాస్తోత్రపారాయణ వల్ల తక్షణ ఫలితాలు సంభవమని తెల్సుకోవాలి. అంతేగాక సమస్త మానసిక రుగ్మతలు, మానసిక అశాంతి సైతము దూరమై మానసికస్థితి పరిపుష్టమౌతుంది. రక్తపోటు, ఉన్మాదము, ద్వేషము మొదలైనవన్నీ మన మానసిక సంబంధించినవే. కాబట్టి ఈ శ్రీరామరక్షాస్తోత్రము భక్తితో పారాయణ చేసినచో మానసిక శక్తి మన శ్రద్ధననుసరించి వృద్ధి చెందుతుంది. ఓర్పు, క్షమాగుణము, సహనము వంటి దైవీ గుణాలు అలవడతాయి. దీన్ని బ్రాహ్మీ ముహూర్త సమయంలో మానసికంగా పైన పేర్కొన్న పరాస్థితియందు చక్కటి భావనతో వినగలిగితే వజ్రసంకల్పం సిద్ధిస్తుంది. ఉంగరంలో వజ్రాన్ని ధరించుటకంటే కూడా భక్తి శ్రద్ధలతో చేయబడు ఈ స్తోత్రపారాయణ మిక్కిలి ఫలవంతమైనది. అంతేగాక సూర్యుని యొక్క అన్ని కిరణముల సమన్వయ శక్తి కలిగిన ఈ స్తోత్రము ఆత్మవిద్యనూ అందించగలదు. మాస్టర్ సి.వి.వి. ప్రార్థన ద్వారా యీ కిరణాన్నే ధారణ చేస్తాము.

సూర్యుని నుంచి వస్తోన్న రెండవ కిరణము ప్రేమను, ప్రజ్ఞను వికసింపజేయగలదు. ఈ ప్రేమ సినిమాలలో చూపబడునట్లు క్షుద్రమైనది కాదు. క్రీస్తు, మొహమ్మద్, షిరిడీబాబా, సత్యసాయి, వెంకయ్యస్వామి, జిల్లెళ్ళమూడి అమ్మ, మేడమ్ బ్లావెట్స్కీ, రమణ మహర్షి, శ్రీరామశర్మ ఆచార్య; మాతా భగవతీదేవిల వంటి దివ్యాత్ములు మనపై చూపిస్తోన్న ప్రేమ. పిల్లలపై తల్లిదండ్రులు చూపే ప్రేమ. తల్లిదండ్రులపై బిడ్డలు ప్రదర్శించే ప్రేమ. అలాంటి ప్రేమ గురించి ఇక్కడ ప్రస్తావించబడుతోంది. అంతేగానీ నేడు సమాజంలో వెర్రితలలు వేసిన యువత టి.వీ.లలో, సినిమాలలో విరివిగా వాడబడుతూ శారీరక అవసరనిమిత్తం వాడుకునే పగటి వేషగాళ్ళ



తుచ్ఛమైన, జుగుప్సాకరమైన ప్రేమకాదది. విశుద్ధమైన ప్రేమలోంచి ప్రజ్ఞ అవతరిస్తుంది. ప్రజ్ఞ అనగా (Intuition) అంతర్వాణిని వినగలిగే సామర్థ్యము. లలితా సహస్రనామ పారాయణ అట్టి శక్తిని ప్రసాదిస్తుంది. సూర్యుడి నుంచి వచ్చే రెండవ కిరణము శరీరంలో ధారణ చేసుకున్నట్లైతే సకల జీవకోటి యెడల మనము ప్రేమను చూపగలుగుతాం. అప్పుడు మాత్రమే ప్రజ్ఞావతరణ జరుగుతుంది. *అంతే తప్ప పరస్పరము కలహించుకొనే వారి సాధనలు ఎందుకూ పనికిరావు.* ఆధ్యాత్మిక జగత్తుకే ఈ మానసిక ప్రవృత్తి కలవారు అనర్హులని ఖచ్చితంగా స్పష్టంచేశారు. తోటివారిని ప్రేమించే లక్షణాన్ని ఈ కిరణం ప్రసాదిస్తుంది. అందరి పిల్లల్ని మన పిల్లల్లాగా, అందరి వస్తువులూ మన వస్తువుల్లాగా చూసుకోగలగడం అలవరుస్తుంది. సాటి వారిపై ప్రేమను చూపలేకపోతున్నామని కొందరు గురుదేవులకు బాధగా మొరపెట్టుకున్నప్పుడు 'కనీసం ప్రేమగా నటించండ'నీ 'అదే క్రమేపి అలవాటై చక్కగా అందర్నీ ప్రేమించ గలుగుతార'ని చెప్పారు. చంద్రగ్రహ సంబంధిత ఈ చల్లని కిరణ ప్రభావంచేత మానసిక సమస్యలు, దిగుళ్ళు, బెంగ, వేదనల వంటి మనోగతమైన విచారాలు దూరమవుతాయి. ఈ లలితా సహస్రనామాన్ని బంగారు రంగు కిరణాలను భావన చేస్తూ, నిదానంగా, మనముచ్చరిస్తోన్న శబ్దాలను మనం వింటూ, ఏకాగ్రతతో పారయణ చేసినట్లయితే సూర్యుని రెండవ కిరణాన్ని శరీరంలో ధారణ చేసుకోగల్గుతాము. దీనివల్ల చక్కగ, సౌమ్యంగా మాట్లాడగలిగే శక్తి, మాటలలో ఎదుటి వారిని లోబరుచుకొనే సామర్థ్యము, మాటలలో ప్రేమ, నిజాయితీ, స్వచ్ఛత, గాంభీర్యము అలవడతాయి.

అలాగే సూర్యుడి నించి వస్తోన్న మూడవ కిరణమును ధారణ చేయడానికి హనుమాన్ చాలీసా ను భక్తి శ్రద్ధలతో పారాయణ చేయాలి.

అనుకున్న పని చేయలేకపోయినా, పనియందు శ్రద్ధ లేకపోయినా ఈ స్తోత్ర పారాయణ అత్యంత ఫలదాయకము. కర్మ సిద్ధాంతాన్నునుసరించి మనకున్న అనేక కుసంస్కారాలను హనుమాన్ చాలీసా పారాయణతో భస్మీపటలం చేసికొనవచ్చు. కుజగ్రహానికి సంబంధించిన దోష నివృత్తి చేసుకొనవచ్చు. ఎరుపురంగు శక్తి ధారలను మన శరీరంలోకి ప్రవేశపెట్టగలిగే ఈ స్తోత్రము మనలోని బలహీనతలను పోగొట్టి, సమస్త దురలవాట్లను నిర్మూలించగలదు. ఈ పారాయణ పనియందు కౌశలము కలిగిస్తుంది. పని యందు శ్రద్ధ, నిదానము, నైపుణ్యము ఇస్తుంది.

సూర్యుడి నించి వస్తోన్న నాల్గవ కిరణమును గాయత్రీ సహస్రనామ పారాయణ చేయుట ద్వారా ధారణ చేయగలుగుతాము. సమన్వయము సాధించే యీ నాల్గవ కిరణాన్ని 'విశ్వకర్మ కిరణం' అని అంటారు. ఎవరెవరి యిళ్లలో మంగళప్రద కార్యక్రమాలు జరగాలనుకొంటున్నామో, ఎక్కడెక్కడ శుభకార్యాలు జరగాలని కోరుకొంటున్నారో అక్కడక్కడ యీ కిరణాలను విశేషంగా ఆహ్వానించుకోవాలి. సూర్యుని నుండి వస్తోన్న యీ విశ్వకర్మ కిరణాలతో స్థూల, సూక్ష్మ, కారణ క్షేత్రాలలో సమతుల్యత ఏర్పడుతుంది. ఆయా శరీరాలలోని సమస్త మాలిన్యాలు తొలిగిపోతాయి. యీ విశ్వకర్మ కిరణాలతో బుధగ్రహం ఏర్పడుతుంది. నాభి స్థానమందున్న మణిపూరక చక్రమందలి సమస్త దోషములను నివారించి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని ఇస్తుంది. దీనిని ధారణ చేయగల్గటానికి ఋషులేనాడో మనకు 'విశ్వకర్మా' సూక్తమునందించారు. ఆ విశ్వకర్మ సూక్తమును పారాయణ గాని లేక ఆ కాసెట్‌ను గాని విన్నా సరే మంచి ఫలితాలనిస్తుంది. వేదమంత్ర ప్రభావమది. ఆ శబ్దతరంగాల చమత్కారమది. సంస్కృతంలో ఉన్న ఆ సూక్తము మనకు అర్థమవ్వవలసిన పనిలేదు. శబ్దము యొక్క వైభవోపేత ప్రభావమది.



(యీ విశ్వకర్మ సూక్తము 'క్యాసెట్ కోసం సమర్థ సద్గురు వేదపీఠము - తెనాలి వారిని సంప్రదించండి !)

తర్వాత కిరణము 5వ కిరణము విజ్ఞానము నందించునది. దీనిని సూర్యుణ్ణించి వస్తోన్న 'ఉదన్వసు కిరణాల' ద్వారా పొందవచ్చును. ఈ 5వ. కిరణమైన ఉదన్వసు అనే కిరణాల్ని విష్ణు సహస్ర నామ స్తోత్ర పారాయణ ద్వారా ధారణ చేయవచ్చును. పలు ఆధ్యాత్మిక విషయాలలో గాని లేక విజ్ఞానానికి సంబంధించిన అంశములేవైనా అవగాహన అవటానికి ఈ కిరణము అద్భుతముగా పనిచేస్తుంది. విద్యార్థులకు చదువుపట్ల, ఉద్యోగస్తులకు వారు చేస్తోన్న ఉద్యోగమందు, వ్యాపారస్తులు తాము చేస్తోన్న వ్యాపారమందు శ్రద్ధ కల్గి ఉండకపోవడం ఈ కిరణం లోపించటమేనని గ్రహించాలి. ఆఫీసుకెళ్తే యింటిమీద దృష్టి, యింటికెళ్తే ఆఫీసు గురించి. అలాకాక పనియందు చక్కటి శ్రద్ధ కలిగిస్తూ సమస్త విజ్ఞానాన్నందుకోగలిగే సామర్థ్యము కలిగించే యీకిరణాన్ని విష్ణుసహస్రనామ పారాయణ ఏకాగ్రతతో చక్కటి భావనతో చేసుకోవాలి.

ఇక ఆరవ కిరణాన్ని ధారణ చేసుకునేందేకు "గణేశ్ సహస్ర నామ స్తోత్రము" పారాయణ చేయాలి. దీనివల్ల మంచి భక్తి భావన గల్గి శుభము గలుగుతుంది. అసలైన భక్తిని యివ్వగలిగే యీ కిరణము ఎంతో శుభప్రదమైనది.

7 వకిరణము ఆదిత్యహృదయ స్తోత్రమును పారాయణ చేయటంవల్ల ధారణ చేసుకోగల్గుతాము. ఏ పనినైనా సమర్థవంతంగా నిర్వహించగలిగే సామర్థ్యాన్నిస్తుంది స్తోత్రము. ప్రతి పనిలోనూ విజయాన్నిస్తుంది. పనివారలచే పని చేయించే సమర్థత; ఏ పనినెలా చేస్తే సులువుగా, నేర్పుగా ఉంటుంది. అలాగ చేయగలిగే నేర్పరితనము, సంస్థలను నడిపేందుకు, వ్యవస్థ రూపొందించుకొను

లివితేటలు ఒసగెడి యీ ఆదిత్యహృదయస్తోత్ర పారాయణ త్యంత భక్తి శ్రద్ధలతో పారాయణ చేయాలి.

ప్రతిరోజు మనం 8, 9 గంటలు మరణస్థితిలో ఉంటూంటాం. ంటే నిద్రాస్థితిలో ఉంటుంటామన్నమాట. మెలకువ రాగానే క్రితం జు ఎక్కడితో పనులు ఆపామో ఆ పనుల్ని తిరిగి అక్కణ్ణుంచి నసాగిస్తుంటాం కదా ! అలాగే గత జన్మలోని మన యోగ ధనలవంటి ఆధ్యాత్మిక సాధనలు, ఎక్కడెక్కడ నిల్పివేశామో తిరిగి టిని అక్కడ నుంచి మొదలెడతాము. అలా జన్మజన్మలుగా మనం స్తున్న సాధనలను ఆత్మసాక్షాత్కారం కలిగే వరకు విడువము. ఇది నం గుర్తించినా గుర్తించకపోయినా అలా జరుగుతుంటుంది. ప్రకృతి నకు అందుకు తగిన దిశానిర్దేశం చేస్తుంటుంది. అందులో మన మేయం చాలా తక్కువగా మాత్రమే ఉంటుందని గ్రహించాలి! తికమైన విద్య యీ జన్మలోనే మనకు సహాయపడుతుంది. అదే ధ్యాత్మిక విద్యపట్ల మనం శ్రద్ధచూపిస్తే అది జన్మజన్మలకు మనకు ంతగానో ఉపయోగపడ్తూ మనల్ని ఎంతో శాంతిగా, సుఖంగా ంచగల్గుతుంది.

మామూలు భౌతికమైన యీ చదువులకు మనం ఎంత ్యయప్రయాసలు ఎదుర్కొంటున్నామోకదా ! మరి అంతా చేసాక దృష్టం బావుండి ఏదో మంచి ఉద్యోగం వస్తే భవిష్యత్తు బావుంటుంది. ుఖభోగాలను అనుభవించ వచ్చునని అనుకొంటుంటాం. మహా యితే ఓ 20, 25 సం॥లు మనమనుకొంటున్న సుఖాలు నుభవించాక తర్వాత భవిష్యత్తుకు యీ చదువులు ఎందుకూ పయోగించవు. అదే ఆధ్యాత్మిక విద్య జన్మజన్మలు మనతో ఉండి నం మర్చిపోయినా తాను మరిచిపోకుండా మనల్ని వెన్నంటి ఉండి న్నత పథాన్ని అధిరోహింపచేస్తాయని సత్యవాక్కులైన ఋషివచనములు. రలాంటి గొప్పగొప్ప ఆత్మిక విద్యకోసం మనమేమి ప్రత్నిస్తున్నామసలు ?



నిజంగా మనకి మనం ఆత్మసాక్షిగా ఆలోచించుకొందాం ! అటు ఏడు తరాలు యిటు ఏడు తరాల వాళ్ళని సైతం తరింపచేయగలిగే యీ మహత్తర విద్యకై మనం అవస్యం ప్రయత్నించాలి ! అంతేకాదు. దీనికై మన సంపూర్ణశక్తిని వినియోగించాలి ! ఇది వరకు ఎలావున్నా యీ క్షణం నుంచైనా ఆ శ్రీగురుని కోరికపై మనం మన మానసికస్థితిని సరిచేసుకొని జీవితాల్ని ధన్యము గావించుకొందాం. ఈ విశేష సమయాన్ని పూర్తిగా వినియోగించుకొని అమరులుగా మారిపోదాం. ఆ చిరంజీవిత్వ పరిధిలోనికి మన వాళ్ళందర్ని, మన వాళ్ళు కాని వాళ్ళందర్ని తీసుకురావడానికి మనం పూర్తిగా ప్రయత్నించి సకల సమర్థ సద్గురువుల ప్రత్యేక ఆశీశ్శులే కాక కల్కిభగవానుని, మహాకాల చక్రవర్తి యొక్క విశేషానుగ్రహాన్ని లభింపజేసుకొందము గాక !

పరిచయస్థులకి, మిత్రులకి ఉత్తరాలు రాయడం కూడా సమంగా చేతగాని మా చేత యీ ఆధ్యాత్మిక గ్రంథాల్ని నెత్తిమీద మొట్టి మరీ తయారు చేయించుకొంటున్న గరుసత్తా అసామాన్య మైనది. మా బోటి అల్పజ్ఞత్వపు వారుకూడా యీ సమయంలో వారికి అవసరపడతారన్నది మరింత రూఢి అవుతోంది కదా ! సమర్థ సద్గురు వేదపీఠము - తెనాలి చిరునామాకు ఈ గ్రంథాల్ని చదివాక మీ అమూల్య అభిప్రాయాన్ని ఎరుకపరచగలరని మిక్కిలిగా మనవి చేయుచు సెలవు తీసుకొంటున్నాము. ఎందరో మహానుభావులు అందరికీ వందనాలు.

సర్వేజనా సుఖినోభవంతు

ఓం శాంతిః శాంతిః శాంతిః

జై మహాకాల్ ! జైజై మహాకాల్ !!



## సమర్థ సద్గురు వేదపీఠము ద్వారా ప్రచురింపబడిన మహా గ్రంథాలు

| | |
|---|---|
| ☛ అశ్వనీ సూక్త సహిత శ్వాస మహా విజ్ఞాన్ (ఓ అత్యవసర రహస్యమయ విజ్ఞానము) ఒకటవ భాగము | 2[illegible] - 00 |
| ☛ ఓ అత్యవసర రహస్యమయ శ్వాస మహా విజ్ఞాన్ (రెండవ భాగము) | 33 - 00 |
| ☛ తక్షణం మానవ అయస్కాంతాన్ని తయారుచేసుకోండి ! (శ్వాస మహా విజ్ఞాన్ మూడవ భాగము) | 33 - 00 |
| ☛ గాయత్రీ మహా మంత్రము - మెరుస్తోన్న రహస్య వజ్రాలు (శ్వాస మహా విజ్ఞాన్ - నాల్గవ భాగము) | 24 - 00 |
| ☛ త్వరత్వరగా యోగికులంలో చేరండి ! యోగిక్ ఫ్లయింగ్ (సమర్థ సద్గురుని రహస్య ఆహ్వానమిది) (శ్వాసమహావిజ్ఞాన్ - ఐదవ భాగము) | 33 - 00 |
| ☛ సాయినాథునికి ఆకలిగా ఉందట ! అన్నం పెట్టగలవా ? (ఓ అత్యవసర రహస్యమయ సందేశము) | 5 - 00 |
| ☛ రహస్యవాణి ద్వారా సమర్థ సద్గురు స్పర్శ | 42 - 00 |
| ☛ సాయికి నీవు శిష్యుడివా ? భక్తుడివా ? (సాహసవంతులకు సమర్థ సద్గురుని రహస్య సందేశము) | 24 - 00 |
| ☛ రహస్య కిరణాలు | 33 - 00 |
| ☛ మహామహిమోపేత మహాస్తోత్రాలు | 24 - 00 |
| ☛ మహాశూన్యోపాసన (ఓ మహత్తర రహస్యోపాసన) | 33 - 00 |
| ☛ ఋషి ప్రణాళికలో సంధ్యావందనము మరియు శ్రీ విద్యా రహస్యనామ లాలిత్యానుగ్రహదీపిక | 15 - 00 |
| ☛ గోప్యాతి గోప్యమైన, పరమ రహస్యకరమైన శ్రీ దత్తాత్రేయ వజ్రకవచము మరియు సకల ఆపదల నుంచి వజ్రకవచంలా కాపాడే స్థల ప్రదక్షిణాలు | 24 - 00 |
| ☛ విద్యార్థులను వివేకానందులుగా మార్చే అశ్వనీసూక్త మహిమ (విద్యార్థి లోకానికే సంచలనాత్మక శుభవార్త) | 24 - 00 |
| ☛ శ్రీ యోగమాయా మహత్మ్యం (భక్తులను శిష్యులుగా మార్చే కీలక స్తోత్రాలు) | 24 - 00 |

5
12
15-16-17-18
59

mission RK
SSS-Hyderabad.
Phone: 23834474